ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, మార్చి 25, 2008

**12 వ శా. స. XIII స. వాల్యూం -- V సంబరు -- 5**

శక సంవత్సరము - **1930,** చైత్రం - **5**

**TUESDAY, THE 25TH MARCH, 2008**

**12 L.A. XIII S. VOL-- V No. - 5**

5 - Chaitra, 1930 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి.ఎల్. నర్సింహారావు |
| | | శ్రీమతి వి.ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకటరమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదమూడవ సమావేశము : ఇరవై తొమ్మిదవరోజు)
మంగళవారము, మార్చి **25, 2008**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

**3.** సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

**4.** **2007-08** సంవత్సరానికి అనుబంధ అంచనాల సమర్పణ

**5.** ప్రభుత్వ బిల్లులు

1. **2008,** ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు, ఉద్యోగముల పై పన్ను ( సవరణ) బిల్లు
2. **2008,** ఆంధ్రప్రదేశ్ విద్యాలయాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినవి)

**6.** జీరో అవర్

**7.** అర్జీల సమర్పణ

**8.** వివరణ

మత్స్యకారులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కొరకు ప్రభుత్వం తీసుకున్న నిర్దుష్ట చర్యలను గురించి

**9.** ప్రకటన

మార్చి **26**వ తేదీ సాయంకాలపు సమావేశంలో చేపట్టు బిల్లుల వివరములు

**10.** సభా కార్యక్రమము

(రూలు **344** క్రింది చర్చించాల్సిన అంశాన్ని గురించి)


-----------

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానములను గురించి

Adjournment Motions have been received today. The 1st Adjournment Motion given notice of Sri D.Narendra Kumar garu and others regarding the measures taken in payment of compensation to the farmers who lost crores worth of crops and to repair roads, tanks, canals which were damaged due to recent un-seasonal heavy rains in the State is disallowed.

The 2nd Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding the payment of compensation to the farmers who lost their crops, mango and lemon gardens and to arrange a separate package for repairs of roads, tanks which were damaged due to recent un-seasonal heavy rains in the State is disallowed.

The 3rd Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding the payment of compensation to the farmers who lost their crops ad to provide rehabilitation facilities to the people who lost their houses and properties due to recent heavy un-seasonal rains in the State is disallowed.

The 4th Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy garu regarding non implementation of prohibition of liquor due to which the rural poor are subjected to ill health and their families are ruined is disallowed.

The 5th Adjournment Motion given notice of by Sri Komireddy Ramulu garu regarding adding of grace marks and providing facilities to the students who are writing the SSC examinations in rains is disallowed.

The 6th Adjournment Motion given notice of by Sri L. Raja Rao garu regarding the need to protect the special rights provided by the Constitution to the STs., SCs and B.Cs by controlling the issuance of the bogus certificates in the State is disallowed.

(INTERRUPTIONS)

Yesterday the Hon'ble Minister has already assured the House that he would make a Statement on the recent rains and its consequences. So, he will make a Statement on that.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రైకల్)ః అధ్యక్షా, ప్రకాశం జిల్లాకు సంబంధించి ప్రభుత్వం గతంలో కొన్ని చర్యలు తీసుకుంది. ఆ చర్యలు సంతృప్తికరంగా లేవు. అందుకని ప్రభుత్వానికి సంబంధించి మేము రిక్వెస్ట్ చేసేదేమంటే నిన్న జీరో అవర్‌లో అన్ని అంశాలకు సంబంధించి అన్ని వైపులనుండి చెప్పారు. ప్రభుత్వం దగ్గర కాటగిరివైజ్ గా ఏ ఏ అంశానికి సంబంధించి ఎంత డామేజి అయింది అనేది నిర్దుష్టంగా లేదు. వాళ్లు ఈ రోజు ఇచ్చే స్టేట్‌మెంట్‌కు సంబంధించి ప్రకాశం జిల్లాలో జరిగింది కాస్త అనుభవంలోకి తీసుకుని కాటగిరివైజ్‌గా ఇవ్వమని కోరుతున్నాను. ఇవాళ మిర్చి రేటు చుక్కలు ఎక్కాయి అని వచ్చింది గానీ అక్కడ మిర్చి కొనే దిక్కు లేదు. తమ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసేదేమంటే ఇవాళ ప్రభుత్వం కూడా we are more concerned అంటూ మంత్రులను ఆయా ఏరియాలకు పంపించామన్నారు. నేనదేమంటే ఆరంభశూరత్వం కాకుండా, ఏదో

కన్నీళ్లు తుడిచామన్నట్లు కాకుండా 50 శాతం వరకు ఐనా ఉపయోగపడేటట్లు మీరెంత ఇస్తారు ? బ్యాంకుల ద్వారా ఎంత ఇప్పిస్తారు అనేది డిటైల్డ్‌గా చెబితే బాగుంటుంది. చెరువులు, కుంటలు గట్లు తెగిపోయాయి.

MR.SPEAKER : Await the report. They will give it.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : స్పీకర్ గారు, రెండు విషయాలు ఆలోచన చెయ్యాలి. ఒకటి –స్టేట్‌మెంట్ ఒకే డిపార్టుమెంటుకు సంబంధించిన వ్యవహారం కాదు గనక రెవెన్యూ మినిస్టరు గారు ఇస్తారో, అగ్రికల్చర్ మినిస్టర్‌గారు ఇస్తారో జరిగినటువంటి డామేజి మీద డిటైల్డ్‌గా రిపోర్టు కావాలి. రెండవది ప్రభుత్వమేమో వర్షాలు పడడం దైవకృప, మా యొక్క అనుగ్రహం, దీని మూలంగా చాలా సంతోషంగా ఉంది అని చెప్పి ఆల్‌రెడీ ప్రకటనలు ఇచ్చి ఉన్నారు. అక్కడేమో రైతులందరూ ఏడుస్తున్నారు. నిన్న మా నియోజకవర్గంలో స్లమ్స్‌లోకి నీళ్లు వచ్చి చాలా ఇబ్బంది పడుతున్నారు.

MR.SPEAKER : They have agreed to give a Statement. Let us wait for the Statement, Devender Goud garu.

శ్రీ టి దేవేందర్ గౌడ్ : Agriculture as well as the entire డామేజీలకు సంబంధించిన పర్టిక్యులర్స్ ఇవ్వాలని కోరుతున్నాను. గతంలో కూడా ఇలాంటి ప్రకటనలు చేసి తరవాత ఏమీ పట్టించుకోలేదు. గతంలో జరిగిన పంట నష్టానికి వారేమి చేశారు? ఏచర్యలు తీసుకున్నారు? ఇప్పుడు జరిగిన నష్టానికి భవిష్యత్‌లో ఏవిధంగా సహాయం చేయబోతున్నారు అనే విషయాలు చెప్పడానికి డిటైల్డ్‌గా చెబితే బాగుంటుంది. ఏదో మొక్కుబడిగా చెబితే దానికి వాల్యూ ఉండదు. అక్కడ గ్రౌండ్‌లో జరిగిన సిట్యుయేషన్‌కు సంబంధించి సూచనలు చెయ్యడానికి మాకు కూడా అవకాశమివ్వాలి.

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ఈ అకాల వర్షం వల్ల రాష్ట్రంలో చాలా జిల్లాలు అతలాకుతలం అయ్యాయి.

మిస్టర్ స్పీకర్ : పంటలపైన మీకు స్టేట్‌మెంట్ కావాలి అంతే కదా. పంట నష్టంపైన సమగ్రమైన స్టేట్‌మెంట్ కావాలనే అందరూ అడుగుతున్నారు.

శ్రీ చాడ వెంకట రెడ్డి : లేదు అధ్యక్షా, ఒక సూచన మాత్రమే. గతంలో జరిగిన పండ్ల తోటలు, జీడి మామిడి తోటలపైన జరిగిన నష్టం పైన సరిగా అంచనా వెయ్యలేదు. దాంతో పండ్ల తోటల వాళ్లు అపారంగా నష్ట పోయారు. గతంలో కూడా రోడ్లు, ట్యాంక్స్ డామేజి అయినప్పుడు వాటికి ఇంతవరకు రిపేరు చేయించలేదు. వాటికి సంబంధించి కూడా డిటైల్డ్ రిపోర్టు ఇవ్వమని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, ఈ వరదలకు సంబంధించి వెంటనే రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలలో పర్యటించి నివేదికలు తీసుకురావలసిన అవసరముంది. ఈ లోపల ప్రభుత్వం ఇమ్మీడియట్‌గా వారు తీసుకున్న సహాయ కార్యక్రమాలు ఏమిటి అనేది సభ ద్వారా ప్రజలకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు): సార్, ఈ అకాల భారీ వర్షాల వల్ల పంట నష్టం జరిగింది, రోడ్లు పాడైపోయాయి వీటన్నింటి గురించి ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది. కానీ మీ ద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే మా కాన్స్టిట్యుయన్సీలో ఐదుగురు పిడుగుపడి చనిపోయారు. అలాగే రాష్ట్రంలో కూడా చాలా మంది చనిపోయారు. వారికి కూడా సరైన కాంపెన్సేషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధక్షా, కౌన్సిల్, శాసనసభ ఒకేసారి జరగడం వల్ల ఈ రోజు మనం చేసుకున్న అరేంజ్‌మెంట్స్ వల్ల ఒక గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ అక్కడ అటెండ్ కావడం జరుగుతోంది. ఇవాళ అక్కడ కూడా స్టేట్‌మెంట్ చెయ్యవలసి వచ్చింది. మీరు తగిన అనుమతి ఇవ్వండి తగిన సందర్భంలో వివరంగా ఇప్పటి వరకూ ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం ఇవ్వడం జరుగుతుంది. అనేక సందర్భాలలో చాలా సమగ్రంగా సహాయం అందివ్వడం జరిగింది. అది పక్కన పెట్టి సహాయం సరిగ్గా అందడం లేదు అని చెబుతున్నారు అది కరక్ట్ కాదు. వివరాలు నేను స్టేట్‌మెంట్ ఇచ్చేటప్పుడు తీసుకున్నటువంటి చర్యల గురించి వివరంగా చెప్పడం జరుగుతుంది.

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## హైదరాబాదులోని కాచిగూడా వద్ద కృష్ణానగర్ సమీపంలో వంతెన నిర్మాణం

ప్రశ్న నం . 251 (9400) – ఎన్

శ్రీ జి. కిషన్ రెడ్డి, – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు నగరం, హిమాయత్ నగర్ శాసనసభ నియోజకవర్గం , కాచిగూడ డివిజనులో కృష్ణానగర్ నుండి (జిందా తిలిస్మత్ రోడ్డు) లక్ష్మీ టాకీసు చౌరస్తా వరకు వంతెన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను ఎప్పటిలోగా అమలు పరుస్తారు ;

ఆ) అంబర్‌పేట లక్ష్మీ టాకీసు నుండి రేసు కోర్సు వరకు మరో వంతెన నిర్మాణంలో జాప్యానికి గల కారణాలేమిటి;

ఇ) అయితే, ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తీసుకున్న చర్య లేమిటి ?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ) కృష్ణా నగర్ నుండి (జిందా తిలిస్మత్ రోడ్డు ) లక్ష్మీ టాకీసు చౌరస్తా వరకు ఒక కొత్త వంతెన నిర్మాణం ప్రతిపాదనలను సాధ్యాసాధ్యత నివేదికను రూపొందించడం కోసం మెస్సర్స్ ఎస్‌టియుపి కన్సల్టెంట్ ప్రయివేటు లిమిటెడుకు అప్పగించడమయింది. ఆ ప్రాంతాన్ని సవివరంగా పరిశీలించిన పిదప హుస్సేన్ సాగర్ నాలాపై గోల్‌నాఖా వంతెన కేవలం 100 నుండి 150 మీటర్లు మాత్రమే ఉన్నదని కన్సల్టెంట్లు నివేదికను సమర్పించారు. అందుచేత, చాదర్‌ఘాట్ వైపు వెళ్లె ట్రాఫిక్ సజవుగా సాగాలనే ఉద్దేశం ఈ కొత్త వంతెన వల్ల సాధ్య పడకపోవచ్చు. కన్సల్టెంట్లు ఇచ్చిన నివేదిక పరిశీలనలో ఉంది. అతి త్వరలో ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవడమవుతుంది.

ఆ) గ్రేటరు హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను రు. 4.5 కోట్ల వ్యయంతో లక్ష్మీ టాకీసు చౌరస్తా నుండి రేస్ కోర్సు వరకు వంతెన నిర్మాణాన్ని చేపట్టింది. పనిని ఇప్పటికే కాంట్రాక్టరుకు అప్పగించడమయింది.

వర్కు ఆర్డరును జారీ చేయడమయింది. ఆస్తులను స్వాధీనం చేసుకొని, వాటిని కూల్చి వేయడమయింది. ఈ వంతెన నిర్మాణం అతి త్వరలో ప్రారంభం కాగలదు.

ఇ) కృష్ణా నగర్ వంతెన విషయానికి సంబంధించి కాంట్రాక్టర్ల నివేదిక ననుసరించి తదుపరి పరిశీలన జరగవలసి వుంది. లక్ష్మీ టాకీసు నుండి రేస్ కోర్సు వరకు వంతెన విషయంలో ఆస్తులన్నింటినీ సేకరించే పని పూర్తయినందున పనులను అతి త్వరలో ప్రారంభించగలం .

ఉ.8.40

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఇది నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్య. చాదర్‌ఘాట్ నుంచి సింగపూర్‌సిటి, ఘటకేశ్వర్ వెళతారు. అదే విధంగా భువనగిరి, వరంగల్ వెళతారు. ఈ రోడ్డు ప్రధానంగా గోల్‌నాకా చౌరాస్తా నుంచి మొదలు పెడితే అంబర్‌పేట, ఛే నెంబరు చౌరాస్తా ప్రతి రోజు ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఆ రోడ్లో ఒక మతానికి సంబంధించి గ్రేవ్‌యార్డు ఉండడం కారణంగా రోడ్డు వైడినింగ్ సాధ్యపడదు. చాదర్‌ఘాట్ నుంచి మొదలు పెడితే సింగపూర్ సిటివరకు రోడ్డు వైడనింగ్ పూర్తి అయిపోయింది. ఛే నెంబరు చౌరాస్తా దగ్గర రెండు ప్రక్కల గ్రేవ్‌యార్డు కారణంగా రోడ్డు వైడనింగ్‌కు చేయడానికి అవకాశం లేదు. ఆల్టర్ నేటివ్ రోడ్డుకు 100 నుంచి 150 మీటర్లు గోల్‌నాకా, హుసేన్‌సాగర్ రోడ్డుపై మాత్రమే ఉన్నది కాబట్టి చాదర్‌ఘాట్ వెళ్లే ట్రాఫిక్ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతో కొత్త వంతెన సాధ్యపడదు, ఇది పరస్పర విరుద్ధంగా మంత్రిగారు చెప్పారు. నేను కూడా స్టడీ చేశాను. ఇది 100 నుంచి 150 మీటర్లు మాత్రమే వున్నది కాబట్టి ఈ రోడ్డులోఎక్కువ మంది పోలేరు కాబట్టి నేను ఒక ఆల్టర్‌నేటివ్ బ్రిడ్జిని సజస్టు చేశాను. దీని కారణంగా అదే రోడ్డులో వరంగల్, భువనగిరి ఘటకేశ్వర్ వెళ్లే వాళ్లే కాకుండా విజయవాడ, దిల్‌షుక్‌నగర్, ఎల్.బి.నగర్, వనస్థలిపురం వాళ్లకి కూడా ఆల్టర్‌నేటివ్ రోడ్డు అవుతుంది. ట్రాఫిక్ డివైడ్ కావడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచన చేసి అక్కడ కొత్త బ్రిడ్జివేసినట్లయితే కొంత వీలు అవుతుంది. కృష్ణనగర్ సైడ్ లేకపోతే జిందాల్‌స్మాత్ రోడ్డు చాలా పెద్దదిగా వున్నది ఈ మధ్యలో ఒక బ్రిడ్జి వేసినట్లయితే ట్రాఫిక్ డివైడ్ చేయడానికి అవకాశం వుంటుంది ప్రజలకు అనుకూలంగా వుంటుంది దానితోబాటు చేనెంబరు చౌరాస్తా దగ్గర ఫ్లైఓవర్ కోసం స్టడీచేసి రెడి చేశారు. అది కూడా ఏమైనది మంత్రిగారు చెప్పవలసిదింగా నేను కోరుతున్నాను. నా నియోజకవర్గంలో ఏమి అవుతుంది అంటే దురదృష్టం చాలా వర్క్సు పెండింగ్‌లోవుంటున్నాయి. మంత్రిగారు ఈ మధ్యలో ఒక మీటింగ్ కూడా ఏర్పాటు చేశారు చాలా సంతోషం వారికి కృతజ్ఞతలు చెబుతున్నాను. వర్క్సు అన్నీ స్లో అవుతున్నాయి ప్రభుత్వం వచ్చి 5 సంవత్సరాలు అవుతుంది, నేను శాసన సభ్యుడిగా వున్నాను. సమయం అయిపోతుంది. దయచేసి ఎన్నికల లోపల ఇవి అన్ని పూర్తి చేసినట్లయితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని నేను కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఇది నిరాకరించలేదు పరిశీలనలో వున్నది వారు చెప్పినవి అన్నీ దృష్టిలో ఉంచుకొని, బ్రిడ్జి ఉపయోగపడుతుందని చెప్పారు మళ్లీ మేము దానిని పరిశీలన చేసి తప్పకుండా తగినటువంటి చర్యలు తీసుకుంటాము. వారు ఇచ్చిన నివేదిక, చాదర్‌ఘాట్ బ్రిడ్జి రద్దీ తగ్గేందుకు ఉపయోగపడుతుందా లేదా అనే విషయాన్ని పరిశీలన చేస్తున్నాము. కన్సల్‌టెన్సీ ఇచ్చిన నివేదిక ప్రకారం అది పెద్ద ఉపయోగం లేదని అన్నారు. దానిని నిరాకరించలేదు తప్పకుండా పరిశీలించి మీరు చెప్పిన సూచనలు కూడా దృష్టిలో ఉంచుకొని సరైనటువంటి నిర్ణయం చేస్తామని చెప్పి గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియచేస్తున్నాను. ఫ్లైఓవర్ బ్రిడ్జి విషయంలో కూడా పరిశీలన చేస్తాము. వారి నియోజకవర్గంలో చాలా పనులు జరిగాయి. ఇంకా జరగవలసిన పనులు ఉన్నాయి. అధికారులను పిల్చి తొందరగా వీటి మీద చర్య తీసుకోమని

వారి సమక్షంలోనే ఆదేశించడం జరిగింది. వారి నియోజకవర్గంలో పనులు జరగలేదని అన్నారు. ఆయన నన్ను ఎక్కువగా అడుగుతూవుంటారు, కనుక అవి అన్ని తెప్పించుకుంటున్నాను, నా రిపోర్టు ప్రకారం చాలా ఎక్కువ పనులు జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్: కిషన్‌రెడ్డిగారు మీ నియోజకవర్గంలో పనులు ఎక్కువగా జరుగుతున్నాయి, సభలో ఎక్కువ అవకాశాలు కూడా మీకు వస్తున్నాయి.

## ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి అటవీ అధికారుల అవరోధం

ప్రశ్న నెం .252 (9228)

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు)– గౌరవనీయులైన అడవులు, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) మహబూబ్‌నగర్ జిల్లా అమ్రాబాద్ మండలం తెలుగుపల్లి గ్రామంలో అనేక సంవత్సరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములను అటవీ అధికారులు ట్రాక్టర్లతో దున్ని ధ్వంసం చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అదిలాబాద్ జిల్లా జిన్నారం మండలంలో లోథెర్రా గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ మోడల్ హౌసెస్ పథకం క్రింద రెవెన్యూ శాఖ గృహాలను మంజూరు చేసినప్పటికి అటవీ అధికారులు గృహాల నిర్మాణానికి అభ్యంతరం తెలుపుతున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**అడవులు, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి ( శ్రీ ఎస్.విజయరామరాజు)**

అ) లేదండి.

ఆ) అవునండీ.

ఇ) కవాల్ వన్యప్రాణి అభయారణ్యాలలో లోథేరా గ్రామం అక్రమంగా వున్నందున, 1972 వన్యప్రాణి (సంరక్షణ) చట్టంలోని 29వ విభాగం క్రింద 2002, గౌరవ భారత సుప్రీం కోర్టు ఉత్తరువుల ననుసరించి ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను అనుమతించడం జరగదు.

శ్రీ దేవినేని రాజశేఖర్:అధ్యక్షా, ఫారెస్టు అధికారులు ఒక్క అదిలాబాద్ జిల్లా అనేది కాదు రాష్ట్రం మొత్తంలో, నా నియోజగవర్గంలో సబ్‌ప్లాన్ ఏరియాలో ఎస్.సి., ఎస్.టి.లు మామిడి మొక్కలు పెంచుకున్నారు. వాళ్లకు ఏమాత్రం నోటీస్ లేకుండా దరిదాపు 4 సంవత్సరాలు చెట్లు పెరిగిన తరువాత నరికివేయడం, అల్లకల్లోలం చేసివేయడం వాళ్లకి సమాధానం చెప్పరు. వాళ్లకు ఇవ్వకపోతే ఇవ్వకపోయారు, ఫారెస్టు వాళ్లు అన్నా దానిని పెంచుకొని దాని మీద ఫలసాయం అనుబవిస్తే ఫర్వాలేదు. అదే విధంగా అదిలాబాద్ జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లాలో నేను ఇందాక మంత్రిగారికి చెప్పాను. తెలుగుపల్లి గ్రామంలో 270 ఎకరాల్లో చేతికి వచ్చిన పంటను అటవి శాఖ అధికారులు ట్రాక్టర్లతో దున్నిన మాట వాస్తవం కాదా? ఒకవైపు నుంచి రెవెన్యూ వాళ్లు ఇళ్లు కట్టుకోవడానికి గ్రామంలో పర్మిషన్ ఇచ్చారు. పునాదులు కూడా వచ్చిన తరువాత మొత్తాన్ని పెకిలించి వేశారు. అదే విధంగా అదిలాబాద్ జిల్లాలో జరిగింది. ప్రాక్టికల్‌గా నా నియోజకవర్గంలో కూడా అదే

ఈ విధంగా చెట్లు మొత్తాన్ని కూడా నరికారు. దయచేసి మంత్రిగార్ని నేను అడుగుతున్నాను. 4,5 సంవత్సరాల వచ్చిన తరువాత చెట్లను నరికివేయడం, వాటిని పెంచి పోషించే గిరిజనులు, హరిజనులు వాళ్లకి అందుబాటులో లేకుండా ఉండడం అన్నది మానుకొని మీరు అన్నా అనుభవించండి,పెంచినందుకు వాళ్లకి ఏదన్నా కాంపెన్‌జేషన్ ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోడెం వీరయ్య (ములుగు): అధ్యక్షా, నా ములుగు నియోజకవర్గంలో దాదాపుగా 15, 20 సంవత్సరాల నుంచి పోడు చేసుకొని వ్యవసాయం చేసుకున్న భూములు అన్నీ అటవి శాఖ అధికారులు స్వాధీనం చేసుకొని చెట్లు నాటడం మూలన గిరిజనులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా ఆ ప్రాంతంలో ఇందిరమ్మకు సంబంధించిన ఇళ్ల నిర్మాణానికి ఇసుక, స్టోన్ తదితర తెచ్చుకొనే క్రమంలో చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. వారిని ప్రత్యేకంగా చూడాలని చెప్పి ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వాలని మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్.విజయరామరాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవినేని రాజశేఖర్ అడిగిన విషయం, అమ్రాబాద్ రిజర్వు ఫారెస్టు ప్లాంటేషన్ 241 కి సంబంధించి అక్కడ అనవసరంగా ఆ విలేజిలోకి వెళ్లి ట్రాక్టర్లతో దున్నించారు.

ఉ.8.50

మాకు వున్నటువంటి సమాచారం ప్రకారం, అక్కడ ఆ చెట్లను ఏమి నాశనము చేయలేదు. కేవలం అక్కడ వుండేటటువంటి వేకెంటు ల్యాండులో ఈ బయో డీజిల్‌కు సంబంధించి కానుగ మొక్కలను, అక్కడ వున్నటువంటి గ్రామస్తుల సహకారంతోనే 45 హెక్టార్లలో వేయడం జరిగింది. ఇంకా లోథేరా గ్రామం గురించి చెప్పారు. That comes under Kaval Vanyaprani Abhayaranya. It is basically tiger forest reserve. Revenue people does not have any business to enter into this. It is a forest. According to the Supreme Court decision అక్కడ వున్నటువంటి ఒక రాయిని కూడా మనం తీయడానికి వీలు లేదు. It is a core area. It is a tiger forest sanctuary in Adilabad District. We can book cases against those Revenue people who are concerned.

MR.SPEAKER: He is very forceful in preservation and conservation.

శ్రీ ఎస్.విజయరామరాజు: అధ్యక్షా, దయచేసి గౌరవ సభ్యులను కోరేది ఏమిటంటే, మనం 3 రోజుల క్రితమే మనం ఒక resolution pass చేశాము. ఈ టైగర్స్ దాని మీద సంబంధించి ఇప్పటికే పెద్ద పులుల సంఖ్య క్షీణిస్తున్నది. అందు చేత వాటికి సంబంధించి ఎవరైతే విలేజర్స్ వున్నారో, వాళ్లు దాదాపు after the declaration of the forest sanctuary also వాళ్లు అక్కడికి ఎంటర్ అయ్యారు. ఇది అక్కడ వాళ్లకు పర్మిషన్ ఇవ్వడం, ఇల్లు ఇవ్వడం కూడా చట్ట విరుద్ధ నేరము. యంఆర్ఓ కూడా వారికి possessionసర్టిఫికేట్లు కూడా ఇవ్వ లేదు. so, సుప్రీం కోర్టు ఆదేశానుసారం మనం ఎటువంటి అనుమతులు ఇవ్వము.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, ఇప్పుడు మా ఏరియాలోనే కాదు, నూజివీడు ప్రాంతంలో కానివ్వండీ, నా నియోజక వర్గంలోని ఎత్తు ప్రాంతాలలో, మైలవరం ఏరియాలలో కూడా 4 సంవత్సరాలు మొక్కలు పెంచిన

తర్వాత వాటిని నరికేస్తున్నారు. మీరైనా పారెస్టు వాళ్లను కంట్రోల్ చేయండి. 4, 5 సంవత్సరాలు పెంచిన తర్వాత ఎందుకు చెట్లను నరికేస్తున్నారు?

SRI S.VIJAYA RAMA RAJU: I am sorry Sir. the question relating to Amrabad. I look into the matter.

## విజయనగరం జిల్లాలో ఇందిర ప్రభ అమలో నిధుల దుర్వినియోగం

ప్రశ్న నెం. 253 (9404-1)

శ్రీమతి పడాల అరుణ, (గజపతినగరం) – గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్-ఎ.పి., ఎస్.హెచ్.జి. ల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) విజయనగగరం జిల్లాలో ఇందిర ప్రభ అమలులో నిధులు దుర్వినియోగమైనట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే ఆ విషయంపై తీసుకున్న చర్య ఏమిటి?

ఆ) ఎంతమంది బాధ్యులు? ఎంత మందిపై చర్య తీసుకున్నారో వివరించండి.

ఇ) భూమి లేని ఎస్.సి., యస్.టి, మరియు బి.సి. ల బినామీ పేర్లతో నిధులను చెల్లించుట వాస్తవమా?

**గ్రామీణావృద్ధి, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్-ఎపి, ఎస్.హెచ్.జి.ల శాఖా మంత్రి (శ్రీ జి. చిన్నా రెడ్డి)**

అ) విజయ నగరం జిల్లాలో 34 మండలాల్లో ఇందిర ప్రభ పథకం అమలు జరుగుచున్నది. గజపతి నగరం మండలములోని వేమలి గ్రామము మరియు మెరకముడిదాం మండలములోని 14 బ్లాకులలో నిధులు దుర్వినియోగమైనట్లు ఫిర్యాదులు అందినవి.

1) గజపతి నగరం మండలములోని వేమలి గ్రామం ఫిర్యాదులోని అభియోగాలపై జిల్లా నీటి యాజమాన్య సంస్థలో పనిచేయుచున్న ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ ద్వారా, గ్రామ అధికారులు, లబ్దిదారులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో విచారణ జరిపించగా సదరు ఫిర్యాదులోని అంశములు అవాస్తవములని తేలినవి.

2) మెరకముడిదాం మండలములో ఇందిర ప్రభ పథకం అమలుపై రెవిన్యూ డివిజనల్ అధికారి, విజయనగరం వారిచే విచారణ జరిపించగా ఒక బ్లాక్ నందు రూ.1.95 లక్షలు నిధులు దుర్వినియోగమైనట్లు కనుగొనడమైనది.

ఆ) జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ప్రాజెక్టు డైరెక్టర్‌ను ఈ క్రింది తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించడమైనది.

1. తదుపరి నిధులు తీయుటకు వీలు లేకుండా సంబంధిత కామన్ ఇంట్రస్ట్ గ్రూప్ యొక్క బ్యాంకు ఖాతాను స్థంభింపజేయుట.
2. గ్రూప్ యొక్క రికార్డులు మరియు రిజిస్టర్లు ఆధీనంలోకి తీసుకొనుట.
3. నిధులు దుర్వినియోగం చేసిన వారిపై కేసు నమోదు చేయడం.
4. దుర్వినియోగమైన నిధులు తిరిగి రాబట్టుటకు చర్య తీసుకోవడం.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి పడాల అరుణః అధ్యక్షా, మన మంత్రి గారు చాలా అవాస్తమైన సమాచారం ఈ సభకు అందించడం జరిగింది. ఎందుకంటే గజపతి నగరం మండలములోని వేమలి గ్రామము నా నియోజక వర్గ పరిదిలో వుంది. అధ్యక్షా, ఆ ఫిర్యాదును మొత్తం గ్రామస్తులందరము కలిసి ఇచ్చాము. కాని, అసలు ఇంజనీరు గారే ఆ గ్రామమునకు పోలేదు. అక్కడి ఆఫీసుకు మనుష్యులను తెప్పించి, సంతకాలు చేసుకొని, వాళ్లంతకు వారే ఇచ్చుకున్న సమాచారం అని మీ ద్వారా నేను గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా విజయ నగరంలోని ఇందిర ప్రభ పథకం ద్వారా మొక్కలు కొనే కార్య క్రమము చేపట్టడం జరిగింది. అసలు నర్సరీలు లేని దగ్గర, నర్సరీలు వున్న దగ్గర కూడా అసలు మొక్కలు పెంచే కార్య క్రమము జరుగ లేదు. అదే విధంగా ఒక గ్రామములో సియల్‌డిపి శాంక్షన్ అయితే సుమారు 25 కిలో మీటర్ల దూరంలోని గ్రామములో మొక్కలు పెంచే కార్యక్రమం గ్లోబల్ టెండర్‌లను పిలువకుండా, ఎవరికీ తెలియకుండా ప్రాజెక్టు డెరెక్టర్ గారు ఏమో, వారికి నచ్చినోల్లకు ఇచ్చుకునే పరిస్థితి వచ్చింది. ఆ మొక్కలు కూడా కనీసం మూడు, నాలుగు నెలలు కూడా బ్రతకకుండా చనిపోయే పరిస్థితి వుంది. అదే విధంగా దత్తరాయి మండలం జిన్నం గ్రామములో అయితే గొతులు త్రవ్వారు. గాని, మొక్కలు ఇచ్చే పరిస్థితి లేదు. యంపిటీసీ మెంబర్స్ అయితే అప్పటికప్పుడు మొక్కలు తెచ్చుకొని పంచుకున్నారు. అసలు అర్హులైన వారికి ఇవ్వలేదు. లోతుగడ్డ గ్రామ పంచాయితీలోని సుమారు రూ. 6 లక్షల వరకు నిధులు దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. సుమారు ఇప్పటి వరకు 8 నెలలు అవుతుంది. లోతుగడ్డ మరియు ఆండ్రా గ్రామ పంచాయితీలు ఇవి పూర్తిగా గిరిజన గ్రామాలు. అక్కడ పని చేయకుండా నిధులు డ్రా చేస్తుకున్నారని దాని మీద ఎంక్వైరీ చేయమని వినతి పత్రం ఇస్తే ఇప్పటి వరకు కూడా ఎంక్వైరీ చేయలేదు. అదే విధంగా దత్తరాయి మండలములో సుమారు 70 ఎకరాల భూమి వరకు యస్సీ, యస్టీ, ఇచ్చారు. కాని, మొక్కలు లేవు, గోతులు లేవు, భూములు లేవు, ఆ డబ్బులు అయితే మాత్రం సుమారు రూ. 12 లక్షల వరకు నిధులు దుర్వినియోగం అయ్యాయి. ఒక దగ్గర చెక్ డ్యాం కట్టిన తర్వాత బిల్లు తీసుకొని, ఆ చెక్ డ్యాంకు సంబంధించిన మెటిరియల్‌ను వేరే చెక్ డ్యాంకు కట్టుకునే పరిస్థితి వుంది. జిల్లాలో ఎక్కడ చూసిన ఇందిర ప్రభ పథకంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. జిల్లా పరిషత్తు మిటింగ్‌లో కూడా మేము అడగడం జరిగింది. కాని, ఇంత వరకు చర్య తీసుకున్న పాపాన పోలేదు. ఎప్పుడు చూసిన ఎంక్వైరీ చేస్తామని చెప్పడం జరిగింది. అదే విధంగా ఈ రోజు ఏదైతే యస్సీ, యస్టీలకు బినామీ పేర్ల మీద లేదని గౌరవ మంత్రి గారు చెప్పడం జరిగింది. మరి ఈ గ్రామీణ గ్రామములోనే ఒక యస్సీ అది అనే ఆయన వున్నాడు. ఆయన భూమి బినామీ పేరు మీద చేసుకున్నాడు. ఇప్పటికి వరకు కూడా పట్టదారు పుస్తకం ఇవ్వలేదు. ఎందుకంటే అక్కడ వున్న లోకల్ నాయకులు తీసుకునే పరిస్థితి వుంది. కనీసం మొక్కలు వేయకుండా, గొతులు త్రవ్వేసి మొక్కలు ఇవ్వలేని పరిస్థితి వుంది. కనీసం అక్కడ వున్న అధికారులను అడిగితే ఇచ్చేశామని చెబుతున్నారు. యండిఓను అడిగితే మాకు సంబంధం లేదని చెబుతున్నారు. అధికారులను అడిగితే మాకు సంబంధం లేదని అంటున్నారు. ఈ నిధుల దుర్వినియోగం మీద ప్రత్యేకమైన దర్యాప్తు చేయలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ముఖ్యంగా మెరకముడిదాం మండలము గురించి మంత్రి గారు సమాధానం ఇవ్వడం జరిగింది. మెరకముడిదాం మండలమే కాదు, జిల్లా మొత్తం కూడా ఈ రకమైన డ్వామాలో అవినీతి చాలా పేరుకుపోయింది. దీని మీద ప్రత్యేకమైన ఎంక్వైరీ చేయాలని నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా ఏదైతే నిధులు మంజూరు అయ్యావో, ఆ నిధులకు సోషల్ అడిట్ లేదు. సోషల్ అడిట్ చేస్తే ఆ యంపిపి గాని, కాంగ్రెస్ నాయకులు గాని తిరుగబడి అధికారులను కొట్టే దుస్థితి కూడా వుంది. నేను ఏదైతే గిరిజన గ్రామాలు చెప్పానో గిరిజనుల పేరు చెప్పి మోసం చేసే పరిస్థితి వచ్చింది.

ఉ.9.00

డా.జి.చిన్నా రెడ్డిః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో దాదాపుగా 5,00,000 ఎకరాల భూమిని ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ లలో భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమం క్రింద పంచడం జరిగింది. అలాంటి భూములు వ్యవసాయానికి అనుకూలంగా లేవని, పేదవారు పెట్టుబడి పెట్టలేరనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు పదవీబాధ్యతలు చేపట్టిన తర్వాత ఆర్ఐడిఎఫ్ IX, ఆర్ఐడిఎఫ్ X లో దాదాపుగా రు.448 కోట్లు కేటాయించి, 3,84,000 ఎకరాల భూమిని సాగు చేయాలనే ఉద్దేశ్యంతో, ఇందిరప్రభ పేరుతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 3,84,000 ఎకరాలలో, 3,18,000 ఎకరాలను, ఇంతవరకు బాగు చేయడం జరిగిందని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కేటాయించిన 448 కోట్ల రూపాయల్లో 300 కోట్ల రూపాయలను రిలీజ్ చేస్తే, ఇప్పటివరకు 270 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. విజయనగరం జిల్లాలో 20,991 ఎకరాల భూమిని సాగు చేయాలని ఈ కార్యక్రమం కింద తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికై రు.27,22,00,000 కేటాయించడం జరిగింది. ఇందులో రు.15,87,00,000లను జిల్లాలకు రిలీజ్ చేయడం జరిగింది. దీనిలో రు.13,29,00,000 ఖర్చు చేసి, 20,991 ఎకరాలకు గాను 19,800 ఎకరాలను సాగు చేయడం జరిగిందని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

గౌరవ సభ్యురాలు శ్రీమతి పడాల అరుణ గారి గజపతి నగరం నియోజకవర్గంలోని వేమలి గ్రామంలో ఇందిరప్రభ కార్యక్రమంలో తప్పులు జరిగాయని, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి, తేదిః 14-08-2007 న వారి ఎండార్స్‌మెంట్ తో take necessary action అని ఒక ఫిర్యాదును పంపడం జరిగింది. ఈ ఫిర్యాదులో 56 మంది పేర్లను వ్రాసి, పేర్ల పక్కన కనీసం ఒక్క లబ్దిదారు సంతకం కూడా తీసుకోకు ండానే ఫిర్యాదు పంపారు. ఫిర్యాదును, పేర్లనూ కూడా ఒకే వ్యక్తి వ్రాశాడు. అయినా కూడా దీని పైన సమగ్రమైన దర్యాప్తు చేయడం జరిగింది. గ్రామంలోని నీటి యాజమాన్య సంస్థలో పనిచేస్తున్న డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ద్వారా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఆ సభలో లబ్దిదారులని మరియు గ్రామంలోని ప్రజాప్రతినిధులను అందరిని కూర్చోపెట్టి, విచారణ జరిపిన సందర్భంలో వేమలి గ్రామంలో చిన్న తప్పు కూడా జరగలేదని, లబ్దిదారులు అందరికి డబ్బులు అందాయని, వారి పొలాలు బాగుపడ్డాయని వారి సంతకాలతో ఇచ్చిన పీడీ, డిడబ్ల్యుఎమ్ఏ లో ఇచ్చిన రిపోర్ట్ కూడా మా దగ్గర ఉందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

వేమలి గ్రామంలో ఎలాంటి తప్పు జరగలేదనే విషయాన్ని గౌరవ సభ్యురాలి దృష్టికి తీసుకువస్తున్నాను. మెరక ముడిదం మండలంలోని కొన్ని ప్రాంతాలలో తప్పులు జరిగాయి. జరిగిన తప్పులను తనిఖీ చేసి, తప్పు చేసిన వారి పైన తగిన చర్యలు తీసుకొని, డబ్బులు కూడా రీకవరీ చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యురాలు కోరినట్లుగా, సోషల్ ఆడిట్ చేయించడానికి కూడా మేము ఏ మాత్రం వెనుకాడడం లేదు. జాతీయ ఉపాధి హామీ పనుల పైన జరిగే సోషల్ ఆడిట్ ప్రకారమే, ఇందిరప్రభ కార్యక్రమంలో కూడా సోషల్ ఆడిట్ చేయడం జరుగుతుంది. మొట్టమొదట విజయనగరం జిల్లాలోని గజపతినగరం నియోజకవర్గంలో, అతి తొందరలోనే ఆడిట్ జరుపుతామని తమ ద్వారా గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి పడాల అరుణః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు లబ్ధిదారుల సంతకాలు లేకుండా ఫిర్యాదును ఇచ్చామని అన్నారు. అలాంటి తప్పుడు పనులు చేసే అలవాటు మా పార్టీకి, మాపార్టీలోని సభ్యులకు లేదు. ఆ రోజు లబ్ధిదారులను, రైతులను, సర్పంచ్‌ను తీసుకొని స్వయంగా నేనే కలెక్టర్ గారికి మరియు పిడి, డిఆర్‌డిఏకి ఫిర్యాదు చేశాను. అధికారులు తనిఖీ చేశామంటున్నారు కానీ, ఎక్కడా కూడా తనిఖీ చేయలేదు. వారు గ్రామాలలోకి వస్తే వాస్తవాలు తెలుస్తాయి. సభలో ఇటువంటి తప్పుడు సమాచారం ఇవ్వడం సరైన పద్ధతి కాదు. గౌరవ మంత్రిగారు కూడా తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగింది. జిల్లాలలో చాలా అక్రమాలు జరుగుతున్నాయి. గౌరవ మంత్రిగారిని లోతుగడ్డ, ఆంధ్ర ట్రైబల్ ప్రాంతాలలో కూడా ఎంక్వయిరీ చేయమని కోరుతున్నాం. దాని మీద కూడా మేము రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సుమారు ఆరు లక్షల రూపాయల గిరిజనుల సొమ్మును, పనులు చేయకుండా తినేశారనే విషయాన్ని నేను నిరూపిస్తాను. గౌరవ సభలో మేము ఇచ్చిన రిప్రజెంటేషన్ సరైనది కాదని చెప్పడం సబబు కాదు. గొబ్బెం పల్లెలో మరియు ఇతర పల్లెలలో పనులు జరగడం లేదు.

మిస్టర్ స్పీకర్ః He will react. మంత్రిగారు చెపుతారు.

డా.జి.చిన్నా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యురాలి గజపతినగరం నియోజక వర్గంలో, వేమలి గ్రామంలో ఎటువంటి తప్పులు జరగలేదని ఎంక్వయిరీ తర్వాత వచ్చిన రిపోర్టు ప్రకారం తమ ద్వారా గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను. వారి పక్కన ఉన్న తెర్లాం నియోజక వర్గంలోని, మెరకముడిదాం అనే మండలంలో తప్పులు జరిగాయని ఒప్పుకుంటున్నాం. తప్పులకు బాధ్యులైన వారి మీద చర్యలు తీసుకొని, డిసిప్లినరీ యాక్షన్ కూడా తీసుకుంటాం . బాధితులకు నష్టపరిహారం కూడా చెల్లించడం జరుగుతుంది. వారు కోరినట్లుగా సోషల్ ఆడిట్ చేయడానికి కూడా మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. సోషల్ ఆడిట్ చేసే రోజున గౌరవ సభ్యురాలు కూడా పాల్గొన్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదని తమ ద్వారా గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: It will be Inquired under your presence. He assured the House. Now, Question No.9348 has been postponed at the request of the Member. సోషల్ ఆడిట్ కూడా మీ జిల్లాలో, మీ నియోజక వర్గంలో, మీరు చెప్పిన గ్రామంలో, మీ సమక్షంలో జరుగుతుందని చెప్పారు. He said that there will be an Inquiry. That is enough.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, సోషల్ ఆడిట్‌ను రాష్ట్రవ్యాప్తంగా చేయించండి. మంత్రిగారిని మా రంగారెడ్డి జిల్లాలోఒక్క గ్రామంలో అయినా ఇందిరప్రభ కార్యక్రమంలో భూమి సాగులోకి వచ్చి, ఒక్క రైతు అయినా బాగుపడిన సందర్భాలు ఉన్న లిస్ట్ ఒకటయినా మంత్రిగారిని ఇవ్వమనండి, దానిని చూసి మేము సంతోషిస్తాం. వారు 3,00,000 ఎకరాలను సాగు చేశామంటున్నారు. వారు సాగుచేసిన 30 ఎకరాల భూమిని ఎక్కడయినా చూపెట్టమనండి. రాష్ట్రంలో చాలా దుర్మార్గం జరుగుతోంది. What is the difficulty in conductling the Social Audit? స్టేట్ మొత్తంలో సోషల్ ఆడిట్ జరిపించమని నేను మంత్రిగారిని కోరుతున్నాను. సభ్యులను ఒప్పించడానికి నాలుగు కాగితాలు చూపిస్తే సరిపోదు. మంత్రిగారు మా జిల్లాకు కూడా ఇం చార్జ్‌గా ఉన్నారు. ప్రస్తుతం నా దగ్గర గ్రామాల వారీగా సమాచారం లేదు. వారికి అభ్యంతరం లేకపోతే, నేను వారిని స్వయంగా తీసుకువెళ్లి గ్రామాలను తనిఖీ చేయిస్తాను. వందల, కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పుడు ఫలితం కొంచెమయినా ఉండాలి. దళితుల పేరు చెప్పి స్కీములు పెట్టి, అవి

ఉపయోగపడకుండా ఉంటే వాటిపై తగు చర్యలు తీసుకోవాలి. సోషల్ ఆడిట్ రాష్ట్రవ్యాప్తంగా చేయడానికి మీకు ఉన్న ఇబ్బంది ఏమిటి?

డా.జి.చిన్నా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవేందర్‌గౌడ్ గారు, రంగారెడ్డి జిల్లాలో ఇందిరప్రభ కార్యక్రమం ఎక్కడా జరగడం లేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరప్రభ కార్యక్రమం చాలా బాగా జరుగుతోంది. ఈ కార్యక్రమం కింద 3,84,000 ఎకరాలు సాగు చేయాలని నిర్ణయించుకుంటే, అందులో 3,18,000 ఎకరాలు పూర్తి చేయడం జరిగింది. ఇందిరప్రభ కార్యక్రమం విధానం లానే, జాతీయ ఉపాధి హామి కార్యక్రమంలో కూడా బీద, చిన్న, సన్నకారు రైతులు వాళ్ల పొలాల్లో వారు పని చేసినా దినసరి వేతనం చెల్లించడం జరుగుతోంది. ప్రస్తుతం ఇందిరప్రభ, జాతీయ ఉపాధి హామి కార్యక్రమాలు రెండూ కూడా రాష్ట్రంలో బాగా జరుగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల పొలాల్లో ఉద్యానవన పంటలకు నూటికి నూరు శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది.

ఉ.910

మార్చి 31వ తేదీతో ముగిసే ఆర్థిక సంవత్సరంలో లక్షా 30 వేల ఎకరాల అసైన్డ్ పొలాల్లో కొత్తగా హార్టికల్చర్ తీసుకోవడం జరిగింది. ఇందిరా ప్రభ ద్వారా బాగు చేసిన పొలాల్లో వచ్చే సంవత్సరం దాదాపు లక్షా 50 వేల ఎకరాల్లో నూటికి నూరు శాతం సబ్సిడీతో హార్టికల్చర్ తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నాము. అందుకని, సోషల్ ఆడిట్ చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదు. ఈనాడు జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో ఏ విధంగా అయితే సోషల్ ఆడిట్ జరుగుతున్నదో, అదే విధంగా ఇందిరా ప్రభ కార్యక్రమాన్ని ఏ గ్రామంలో అయితే చేపట్టారో ఆ గ్రామంలోనే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ ఆడిట్‌ను చేయించడానికి మేము సిద్ధంగా ఉన్నామని మీ ద్వారా గౌ.సభ్యుల దృష్టికి తీసుకుని వస్తున్నాను.

## కృష్ణా దిల్లాలోని పోలాటితప్ప గ్రామంలో థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం ఏర్పాటు

ప్రశ్న నెం..255 (9403-V)

Sarvasri/Smt Devineni Uma Maheswara Rao,(Nandigama) K. Subbarayudu, (Narasapur)V.NarenderReddy,(Mahabubabad)K.HarishwarReddy,(Parigi)G.Sayanna, (Secunderabad contonment) D. Ramesh, (Madanapalle) - Will the Minister for Energy be pleased to state:

a) Whether it is a fact that the 1200 acres of land had been allocated to Thermal Power Tech Corporation for establishing a Thermal Power Station in Polati Thappa Village near Machilipatnam Port in Krishna District ;
b) if so, the details of the agreement entered into by the said Corporation with the Government ;
c) the details of the lands that had been acquired and the details of the compensation paid thereof;
d) the time by which the power will be generated;
e) the number of proposals received for establishing the Power Stations in the said area and the number of project proposals that had been accepted?

**MINISTER FOR ENERGY (PR.IV) DEPARTMENT, (SRI MOHAMMED ALI SHABBIR) :**

a) No Sir.

(b) (c) & (d) . Does not arise

(e) Establishment of power plant by M/s. Thermal Power Tech Corporation is the only proposal received for the said land.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో లేదండీ అని అన్నారు. గ్రామ పంచాయితీ తీర్మానం దగ్గర నుండి జిల్లా కలెక్టరు కాగితం దగ్గర నుండి, సిసిఎల్ఏ రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఏ విధంగా రికమెండ్ చేస్తూ కాగితం పంపిందీ అన్నీ మా దగ్గర ఉన్నాయి. 1200 ఎకరాల ప్రభుత్వ భూమిని alienation పేరుతో ఒక కేంద్ర మంత్రికి ధారాదత్తం చేసే కార్యక్రమం జరుగుతుంటే, మరో వైపు మంత్రిగారు లేదండీ అని తప్పించుకునే కార్యక్రమం చేస్తున్నారు. దీనికేమైనా గ్లోబల్ టెండర్లు పిలిచారా? కేవలం ఒకే ఒక కంపెనీకి ఇస్తున్నారు. 2007, మార్చి 13వ తేదీన మచిలీపట్నం దగ్గర గిలకలదిండి దిండి వద్ద బందరు పోర్టు ఏర్పాటు విషయమై ఈ సభలో పెద్ద చర్చ జరిగింది. ఆ సందర్భంగా గిలకలదిండి దగ్గర మచిలీపట్నం పోర్టు ఏర్పాటు చేస్తామని, అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేస్తామని, టెక్నికల్ కమిటీ ఏర్పాటు చేస్తామని, వ్యాప్‌కోస్ రిపోర్టు వెనక్కి తెప్పిస్తామని, ఏదయితే కంపెనీ అడుగుతున్నదో, ఆ డబ్బును కడతామని నిండు సభలో ముఖ్యమంత్రి హామి ఇచ్చారు. ఇప్పటికి సంవత్సరం దాటింది. బందరు పోర్టు శంకుస్థాపన కార్యక్రమం ఇంతవరకు కూడా జరగలేదు. కాని ఈవేళ కేంద్ర మంత్రి టి. సుబ్బిరామిరెడ్డికి సంబంధించిన థర్మల్ పవర్ టెక్ కంపెనీకి 1200 ఎకరాల భూమిని ఏకపక్షంగా మచిలీపట్నం దగ్గరలోని పోలాటితిప్ప అనే గ్రామంలో 1200 ఎకరాలు ఏకపక్షంగా ఇచ్చే కార్యక్రమం జరుగుతున్నది. దీని మీద జిల్లా కలెక్టరు మొన్న జనవరి, 18వ తేదీన గవర్నమెంట్‌కు ఒక ప్రపోజల్ పంపించడం జరిగింది. దాని మీద సిసిఎల్ఏ, ఫిబ్రవరి 12వ తేదీన ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవిన్యూ వారికి ఎకరం రెండు లక్షల రూ.ల చొప్పున రేటు ఫిక్స్ చేస్తూ లెటర్ వ్రాయడం జరిగింది. రేపు గిలకలదిండి వద్ద బందరు పోర్టుకు శంకుస్థాపన చేస్తే, అక్కడి భూముల విలువ ఎకరం రూ. 5 లక్షల నుండి కోట్లాది రూపాయలకు చేరుకుంటుంది. అటువంటి పరిస్థితుల్లో ఎకరం కేవలం రెండు లక్షల రూపాయలకే రేటు నిర్ధారిస్తూ జిల్లా కలెక్టరు రికమెండ్ చేశారు. ఇదే భూమిని బందరు పోర్టుకు సంబంధించిన ఆర్ఎఫ్‌పి డాక్యుమెంటులో ఆనాటి జిల్లా కలెక్టరు ఎకరం రూ. 5 లక్షలకు రికమెండ్ చేస్తూ గవర్నమెంట్‌కు ప్రపోజ్ చేయడం జరిగింది. అదే ల్యాండ్‌ను ఈవేళ జిల్లా కలెక్టరు కేవలం ఎకరం రెండు లక్షల రూ.లకు ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. గ్లోబల్ టెండర్లు పిలవలేదు. విద్యుత్ శాఖ మంత్రి షబ్బీర్ అలీగారే స్వయంగా కృష్ణా జిల్లాకు వచ్చి మేము కృష్ణా జిల్లాలో మచిలీపట్నం వద్ద అల్ట్రా మెగా పవర్ ప్లాంట్ పెడతాం, ఎన్టిపిసి వారు పవర్ ప్లాంట్ పెట్టాలని ఆలోచిస్తున్నారు, అదే విధంగా ఎ.పి. జెన్‌కో వారు కూడా పవర్ ప్లాంట్ పెట్టాలని ఆలోచిస్తున్నారని చెప్పారు. అటువంటి ఆలోచనలు ఉన్నప్పుడు, బందరు పోర్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని వాయిదా వేసుకుంటామంటూ, కేంద్ర మంత్రి సుబ్బిరామిరెడ్డికి సంబంధించిన పవర్ టెక్ కంపెనీ ఈ విధంగా అప్లికేషన్ వేయగానే జిల్లా కలెక్టరుగారు ఆగమేఘాల మీద ఈ విధంగా 1200 ఎకరాల్ని alienation పేరు మీద APIIC కి ధారాదత్తం చేసే కార్యక్రమం మొదలుపెట్టారు. ఈనాడు APIIC దళారీ పాత్ర పోషిస్తోంది.....

శ్రీ కె. రోశయ్య : ఉమామహేశ్వరరావుగారూ, మీకు ప్రొసీజర్ తెలుసు. ఇక్కడ లేనటువంటి ఒక పార్లమెంట్ మెంబరు గురించి ఆయన తాలూకు గురించి చెప్పడం మంచిది కాదు. ఒకవేళ మీరు చెప్పదలిస్తే,

ముందుగా మీరు స్పీకర్‌గారి నుండి పర్మిషన్ తీసుకుని చెప్పడం సాంప్రదాయం. ఒకటి, మీరు స్పెసిఫిక్‌గా ఒక ఛార్జ్ పెడుతున్నారు. మీ దగ్గర దానికి సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ ఉంటే, నోటీసు ఇచ్చి చేయవచ్చు. పార్లమెంట్ మెంబరు గురించి ఇక్కడ గాని, లేదూ శాసనసభ సభ్యుడి గురించి పార్లమెంట్‌లో గాని మనం చర్చించకూడదనే సాంప్రదాయాలున్నాయి. మీరు అనుభవజ్ఞులు. మీకు ప్రొసీజర్ తెలియంది కాదు. స్పీకర్‌గారికి చెప్పి ఇదిగో నేను ఇలా అలిగేషన్ చేస్తాను అని చెప్పి మీరు చేయవచ్చు. అది సబబుగా కూడా ఉంటుంది. ఎందుకంటే, మీరు చెపుతున్నది కాదనడానికి మా దగ్గర సమాచారం ఉండదు, అవునని చెప్పడానికి కూడా మా దగ్గర సమాచారం ఉండదు. మీరు అంటున్నారు సుబ్బిరామిరెడ్డికి ఇందులో భాగం ఉందని. సుబ్బిరామిరెడ్డి ఇక్కడ లేడు. కాబట్టి ముందుగా మీరు గవర్నమెంట్‌కు నోటీసు ఇచ్చి మాట్లాడితే, ఏదైనా కనుక్కొని మేం చెప్పగల్గుతాము. అందువల్ల దయచేసి ఇక్కడ లేనటువంటి కేంద్ర మంత్రి పేరు ప్రస్థావించడం బాగుండదు. మీరే ఆ ప్రస్థావనను ఉపసంహరించుకుంటే మంచిదని సూచిస్తున్నాను.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు : మీకు కావాలంటే ఆ వివరాలన్నింటిని పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్ : లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు ఏం చెపుతున్నారు? If you want to name somebody specifically దానిపైన నోటీసు ఇవ్వాలి. More so, the Rules do not permit to bring in or to name somebody who is not in the House.

శ్రీ షబ్బీర్ అలీ మహమ్మద్ : స్పీకర్‌గారూ, ముందు నేను ఏమి చెప్పానంటే, establishment of power plant by M/s. Thermal Power Tech Corporation is the only proposal received for the said land. అని చెప్పాను. కాని ప్రపోజల్స్ రాలేదని నేను ఎప్పుడూ చెప్పలేదే. కావాలంటే గౌ.సభ్యుల్ని ఆన్సర్ చదువుకోమనండి. ఇంగ్లీష్ రాకుంటే చెప్పు మరి. ప్రపోజల్స్ వచ్చాయనే చెప్పాను. ఆయన క్వశ్చన్‌కు సంబంధించినంతవరకు, కొత్త విద్యుత్ పాలసీ ప్రకారం భారతదేశంలో ఏ మూల అయినా ఏ వ్యక్తి అయినా మర్చంట్ పవర్ ప్లాంట్ పెట్టుకోవచ్చు. టెండర్లు పిలవవలసిన అవసరం లేదు, లైసెన్సు ఇవ్వవలసిన అవసరం లేదు. థర్మల్, హైడ్రో, గ్యాస్ బేస్డ్‌కు సంబంధించి మర్చంట్ పవర్ ప్లాంట్లు పెట్టుకునే స్వేచ్ఛ ఎవరికైనా ఉంది. అదొకటి. రెండవది, ఈ క్వశ్చన్ వాస్తవానికి APIIC కి సంబంధించినది. ఎనర్జీ డిపార్టుమెంట్‌కు ఏ మాత్రం సంబంధం లేదు, అయినా నా పేరు మీద క్వశ్చన్ వేశారు కాబట్టి చెపుతున్నాను. ఆరు వేల కోట్ల రూ.లతో 1380 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంటు పెట్టుకోవడానికిగాను 28-12-2007వ వతేదీన APIIC కి ఒక లెటర్ వచ్చింది. ఆ లెటర్ ఇంకా వారి పరిశీలనలోనే ఉంది. ఈరోజు వరకు గవర్నమెంట్ ల్యాండ్ అలాట్ చేయలేదు. ప్రపోజల్స్ వచ్చిన మాట వాస్తవం. అంతవరకే.

శ్రీ డి. ఉమా మహేశ్వరరావు : అధ్యక్షా, ప్రభుత్వం చాలా తెలివిగా జి.ఓ. విడుదలయ్యే ముందు పేపర్లో వచ్చేసరికి ఆ జి.ఓ.ను ప్రక్కన పెట్టింది. అసెంబ్లీలో ప్రశ్నను అడిగేసరికి పక్కన పెట్టారు. ఈవేళ బందరు పోర్టుకు శంకుస్థాపన అవకుండా వేలాది ఎకరాల భూమిని ఈవేళ ఒకరు అప్లయ్ చేయగానే ఈ విధంగా ధారాదత్తం చేసే హక్కు ఈ ప్రభుత్వానికి ఎక్కడిది? చాలా తెలివిగా, APIIC ని రంగంలోకి తీసుకుని వచ్చి, దాని ద్వారా ఒకరు అప్లయ్ చేశారని చెప్పేసి, ఆ రకంగా కట్టబెట్టడం కాకుండా, నేను అడుగుతున్నాను అధ్యక్షా, రోశయ్యగారు అనుభవజ్ఞులు, వారి పక్క జిల్లాలో ఈ విధంగా వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం?

శ్రీ షబ్బీర్ అలీ మహమ్మద్ : క్వశ్చన్ అవర్‌లో క్వశ్చన్ అడగండి. నేను స్పెసిఫిక్‌గా చెప్పాను, ఎపిఐఐసికి ప్రపోజల్స్ వచ్చాయి. మచిలీపట్నం వద్ద 6 వేల కోట్ల రూ.లతో 1380 మె.వా. థర్మల్ విద్యుత్ ప్లాంటు నెలకొల్పదలిచాను, అందుకు 1200 ఎకరాల భూమి కావాలంటూ ఒకరు లెటర్ ఇవ్వడం జరిగింది. దాని మీద ప్రాసెస్ జరిగింది. అంతవరకే. అయితే కొత్త విద్యుత్ పాలసీ ప్రకారం భారతదేశంలో ఏ వ్యక్తి అయినా థర్మల్, హైడ్రో, గ్యాస్ బేస్డ్, విండ్‌కు సంబంధించి మర్చంట్ పవర్ ప్లాంటు పెట్టుకోవడానికి పూర్తి స్వేచ్ఛ ఉంది. ఆ హక్కు పార్లమెంట్ కల్పించింది. దాని తర్వాత ఈ క్వశ్చన్ మా ఎనర్జీ డిపార్టుమెంట్‌కు సంబంధించినది కాదు. అయితే వారు పి.పి.ఏ. ఎంటర్ అయ్యేటప్పుడు మేము రంగంలోకి వస్తాము. మర్చంట్ ప్లాంట్ పెట్టుకోవాలంటే మా పర్మిషన్ కూడా అవసరం లేదు.

(శ్రీ డి. ఉమామహేశ్వరరావు నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఉమామహేశ్వరరావుగారూ, మంత్రిగారు చాలా స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పారు.

శ్రీ డి. ఉమా మహేశ్వరరావు : సార్, అసెంబ్లీ అవగానే జి.ఓ. రిలీజ్ చేస్తారు.

మిస్టర్ స్పీకర్ : మీరు అడిగిన దానికే వారు చాలా స్పెసిఫిక్‌గా జవాబు చెప్పారు. ఇంకా ఏదైనా స్పెసిఫిక్‌గా అడగాలంటే మీరు అడగండి.

శ్రీ డి. ఉమా మహేశ్వరరావు : ఈవేళ మచిలీపట్నం దగ్గర బందరు పోర్టు సమీపంలో వేలాది ఎకరాల భూమి ఉంది. కాని ఎమ్.ఆర్.ఓ., ఆర్.డి.ఓ.లు ఎన్ని ఎకరాలు ఉందో బయట పెట్టడం లేదు. 2004వ సం.లో ఇదే ల్యాండ్‌కు సంబంధించి ఎకరం రూ. 5 లక్షలుగా నిర్ధారిస్తే .......

మిస్టర్ స్పీకర్ : దీనిపైన వారు చెప్పారు కదా !

శ్రీ డి. ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, రూ. 5 లక్షలు విలువ చేసే భూమి అని చెప్పిన భూమిని ఈవేళ అదే రెవిన్యూ యంత్రాంగం ఎకరం రెండు లక్షల రూ.లకు రికమెండ్ చేసింది.

ఉ.9 . 20

MR. SPEAKER : There is no such proposal.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, మంత్రిగారికి , ఎపి ఐ ఐ సికి , సిసిఎల్ఏ నుండి లెటరు రెకమండ్ చేస్తూ, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు వచ్చిన లెటరు ఇక్కడ వుంది . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక మంచి పథకం ప్రకారంగా ముందు ఎపి ఐ ఐ సిని పిక్చర్‌లోకి తెస్తారు . గవర్నమెంట్ ల్యాండ్ ఎపి ఐ ఐ సికి ఇస్తారు . ఏమంటే అది కూడా ప్రభుత్వ సంస్థ అంటారు . ఎపి ఐ ఐ సికి వెళ్లి లోపల లోపల ఎవరికో ధారాదత్తం చేస్తారు . ఒక సిస్టమ్యాటిక్‌గా రూటవుట్ చేసుకోడానికి ఎపి ఐ ఐ సి పిక్చరులోకి వస్తుంది . అది కూడా ఎపి ఐ ఐ సి ఎడ్వాన్స్ పొసెషన్ ఇవ్వాలని ఈ కాగితంలో ఇచ్చారు . నేను మంత్రిగారిని ఒకటే అడుగుతున్నాను . మాకు ఏమీ సంబంధం లేదు . మర్చంట్ ప్లాంటు పెట్టుకోవచ్చు అని చెబుతున్నారు . ల్యాండ్ ఏ విధంగా కేటాయింపు చేస్తారు ? Let them

purchase in the open market. ప్రభుత్వభూమి ఎక్కడవున్నా, పవర్‌ప్లాంటు పెట్టుకోడానికి సరిపోతుందా లేదా అనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే మీరు గ్లోబల్ టెండర్లు పిలిచి నా దగ్గర 12 వందల ఎకరాల ల్యాండ్ ఉంది . ఎవరన్నా ముందుకు వచ్చి హయ్యెస్ట్ రేటు ఇస్తే అది ప్రాసెస్ చేసి దానిపై ఎలొకేట్ చేస్తామని ప్రపోజ్ చేయాలి . అసలు పవర్ ప్రొడ్యూస్ కాని తరువాత, ప్రాజెక్టులకు కానీ, ఇన్ని ఎకరాల భూమి అవసరం ఉంటుందా ? 12 వందల ఎంవి ప్రాజెక్టు కట్టడానికి ఎన్ని ఎకరాలు అవసరం ఉంటుంది ? ఏమి చేస్తారంటే అవసరం 100 ఎకరాలుంటే, 500 ఎకరాలకు కంపెల్ చేస్తారు . 12 వందల ఎకరాలు 12 వందల ఎంవికి అవసరం ఉంటుందా ? మీరు సైంటిఫిక్‌గా క్యాలిక్యులేట్ చేశారా ? భూమి ఉన్నదని అడిగినవాడికి ఏదో పద్ధతిలో వందల వేల ఎకరాలు కేటాయింపు చేస్తున్నారు . ఇంటరెస్టెడ్ పార్టీలకు భూమి ఎలొకేట్ చేసేప్పుడు మీరుగానీ , జెన్‌కో గానీ, ఎన్‌టిపిసి గానీ చేసుకోడానికి అనువైన ప్రదేశం ఉండగా మీరు ఎపి ఐ ఐ సిని ముసుగులోకి తెచ్చి , దానికి ఏ ప్రసీజర్ ఉండదు, వారు అప్లయి చేసుకున్నారు అంటారు, ఎలాట్ చేస్తారు . ఈ ఎలొకేషన్ ఏ ప్రాజెక్టుకు ఎంత అనేది ప్రభుత్వం వద్ద సైంటిఫిక్ విధానం ఉందా ? చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, డెప్యూటీ లీడరుగారు మాట్లాడుతూ, జెన్‌కో మీద చాలా ప్రేమ చూపిస్తున్నారు . వారు అధికారంలో 9 సంవత్సరాలు ఉన్నపుడు జెన్‌కోను మర్చిపోయారు . జెన్‌కో ఎక్కడ వుందో వారికి తెలియదు . గవర్నమెంట్ కంపెనీని మూసివేశారు . అంతా ప్రైవేటైజేషన్ చేశారు . 2500 ఎంవి ప్రాజెక్టులు ప్రైవేటుకు ధారాదత్తం చేశారు . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి అధ్యక్షతన ఒక నిర్ణయం తీసుకున్నాము . అన్ని ప్రాజెక్టులు జెన్‌కో ద్వారా తీసుకున్నాము . ఒక పాలసీ ప్రకారం ఎవరన్నా ప్రైవేటుగా పెట్టుకోవాలని అనుకుంటే , ఎందుకంటే దేశంలో 78 వేల ఎంవి ఉత్పత్తి ప్రారంభం అవుతున్నది . దానిని దృష్టిలో పెట్టుకుని కేంద్రం పార్లమెంట్‌లో ఒక పాలసీ పెట్టి, ఎవరన్నా ప్రాజెక్టులు కట్టుకునే దానికి మర్చెంట్ ప్లాంట్ పెట్టుకోవాలని అంటే పెట్టుకోవచ్చు . దేశంలో ఎక్కడయినా, ఏ రేటుకయినా కరంటు అమ్ముకోవచ్చు . అది పాలసీగా ఉంది . దానిని బట్టి ఇది ఇనీషియల్ స్టేజిలో ఉంది. మా ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌కు ఎలాంటి అప్లికేషన్ రాలేదు . ఎపి ఐ ఐ సి ప్రశ్న ఎనర్జీ మినిస్టరుకు వేశారు .

మిస్టర్ స్పీకర్ : ప్రస్తుతం మీ దగ్గర ఎలాంటి ప్రతిపాదనలు లేవా ?

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : లేవు అధ్యక్షా .

MR. SPEAKER : Now the question is very specific.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, స్పెసిఫిక్‌గా మంత్రిగారిని ఒక ప్రశ్న అడిగాము . మీరు కూడా చాలా వివరంగా స్పందించారు . ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌లో పవర్‌ప్లాంటు పెట్టుకోదలచుకుంటే ల్యాండ్ రిక్వయిర్‌మెంట్ ఒక్కొక్క యూనిట్‌కు ఇంత అని ఏమన్నా ఉందా ? 1000 ఎంవి

పెట్టుకోవాలంటే ఇంత ల్యాండ్ అవసరం అని you are giving Government land to them. 12 వందల ఎకరాలు ఇస్తున్నారు .

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, మా గవర్నమెంట్ వచ్చిన తరువాత ఇంతవరకు ఒక్కటి కూడా ఇవ్వలేదు . వాళ్ల ప్రభుత్వంలో, 1999 లో 1000 ఎంవికి కావాలంటే హిందూజాకు విశాఖపట్టణంలో 1122 ఎకరాలు ఎలాట్ చేశారు . దానిని బట్టి 1380 ఎంవి పెడతామంటే 12 వందల ఎకరాలు వాళ్లు ఇచ్చిన లెక్క ప్రకారం తక్కువనే ఉంది . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రైవేటు వారికి ఒక అంగుళం భూమి కూడా ఎలాట్ చేయలేదు . ప్రపోజల్ వచ్చింది ఎపి ఐ ఐ సికి వచ్చింది . ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌కు ఎలాంటి ప్రతిపాదన రాలేదు .

( అంతరాయం )

MR. SPEAKER : That is enough. You have been given adequate time. You have gone beyond the question. You want general information. Everything has been furnished. Now you cannot expect more than that. There is no proposal at all. మా దగ్గర ప్రతిపాదన లేదు అన్నపుడు మీ ప్రొటెస్ట్ ఏమిటి ? What he has given here is the answer.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, ఇప్పుడు వైజాగ్ గురించి చెప్పాను . ఈ రోజు థర్మల్ పవర్ ప్లాంటుకు మనకు ఎంవికి 90 ఎకరాలు అవసరం ఉంటుంది . ఆ లెక్క ప్రకారంగా 1188 ఎకరాలు వారికి ఎలాట్ చేయాల్సి ఉంటే 12 వందల ఎకరాలు వారు అడిగారు .

MR. SPEAKER : Now you want to register your protest on that?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, మీరే చూస్తున్నారు . ఈ హౌస్‌లో రెండువిధాలుగా జవాబు చెబుతున్నారు . ఒకవైపు ప్రపోజల్ లేదని అంటారు . రెండవవైపు ఎపి ఐ ఐ సి 12 వందల ఎకరాలు కేటాయింపు చేయడానికి కాగితాలు స్పీడ్‌గా నడుస్తున్నాయి . పేపర్లో రావడంతో ఆగింది . ఎపి ఐ ఐ సిని ముసుగులోకి తెస్తున్నారు. They are not directly allotting this land to the company. డైరెక్ట్‌గా ఇవ్వకుండా ఎపి ఐ ఐ సి వారు ఎలాట్ చేస్తారు . వారు ఇచ్చే ఏర్పాట్లు చురుకుగా చేస్తునారు . ఏదీ జరగడంలేదంటే ఎట్లా . ఇక్కడ మా దగ్గర కాగితాలు ఉన్నాయి . ఆ విధంగా చర్యలు తీసుకుంటున్నారు . పవర్ ప్లాంటుకు 12 వందల ఎకరాలు ఎలిజిబిలిటీ ఉంది, పవర్‌ప్లాంటు పెట్టుకోడానికి అవకాశం ఉందని మీరు భావించితే గ్లోబల్ టెండర్లు పిలవవచ్చు కదా ? వీరు ఒక్కరే ఉన్నారా ? మంత్రిగారు మరి ఎవరి పేరు తీయవద్దని చెబుతున్నారు . మాకు పర్టిక్యులర్ ప్రాజెక్టు మంత్రిగారికి సంబంధించిందని మాకున్న సమాచారం . మంత్రిగారిదా కాదా అనేది మీరు చెప్పండి, చెప్పకపోతే మాకు ఫరవా లేదు . ఈ రోజు ఉన్న పరిస్థితిలో ఎలాంటి కాంపిటీటర్స్ లేకుండా దొడ్డిదారిన ఎపి ఐ ఐ సిని పిక్చరులోకి తీసుకుని వచ్చి 12 వందల ఎకరాలు కేటాయింపు చేస్తున్నారు . మీరు ఎన్‌టిపిసిని గానీ, జెన్‌కోను గానీ అడిగారా ? ఎందుకంటే పోర్టుకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ల్యాండ్, రేపు మనకు కావాలంటే దొరకదు . పోర్ట్ రాగానే వెంటనే ఒక వ్యక్తిని పిక్చరులోకి తెచ్చి 12 వందల ఎకరాలు కేటాయించే ప్రయత్నం చేస్తున్నారు . దీనిపై సరైన

సమాధానం ఇవ్వకుండా , ఉన్నదనీ, లేదనీ మాకు సంబంధం లేదనీ రకరకాలుగా ఎపి ఐ ఐ సికి వస్తుంది నాకు ఎందుకు వేశారనీ ఈ విధంగా తప్పుడు సమాచారం, కన్ఫ్యూజ్ చేసేవిధంగా మంత్రిగారు సమాచారం ఇస్తున్నందుకు మా తీవ్రమైన నిరసన తెలియజేస్తున్నాను .

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, వారికి అర్థం అయేవరకు తమరి అనుమతితో పదిసార్లయినా చెబుతాను . ఎనర్జీ డిపార్ట్‌మెంట్ గవర్నమెంట్ పాలసీ ప్రకారం ఎవరన్నా ప్లాంటు పెట్టుకోవచ్చు . కానీ మన కాంగ్రెస్ ప్రభుత్వం 2004 లో వచ్చిన తరువాత ఈ పాలసీ 2003 లో వచ్చింది . దీనిపై గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నీ జెన్‌కో ద్వారా చేద్దాము, థర్మల్‌గానీ,
ఉ.9.30

ఈ రోజు థర్మల్ విద్యుత్‌కు సంబంధించి, భూపాలపల్లిలో 500 మెగావాట్లు యూనిట్ వుండగా ఎక్స్‌టెన్షన్ 5000 మెగావాట్లు తీసుకుంటున్నాము. విటిపిఎస్‌లో 1000 మెగావాట్లు, కెటిపిఎస్‌లో 1000 మెగావాట్లు ముద్దనూరులో 420 మెగావాట్లు తీసుకున్నాము. ఈ 4 సంవత్సరాలలో ఈ ప్రాజక్టులు వచ్చాయి. భవిష్యత్తులో ఇంకా రాబోతున్నాయి. అవన్ని జెన్‌కో ద్వారానే తీసుకున్నాము. గత ప్రభుత్వంలో 1000 మెగావాట్లు ప్రాజక్ట్ హిందూజా కంపెనీ వారికి ఇవ్వడం జరిగింది. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత ఒక్కటి కూడా ఇవ్వలేదు.

దేవేందర్ గౌడ్ గారు డైరక్ట్‌గా అడిగారు ఎంత కావాలని. 1 మెగావాట్‌కు 90 ఎకరాలు కావాలి. 1320 మెగావాట్లుకు 1180 ఎకరాలు కావాలని మాకు సమాచారం వచ్చింది. మా పాలసీ ప్రకారంగా ఎవరైనా పెట ట్టుకోవచ్చు. గవర్నమెంటుకు వస్తూ వుంటే పిపిఎల అవసరం వుంటుంది, మర్చెంట్ ప్లాంట్‌కు అవసరం లేదు. మాకు ఎపిఐఐసి ద్వారా ప్రపోజల్స్ వచ్చాయి. మేము ప్రాజక్టు పెడతాము, మాకు 1200 ఎకరాలు కావాలని అడిగారు. అది ఎగ్జామినేషన్‌లో వుంది, ఇంకా ఏదీ ఫైనల్ కాలేదు.

## పుత్తూరు పసరపాలక సంఘం వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు

ప్రశ్న నెం . 256 (9245)

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా :

(అ) 4 మీటర్ల వెడల్పు, 3.66 మీటర్ల ఎత్తుతోను, 25 గ్రేడియంటులలో ఒకదాన్ని పుత్తూరు మునిసిపాలిటీలో ఎల్‌సి నెం .57 వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సదరన్ రైల్వేలు అంగీకరించిన విషయం వాస్తవమేనా ? సదరన్ రైల్వే టెండర్లను పిలిచి, పనిని ప్రారంభించిందా ?

(ఆ) అయితే, రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణం ఏ దశలో వున్నది ?

(ఇ) ఎత్తు 3.66 మీటర్ల నుండి 2.70 మీటర్లకు, 25 గ్రేడియంటులో ఒకదానికి బదులు 15 గ్రేడియంట్ ఒకటిగా తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం కూడా వాస్తవమేనా ?

(ఈ ) అయితే, దానికి గల కారణాలేమిటి, ప్రస్తుతం నిర్మాణం ఏ దశలో వున్నది ?

**రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి ( శ్రీ టి. జీవన్‌రెడ్డి ):**

(అ) రు.160.00 లక్షల అంచనా వ్యయంతో పుత్తూరు మునిసిపాలిటీలో ఎల్‌సి 57కు బదులుగా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలక మంజూరును ఇచ్చిన విషయం వాస్తవమే. సదరన్ రైల్వేలు 4 మీటర్ల వెడల్పు, 3.66 మీటర్ల ఎత్తుతో వెంట్ భాగానికి టెండర్లను పిలిచింది. అప్రోచ్ రోడ్లకు సంబంధించి టెండర్లను పిలిచి అప్రోచ్ రోడ్ గ్రేడియంటుకు సంబంధించి స్థానిక ప్రజల నుండి కొన్ని విజ్ఞాపనలు అందినందువల్ల వాటిని వాయిదా వేయడమయింది.

(ఆ) వెంట్ భాగానికి లెవెలింగ్ కోర్సు శ్లాబులు, డక్ట్‌ల ఫ్రీ కాస్టింగ్ పనులు పూర్తయ్యాయి.

(ఇ, ఈ)వెంట్ ఎత్తును తగ్గించేందుకోసం విజ్ఞాపనలు అందినందువల్ల సదరన్ రైల్వే అధికారులతో ప్రతిపాదనల విషయాన్ని ప్రభుత్వం సంప్రదిస్తున్నది. ఎత్తును తగ్గించేందుకు చేసిన సదరు ప్రతిపాదన సాధ్యం కాదని కనుగొనడమయింది. అయితే, వెంట్ వాస్తవ కొలతల ప్రకారం పని కొనసాగుతున్నది. అప్రోచ్ రోడ్లకు సంబంధించి, గ్రేడియంట్ ప్రతిపాదన పరిశీలనలో వున్నది.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని సప్లిమెంటరీ అడుగుతున్నాను. రైల్వే అండర్ బ్రిడ్జ్‌ను జిఓ ఎంఎస్ నెం 85 ద్వారా 22-1-07 నాడు శాంక్షన్ చేసారు. ఈ రోడ్డు శాంక్షన్ అయిన తరువాత, 6-4-2007 నాడు 4 మీటర్ల వెడల్పు, 3.66 మీటర్ల ఎత్తుతో జిఎడికు ఆర్ అండ్ బి వారు జనరల్ అగ్రిమెంట్‌ను పంపించారు. 22-3-2007లో డిఆర్ఎం పంపించిన మాట వాస్తవమేనా ? 7-4-2007 నాడు స్టేట్ గవర్నమెంట్ షేర్ రు.48.16 లక్షలు చెల్లించిన మాట వాస్తమేనా ? ఇది ఎవరివల్ల ఎందుకు ఆపవలసి వచ్చింది ? దాదాపుగా 1 సంవత్సరం 2 మాసాలు అవుతోంది. రైల్వే వారు ఇప్పటికి 3 లెటర్లు వ్రాసారు. డిఆర్ఎం ప్రిన్సిపాల్ సెక్రటరీకి 3 లెటర్లు వ్రాసారు.

మా పని అయిపోయింది, మీరు వ్రాసినట్లుగా ఎత్తు తగ్గించడానికి వీలు పడదని ప్రిన్సిపాల్ సెక్రటరీ గారికి డిఆర్ఎం గారు లెటర్ వ్రాస్తే, జిఎం గారు చీఫ్ సెక్రటరీ గారికి కూడా ఒక లెటర్ వ్రాసారు. లెటర్ వ్రాసినప్పటికీ కూడా ఆ పని ఆగిపోయింది. ఆ పని ఆగిపోవడానికి కారకులు ఎవరు ? ఎందుకు ఆపారు ? 25000 మంది ప్రజలకు, దాదాపు 7 గ్రామాలకు, 10 వార్డులకు సంబంధించిన విషయం. దానిని ఇంకా ఎందుకు డిలే చేస్తున్నారు ? ఇందులో ఎవరి అదృశ్య హస్తం వుందో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎత్తు తగ్గించాలని పుత్తూరు పట్టణం నుంచి కొన్ని విజ్ఞప్తులు రావడంతో సదర్న్ రైల్వే వారిని ఎత్తు తగ్గించడానికి అవకాశం వున్నదేమో పరిశీలన చేయమని విజ్ఞప్తి చేసిన మాట వాస్తవం . అయితే సదర్న్ రైల్వే వారు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకుని పనులు ప్రారంభిస్తున్న పరిస్థితులలో ఎత్తు తగ్గించడం సాధ్యం కాదని మనవి చేయడంతో స్టేట్ గవర్నమెంట్ కూడా సేమ్ హైట్ ప్రతిపాదనతో వంతెన నిర్మాణానికి ముందుకు వెళ్లడం జరిగింది. ఈ రోజు మీరు చెప్పినట్లుగా 4 మీటర్ల వెడల్పు, 3.66 మీటర్ల ఎత్తుకు అనుగుణంగా నిర్మాణపు పనులు కొనసాగుతున్నవి. కాబట్టి గౌరవ సభ్యులు ఏ విధమైన ఆందోళనా చెందవలసిన అవసరం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణను నాయుడు ః అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారికి 13-10-2006 నాడు లెటర్ ఇచ్చాను. దానిని ముఖ్యమంత్రి గారు ఎండార్స్ చేసి అవసరమైన ఎస్టిమేట్స్ వేసి పంపించమని అన్నారు. పంపించిన తరువాత ముఖ్యమంత్రి గారి ఆమోదంతోనే రోడ్ అండర్ బ్రిడ్జ్ శాంక్షన్ అయింది. జిఒ ఎంఎస్ నెం 85, తేదీ 22-1-2006. ఇది పుత్తురు పట్టణంలోని 3, 4, 5, 6, 7, 8, 9 వార్డులకు సంబంధించింది. అంటే సగం పుత్తూరు పట్టణం డివైడ్ అవుతోంది. 4 రైల్వే క్రాసింగ్స్ వున్నాయి. అది పుత్తూరు పట్టణం నుంచి నారాయణవనం మండల హెడ్‌క్వార్టర్స్ వరకూ వున్న రోడ్డు ఇది. సిమెంట్ రోడ్డు వేసారు. 17-6-2007లో కలెక్టర్ ఆనాడు సర్పంచ్‌కు లెటర్ వ్రాసారు. అయితే ప్లాట్‌ఫామ్ ఎక్స్‌టెండ్ అవుతుందనే ఉద్దేశ్యంతో క్లోజ్ చేసారు కాని దానికి ఆల్‌టర్నేటివ్ పెట్టించలేదు. అప్పుడు నేను రైల్ రోకో చేసి, వారిని ఒప్పించడం జరిగింది. మంత్రి చెంగారెడ్డి గారికి ఇది తెలుసు. మంత్రి చెంగారెడ్డి గారి ఇల్లు వుంది కాబట్టి, ఆయన లబ్ది పొందుతున్నారు కాబట్టి, ఆయనకు ఫేవర్ చేయాలనే ఉద్దేశ్యంతో చేసారు తపర్వ మరొకటి కాదు. దాని గురించి చెప్పండి మీరు. ఇల్లు పడగొట్టకుండా రోడ్లు వస్తాయా ?

( అంతరాయం )

శ్రీ టి. జీవన్ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆలోచనలకు అనుగుణంగా వెంట్ పోర్షన్ నిర్మాణానికి సంబంధించి లెవెలింగ్ కోర్సు నిర్మాణం చేపట్టడం జరిగింది. ప్రీ కాస్టింగ్ పనులు పూర్తయ్యాయి. గౌరవ సభ్యులు ఏదైతే సూచన చేస్తున్నారో, ఆ హైట్ అండ్ వెడ్త్ ప్రకారంగా, అంటే 4 మీటర్ల వెడల్పు, 3.66 మీటర్ల ఎత్తుతో పనులు కొనసాగుతున్నాయి. వాస్తవానికి స్థానికంగా కొన్ని విజ్ఞప్తులు రావడంతో హైట్ తగ్గించడానికి అవకాశం వుందేమో పరిశీలించమని సదర్న్ రైల్వే వారికి విజ్ఞప్తులను చేయడం జరిగింది. అయితే వారు ఆ విధంగా హైట్ పెంచడం సాధ్యం కాదని, సేమ్ హైట్‌తో నిర్మాణం చేయడం సమంజసంగా వుంటుందని విజ్ఞప్తి చేయడంతో వెంట్ నిర్మాణం అదే హైట్‌తో కొనసాగించడం జరుగుతున్నది. గౌరవ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూడా జరుగుతుంది.

## హన్మకొండ మండలం ఆరేపల్లిలో రక్షిత త్రాగునీటి సరఫరా

ప్రశ్న నెం.257 (9397-ఎక్స్)

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ) - గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) సదరు పథకాన్ని రెండు సంవత్సరాల క్రితమే మంజూరు చేసి, ఆరు కోట్ల రూపాయలను కేటాయించి ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేసినప్పటికీ రెవిన్యూ, గ్రామీణ నీటి సరఫరా అధికారుల నిర్లక్ష్య వైఖరి మూలంగా హన్మకొండ మండలంలోని ఆరేపల్లి - పైడిపల్లి త్రాగునీటి పథకానికి చెందిన పనులను ఇంకా ప్రారంభించని విషయం వాస్తవమేనా ?

(ఆ) అవసరం కాగల భూమిలో 10 శాతం భూమి ప్రైవేటు వ్యక్తుల నుండి సేకరించవలసి వుండగా, అవసరమైన మిగతా భూమి ప్రభుత్వానికి చెందినదనే విషయం వాస్తవమేనా ?

(ఇ) అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రైవేటు భూమి యజమానులు కోర్టును ఆశ్రయించి, స్టే ఉత్తర్వులను పొందిన విషయం, కేసు కోర్టులలో పెండింగులో వున్న విషయం కూడా వాస్తవమేనా ?

(ఈ) అయితే ప్రభుత్వ భూమిలో మెయిన్ స్ట్రక్చర్ నిర్మాణంలో జాప్యానికి గల కారణాలేమిటి ?

(ఉ) బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి ?

గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రి ( శ్రీ పి.వెంకటేశ్వర రావు ):

(అ) లేదండీ

(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఉ9.40

మిస్టర్ స్పీకర్: వారు చెప్పారు. వారు మిమ్ములను ఇనాగ్యురేషన్‌కి పిలుస్తామన్నారు. జిల్లా మంత్రిగా వారు వెళతారు. శాసనసభ్యులుగా మీరూ వెళ్లండి.

శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి: అధ్యక్షా, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. మంత్రిగారి మీద నాకు అపారమైన గౌరవం ఉంది. కానీ వారిని అధికారులు తప్పుదోవ పట్టించారు. బాధ పడుతున్నాను. సమాధానంలో లేదు అన్నారు. లేదంటే ఏది లేదు? మంజూరు అయింది అబద్ధమా? ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేసింది అబద్ధమా? పనులు మొదలు పెట్టింది అబద్ధమా? లేదని జవాబులో అంటే ఏది లేదు. అన్నీ లేదా? అందులో కొంత భూమి ప్రైవేట్‌ది ఉంది. ఎక్కువ భూమి ప్రభుత్వానికి ఉందని అడిగాను. ఏదీ కూడా లేదన్నారు. ఎంత ప్రభుత్వానిది, ఎంత ప్రైవేట్‌ది పోయినట్లు? ఒకతను తాగి భార్యను దెబ్బలు కొడితే, ఆమె తల్లి గారింటికి వెళితే, ఆమె తల్లి గారింటికి సంక్రాంతి పండుగకి వెళ్లిందని చెప్పాడట. తాగింది అబద్ధమా అంటే, అవును, కాదుఅని అంటే ఎలా చెబుతారు? లేదు, లేదుఅని సమాధానంలో చెప్పడం కరెక్ట్ కాదు. ప్రారంభోత్సవం జరిగిన రెండు సంవత్సరాలు పనులు ప్రారంభం కాలేదు. రెవెన్యూ అధికారులు ఇంతవరకూ ఆర్‌డబ్లుఎస్., వారికి ఆ భూములు అప్పచెప్పలేదు. డిఎన్‌డిఓ, పబ్లిష్ అయిన తరువాత కూడా నేను చాలా సార్లు ఇంతకుముందున్న కలెక్టర్‌గారిని ఇప్పుడున్న జాయింట్ కలెక్టర్‌గారిని రిక్వెస్ట్ చేశాను. స్పెషల్ కాజ్ క్రింద త్వరగా చేయమంటున్నాను. ఇంతవరకూ హ్యాండోవర్ చేయలేదు. వారు ఇచ్చిన సమాధానం అసంతృప్తిగా ఉంది. మంత్రిగారిని దయచేసి కోరేదేమంటే, వారి అధికారులు వారిని తప్పుదోవ పట్టించారని అనుకుంటున్నాను. వారిని ఇబ్బంది పెట్టడం ఉద్దేశ్యం కాదు. పని త్వరగా కావాలని నా ఆవేదన. ఈ పథకాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ఎప్పటి నుండి చేస్తారో చెప్పమనండి. కనీసం నేను ఎంఎల్‌ఏగా ఉన్న ఈ సమయంలో అయినా 11 గ్రామాలకు త్రాగునీరు ఇస్తారా అందుకు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధికారుల నిర్లక్ష్యం కాదు. అసలు ఈ ప్రాజెక్ట్ 2 సంవత్సరాల క్రితమే మొదలు పెట్టిన మాట వాస్తవం. 14.2.06న రు.6 కోట్లకు ఉత్తర్వు విడుదల చేయడం జరిగింది. దానికి సంబంధించి మొదట టెండర్స్ కాల్‌ఫర్ చేయిస్తే, రెండు సార్లు కాంట్రాక్టర్స్ ఎవరూ రాకపోవడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ ప్రారంభం కాలేదు. దాని తరువాత ఎంఎల్‌ఏగారి చొరవతో వేరే కాంట్రాక్టర్‌ని పెట్టిన తరువాత 12.9.06న రెండవసారి రివైజ్డ్ ఎస్టిమేట్ ప్రకారంగా మార్పు చేయడం, తరువాత వారు తీసుకువచ్చిన కాంట్రాక్టర్ టెండర్ వేసిన తరువాత అప్రూవ్ చేయడం జరిగింది. ఆ కాంట్రాక్టర్ కూడా

ఫిబ్రవరి 2007న అగ్రిమెంట్ ఎస్.ఇ.తో చేశారు. ఈ మధ్యలో హైకోర్ట్ నుండి ఇంటరీమ్ డైరెక్షన్ రావడంతో ప్రాజెక్ట్ ఆగింది. అక్కడున్న గ్రామస్థులు పూర్తిగా అడ్డుకోవడం, గౌరవసభ్యులు చెప్పినట్లు 35 ఎకరాలు, అయితే దీనిలో వాస్తవంగా 11.8 ఎకరాలు మాత్రమే ప్రభుత్వ భూమి, మిగతా 23.2 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తుల నుండి అక్విజిషన్ చేసుకోవలసిన భూమి ఉంది. అక్విజిషన్ నోటీస్ ఇచ్చిన తరువాత హైకోర్ట్ ఇంటరీమ్ డైరెక్షన్ రావడంతో పూర్తిగా ఆగిపోయింది. తిరిగి హైకోర్ట్ నుండి ప్రభుత్వం పనులు మొదలు పెట్టాలని ఆర్డర్స్ వచ్చిన తరువాత 12.11.07న డిఎన్ పబ్లిష్ చేశారు. డిఎన్ పబ్లిష్ చేసిన తరువాత ఎవాల్యుయేషన్ ప్రాసెస్‌లో ఉంది. ఇంకొక నెల రోజుల లోపల ఈ భూమిని అధికారులకు అప్పచెబుతారని ఆశిస్తున్నాము. ఈ లోపల ప్రభుత్వ భూములలో పనులు మొదలు పెట్టాలని కోరుతున్నారు. ఒక నెల రోజుల నుండి పనులు మొదలు పెట్టారు. ట్రెంచ్ పని సాగుతోంది. ఈ లోపల రెవెన్యూ అధికారులు భూమి ఆంధ్రప్రదేశ్ అధికారులకు అప్పచెబితే ఈ సంవత్సరం ఆఖరు తేదీలో ఆ స్కీమ్ పూర్తి అవ్వడానికి అవకాశం ఉందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## విశాఖపట్నంలో పారిశ్రామిక కాలుష్యం

ప్రశ్న నెం: 9356(258)

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి, (పెందుర్తి) - గౌన అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) భారీ, చిన్న తరహా పరిశ్రమలు విశాఖ నగరం, ఆ నగరం చుట్టు ప్రక్కల ప్రాంతాలకు ఎక్కువగా కాలుష్యం కలిగిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**అటవీ, పర్యావరణ శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి(శ్రీ శత్రుచర్ల విజయరామరాజు):**

అ) లేదండి

ఆ) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విశాఖపట్నం, ఆ చుట్టు ప్రక్కల ఉన్న పపరిశ్రమలను క్రమబద్ధంగా పర్యవేక్షిస్తూ, కాలుష్య నియంత్రణా వ్యవస్థల సమర్థవంతమైన నిర్వహణకు పరిస్థితిని మరింత మెరుగుపరచడం కోసం ప్రస్తుతం ఉన్న కాలుష్య నియంత్రణ వ్యవస్థల స్థాయిని పెంచవలసిందిగా ఎప్పటికప్పుడు ఆదేశాలను జారీ చేస్తున్నది. సల్ఫర్-డై-ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి వాయు స్వభావం కలిగిన కలుషితాలు విశాఖపట్టణంలో వ్యాపించియున్న జాతీయ వాయు నాణ్యతా ప్రమాణాల మేరకు ఉన్నాయి.

శ్రీ టి. గురుమూర్తిరెడ్డి: అధ్యక్షా, విశాఖపట్టణంలో ఎన్‌టిపిసి అనే ప్రాజెక్ట్ ఉంది. ఆ ప్రాజెక్ట్ మొన్ననే గౌరవ సుషీల్ కుమార్ షిండేగారు, రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారి చేతుల మీద రు.5,000 కోట్లతో ఎక్స్‌పాన్షన్ ప్రాజెక్ట్‌ని ప్రారంభించడం జరిగింది. ఆ సభలో మా జిల్లా మంత్రి కొణతల రామకృష్ణగారు ఉన్నారు. అక్కడ ఉన్న ఎన్‌టిపిసికి సంబంధించిన కొన్ని గ్రామాలు పూర్తిగా యాష్‌తో ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. ఆ ప్రక్కన ఈ యాష్ గాలికి ఎగరడం వల్ల చాలా మంది పిల్లలకి, పెద్దలకు చర్మం ఊడిపోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడున్న గ్రామాలు దేవాడ, పాలవలస, మరణదాసరపేట, పిట్టవారిపాలెం మొదలైన గ్రామాలకు సంబంధించి పూర్తిగా యాష్ గాలికి ఎగరడం వల్ల ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ఎన్‌టిపిసి, జనరల్ మేనేజర్‌ని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు సదరు గ్రామాలను తరలించమని చెప్పారు. అయితే నేటివరకూ

సదరు చర్యలు తీసుకోలేదు. వెంటనే సంబంధిత జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. సదరు అధికారుల మీద యాష్ పడడం వల్ల ఒక గంట లోపలే వారి చర్మం మీద దురదలు రావడం జరిగింది. వెంటనే చర్యలు చేపట్టాలని చెప్పడం కూడా జరిగింది. ఆ ప్రక్కన ఉన్న ఇండస్ట్రీస్ కూడా బాగా అభివృద్ధి చెందాయి. ప్రక్కనున్న గ్రామాలు ఇబ్బందులపాలవుతున్నాయి. అక్కడ జింక్ ప్లాంట్ ఉంది. 'మింది' గ్రామం పూర్తిగా వాటర్ పొల్యూషన్‌కి గురైంది. అక్కడ ఉన్న గ్రౌండ్ వాటర్, బోర్స్ నుండి నీరు తీస్తూ ఉంటే నీరంతా కలుషితమవుతోంది. దాని మీద చర్యలు చేపట్టాలని తమ ద్వారా కోరుతున్నాను. అక్కడ విశాఖ డెయిరీ కూడా ఉంది. చుట్టు ప్రక్కల గ్రామాలు పూర్తిగా వాటర్ పొల్యుషన్‌కి గురయ్యాయి. అక్కిరెడ్డిపాలెం, నాతాయిపాలెం, తుంగలాం, షీలానగర్ ఈ గ్రామాలకు సంబంధించి గ్రౌండ్ వాటర్ పొల్యూట్ అయింది. అక్కడ పాలు వేడి చేసినా పాలు వెంటనే గంటలోనే విరిగి పోతున్నాయి. అన్నం వండుతూ ఉంటే, మెతుకులు నల్లగా ఉన్న పరిస్థితి ఉంది. దాని మీద అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. ఇది చాలా తీవ్రమైన విషయం. మంత్రిగారు విశాఖ డెయిరీ మీద సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రక్కన ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఎక్స్‌పాన్షన్ ప్లాంట్‌ని రు.12,000 కోట్లది మొన్ననే ముఖ్యమంత్రిగారు, ప్రధానమంత్రిగారు ప్రారంభించారు. చాలా సంతోషం. అక్కడ ప్రక్కనున్న అప్పికొండ గ్రామంలోకి నీరు వదిలే పరిస్థితి వచ్చింది. దాని వల్ల పిల్లలు మునుగుతూ ఉంటే చర్మం కాలుతోంది. వృధా నీరు వదిలితే పైప్‌లైన్ ద్వారా చాలా దూరం వదిలే అవకాశాలు ఉన్నాయి. ప్రాజెక్టులు కొన్ని వేల కోట్ల రూపాయలవి వస్తున్నాయి. ఆ కాలుష్యం నుండి తప్పించుకునే అవకాశం కల్పించాలి. పైప్‌లైన్ నుండి దూర ప్రాంతాలకు వృధా నీటిని వదిలే అవకాశం ఉంది. ఇంతవరకూ అటువంటి చర్యలు చేపట్టలేదు

**ఉ. 9.50**

అధ్యక్షా, నా కాన్స్టిట్యుయన్సీలో చాలా ఇండస్ట్రీస్ వున్నాయి.పక్కనే హేమాద్రి కెమికల్స్, ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ ఇంకా అనేక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కూడా వున్నాయి. వాటికి సంబంధించి సరియైన పొల్యూషన్ తనిఖీలు చేయటం లేదు. అక్కడున్న ఇండస్ట్రీస్ వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి ప్రజలు సురక్షితంగా వుండాలంటే అక్కడి పొల్యూషన్‌ను పైప్‌లైన్స్ ద్వారా దూర ప్రాంతాలకు తరలించాల్సిన అవసరముంది. లేదంటే అలాంటి పరిశ్రమలను ఐడెంటిఫై చేసి వాటిని వేరే చోటికైనా తరలించాలని, తద్వారా ఆ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: అధ్యక్షా, వారు చెప్పినట్లు యాష్ వెదజల్లకుండా చేసేదైతే మేం చేస్తాము. కాని ఆ గ్రామాలను తరలించటమంటే అది మా చేతుల్లో లేదు. మా డిపార్ట్‌మెంటుకు సంబంధించి I got detailed information. అక్కడ పది పదకొండు భారీ పరిశ్రమలున్నాయి. ఉదాహరణకు అక్కడున్న జింక్ ఫ్యాక్టరీ వాళ్లు మేమిచ్చిన సూచనల ప్రకారం లెడ్ ప్రొడక్షన్ ఆపేశారు. సల్ఫర్ డయాక్సైడ్ విడుదలను నియంత్రించారు. హెచ్‌పిసిఎల్ రిఫైనరీ వాళ్లు 1999వ సంవత్సరంలో రు. 126 కోట్ల పెట్టుబడితో ఫ్యాక్టరీ పెట్టటం జరిగింది. వాళ్లు విడుదల చేసే సల్ఫర్ గ్యాస్‌కు సంబంధించిన పొల్యూషన్‌ను తగ్గించటానికి మూడు సల్ఫర్ రికవరీ యూనిట్స్‌ను రు. 80 కోట్లతో పెట్టటం జరిగింది. అలాగేకోరమాండల్ ఫర్టిలైజర్స్‌లోని అమ్మోనియా ప్లాంట్‌లో కంప్లీట్‌గా ప్రొడక్షన్ ఆపుచేశారు. ప్రస్తుతం అక్కడున్న వేడిమిని ఉపయోగించి ప్రీ హీటర్స్‌ను నెలకొల్పి ఎరువుల ప్లాంట్‌లో ఇంధన వాడకాన్ని పూరిగా తగ్గించేశారు. ఇవన్నీ మేం తీసుకుంటున్న చర్యలు. కంప్లీట్‌గా మూసేయాలంటే కూడా మూసేయటానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ జి.గురుమూర్తి రెడ్డిః అధ్యక్షా, నేను ఎన్‌టిపిసిని మూయమని చెప్పలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ ప్రాంతంలోని పాలవలస, దేవాడ, పిట్టలవానిపాలెం గ్రామాలను వేరే ప్రాంతాలకు తరలించటానికి చర్యలు తీసుకుంటామని ఆ రోజున అక్కడికక్కడే వేదిక మీద అస్యూరెన్స్ ఇచ్చారు. అట్లాగే అక్కడ కోరమాండల్ ఫర్టిలైజర్స్ మరియు హెచ్‌పిసిఎల్ వంటి పరిశ్రమలు తమ కాలుష్యాన్ని ఓపెన్‌గా అక్కడున్న గ్రామాలలో వదిలేస్తున్నారు. మున్ముందు కూడా జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మస్యూటికల్స్ పరిశ్రమ కూడా విశాఖపట్నంలో రాబోతుంది. ఆ పరిశ్రమ నుండి కూడా భవిష్యత్తులో ఎటువంటి కాలుష్యాలు వెదజల్లకుండా మంత్రి గారు స్వయంగా పరిశీలించి తగు చర్య తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని హృదయపూర్వకంగా కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

సార్, నేను వాటిని మూసివేయమని చెప్పలేదు..........

మిస్టర్ స్పీకర్ః మీరు మూయమని చెప్పలేదు. కాని all the polution apparatus will be taken care.

## సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్యను తగ్గించుట

**ప్రశ్న నెం. 259( 8849)**

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, ఎం ఎ గఫూర్ (కర్నూలు),టి.వీరభద్రం, (ఖమ్మం)సున్నం రాజయ్య (భద్రాచలం),పాటూరు రామయ్య, (నిడుమోలు)జె.రంగారెడ్డి,(మిర్యాలగూడ)కె.లక్ష్మణ మూర్తి,(నాగూరు) ఎం.నరసింహ(ఇబ్రహీంపట్నం), కె.వెంకట నరసయ్య (మధిర) - గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. నాలుగు రకాల సంక్షేమ హాస్టళ్ల స్థానంలో ఏకీకృత హాస్టళ్లను ప్రారంభించడం ద్వారా సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల సంఖ్యను ప్రభుత్వం తగ్గిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఆ వివరాలేమిటి?

ఇ. ఈ చర్య పర్యవసానంగా లక్షకు మించిన విద్యార్థులు హాస్టలు సౌకర్యాలు లేని కారణంగా వారి చదువులకు స్వస్తి చెబుతున్నారన్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ అయితే, రాష్ట్రంలోని బలహీన వర్గాలలో అక్షరాస్యతను పెంచేందుకోసం అడ్మిషన్లు కోరుతున్న ప్రతి అర్హత కలిగిన విద్యార్థికి సంక్షేమ హాస్టళ్లలో అడ్మిషన్లు ఇచ్చేందుకోసం చర్య తీసుకోవడమవుతుందా?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ పి.సుభాష్ చంద్ర బోస్)ః**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. లేదండీ.

ఈ అర్హత వున్న ప్రతి విద్యార్థికి వసతి గృహాలలో అడ్మిషన్లు ఇచ్చుటకు ఆదేశాలు అమలులో వున్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ మొదటి ప్రశ్నకు లేదండీ అన్నారు. రెండవ ప్రశ్నకు ఉత్పన్నం కాదన్నారు. మూడవ ప్రశ్నకు లేదండీ అన్నారు. నాలుగవ ప్రశ్నకు సంబంధించి మాకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని వున్నది. కాని మంత్రి గారు దానికి వేరే సమాధానమిచ్చారు. దాని గురించి నేనేమీ అనను కాని సంబంధిత అధికారులు సభ్యులకు ఇచ్చే లిఖిత పూర్వక సమాధానంలో ఒక రకంగా మంత్రి గారిచ్చే సమాధానంలో ఒక రకంగా ఉండడం న్యాయం కాదని చెప్పకతప్పదు. మీరు కోటి లేదా కోటిన్నర రూపాయల ఖర్చుతో విశాలమైన ప్రదేశంలో అన్ని హంగులతో హాస్టళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఒకవేళ మేము చెప్పిన ఏకీకృత అనే పదానికి మీరు చెప్పిన పదానికి ఏమైనా కొంచెం తేడా వుంటే వుండొచ్చు కాని కాన్సెప్ట్ మాత్రం అదే. అటువంటి ప్రపోజల్ చేశారు. మీరు చేస్తున్నది మంచి ప్రయత్నమే. అయితే అది చేసినప్పుడు అంతకుముందున్న హాస్టళ్లలోని సీట్ల సంఖ్యను తగ్గించొద్దని చెప్పాము. తమరు కొంతటైం ఇస్తె నేను గవర్నమెంటుకు కొన్ని సూచనలు చేస్తాను. మీరు కట్టే హాస్టల్స్‌ను స్కూళ్లకు అటాచ్ చేయకపోతే మీరు ఎంత డబ్బు ఖర్చు చేసినా అది అడవి గాచిన వెన్నెల అవుతుంది. ఇప్పుడున్న పరిస్థితులలో హాస్టళ్లలో వంద మంది బోర్డర్స్ వుంటే వంద మంది హాస్టళ్లలో భోంచేస్తున్నా స్కూళ్లు మాత్రం ఊరవతల వున్నందువల్ల 30, 40 శాతం మంది మాత్రమే స్కూళ్లకు వెళుతున్నారు. మిగతా వారంతా డ్రాపవుట్ అవుతున్నారు. ఎందుకంటే ఆస్కూళ్లు హాస్టల మధ్య తగిన కోఆర్డినేషన్ లేదు కాబట్టి. ఇది మీ దృష్టిలో వుందా? హాస్టళ్ల స్థితిగతులు తెలుసుకోవలసిందిగా తమరు శాసనసభ్యులందరికీ చెప్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఎందుకంటే మాలాంటి వారం అలాంటివి ఎప్పుడూ చేస్తునే వుంటాము కాబట్టి మాకు వాటి పరిస్థితుల గురించి తెలుసు. తమరు చెప్పిన తరువాత అందరు శాసనసభ్యులూ హాస్టళ్ల గురించి తెలుసుకోవడం జరిగింది. నేనదేమంటే ఇప్పుడున్న హాస్టల్ బిల్డింగులతో పాటు ఆయా స్కూళ్లను కూడా అందులోనే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే హాస్టళ్లలో చదువుకునే వారందరూ పేద వారే. హాస్టల్ ఒక చోట, స్కూళ్లు ఎక్కడో ఊరికి దూరంగా మరో చోట వుండడం వల్ల పిల్లలు స్కూళ్లకు వెళ్లలేకపోతున్నారు. దానిపై హెడ్‌మాస్టర్లకు తగిన కంట్రోల్ లేదు కాబట్టి నేనదేమేంటే ప్రభుత్వం పేద పిల్లల కోసం ఎంతో డబ్బు ఖర్చు చేస్తున్నది. అయినా దాని వల్ల వాళ్లకు పూర్తిగా ఉపయోగం కలగడం లేదు కాబట్టి ఆ స్కూళ్ల హెడ్‌మాస్టర్లకు అజమాయిషీ పెట్టండి. ఎందుకంటే **Head Master is a Gazetted** కాబట్టి హెడ్‌మాస్టర్లు హాస్టల్స్‌ను కూడా చూసుకుంటారు. వార్డెన్లు రెండు మూడింటికి ఇన్‌ఛార్జ్‌లుగా వుంటారు కాబట్టి కేవలం వారానికొకసారి మాత్రం పోతారు. అట్లాగేస్కూళ్లకు సంబంధించిన బాధ్యతలు స్కూల్ అసిస్టెంట్లకు ఇవ్వండి.

ఉ.10.00

హాస్టల్స్ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎటువైపు నుంచి చూసైనా సరే చాలా అధ్వాన్నంగా వుంటున్నాయి. విద్యా వాలంటీర్స్‌ను పెడుతున్నారు, హాస్టల్ వార్డెన్ తనకు ఇష్టమైన వాళ్లను విద్యా వాలంటీర్స్‌గా పెడుతున్నాడు, వాళ్లున్న సంగతి అసలు పాఠశాలకే తెలియదు. కాబట్టి విద్యా వాలంటీర్లను నియమించే విషయాన్ని పాఠశాలకు అప్పజెప్పండి, స్కూల్ ద్వారా హాస్టల్ విద్యార్థులను చూసే బాధ్యతను తీసుకోండి, కనీస న్యాయమైనా జరుగుతుంది. అర్హత గల విద్యార్థులు ఎక్కువగా వున్న చోట వారికి హాస్టల్ ఎకామొడేషన్ ఇవ్వడం లేదు. దాంతో సగటు మనుష్యుల పిల్లలందరికీ తగిన విధంగా లాభం చేకూరడం లేదు. అందుకోసం తగిన చర్యలు తీసుకొంటారా? ఈ మధ్య కాలంలో రెసిడెన్షియల్ స్కూల్స్‌ను అప్పజెప్పేశారు, ఆవిధంగా చేసి మంచి పని చేశారు. దీని మీద ఏమీ చేయకపోతే ఇది అడవి కాచిన వెన్నెల అవుతుంది. అన్ని రకాలుగా నిరుపయోగంగా ఉంటుంది, డబ్బు ఖర్చు అవుతుంది గానీ పేద పిల్లలకు ఉపయోగం కలగడం లేదు. నేను ఇచ్చిన లేఖ విష

యంలో గానీ, నేను ఇచ్చిన సూచనలుగానీ పట్టించుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా లేదా? ముఖ్య మంత్రిగారి దగ్గరకు పోయి అన్ని విషయాలు చెప్పాను, ఈ మధ్యకాలంలో పాపం ఆయన చాలా బిజీగా వుండి పట్టించుకున్నట్లు లేరు. మంత్రిగారికి చెప్పాను, అదేమైనా జరుగుతుందా లేదా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ : అధ్యక్షా, అర్హత గల వారందరికీ హాస్టల్స్‌లో అడ్మిషన్స్ ఇవ్వడం లేదనేది వాస్తవం కాదు. శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ కంటే ప్రతి సంవత్సరమూ విద్యార్థుల సంఖ్య ఎక్కువే ఉంటోందే తప్ప ఎక్కడ కూడా తక్కువగా వున్న సందర్భాలే లేవు. Integrated Hostels యొక్క మెయిన్ కాన్‌సెప్ట్ ఏమంటే – to provide more amenities and facilities and also to develop integrity among the students , అది దీని ప్రధానమైన కాన్‌సెప్ట్ . ఈ ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ నిర్మాణంలో కూడా గౌరవ సభ్యులు ఒక మంచి సూచన చేశారు. స్కూల్స్‌కు వెళ్లని విద్యార్థుల విషయంలో పర్యవేక్షణ వుంటోందా లేదా అని అడిగారు. పర్యవే క్షణ అన్నది ఉంటోంది, కేవలం అటెండెన్స్ తీసుకోవడమే గాకుండా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫ్రీక్వెంటుగా ఆ స్కూల్స్‌ను విజిట్ చేసి ప్రాపర్‌గా వాళ్లు అటెండ్ అవుతున్నారా లేదా అని వెరిఫై చేయడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రతి చోటా స్కూల్స్ కు ఎటాచ్డ్‌గా హాస్టల్స్ ఏర్పాటు చేయాలంటే సైట్స్ దొరకడం కష్టమవుతోంది. స్థలం లభ్యంగా వున్న చోట్ల హాస్టల్ ను ఆ స్కూల్‌కు ఎటాచ్ చేస్తున్నాం . ఆవిధంగా అవకాశం లేని చోట్ల స్కూల్‌కు వీలైనంత దగ్గరలో సైట్‌ను ఐడెంటిఫై చేసి హాస్టల్ నిర్మాణం చేపడుతున్నాం . హాస్టల్స్‌లో విద్యా ర్థుల సంఖ్య పెరుగుతోందే తప్ప ఎక్కడా తగ్గడం లేదు. అర్హత గల ప్రతి విద్యార్థికి హాస్టల్‌లో ప్రవేశం కల్పి స్తున్నాం, deny చేసిన సందర్భమే లేదు ఎక్కడైనా కూడా . ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌లో ఒక్కొక్క దాంట్లో నాలుగు వందల మంది విద్యార్థులకు అడ్మిషన్స్ ఇవ్వడం జరిగింది. ఒక మూడు, నాలుగు హాస్టల్స్‌ను లిఫ్ట్ చేసి ఒక ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను నిర్మిస్తున్నాం . విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని, వారిలో విద్యా తృష్ణ పెంచాలని ఈవిధంగా చేపట్టడం జరిగింది. ఎక్కడైనా విద్యావాలంటీర్స్‌గా ఆ స్కూల్ టీచర్స్ ముందుకు వస్తే మాకెటువంటి అభ్యంతరం లేదు. అటువంటి అవకాశం లేనపుడు అర్హత గలిగిన ప్రైవేటు ఉపాధ్యాయులను విద్యా వాలంటీర్స్‌గా నియమిస్తున్నాం . హాస్టల్స్‌లో ఉండే విద్యార్థుల పాస్ పర్సంటేజీ చాలా సంతృప్తికరంగా ఉంటోంది. అందుచేత గౌరవ సభ్యులు ఆందోళన చెందినట్లుగా పరిస్థితి లేదు. విద్యార్థుల సంఖ్యను తగ్గిస్తున్నారని గానీ , వారి విద్యాభివృద్ధికి తక్కువ ఖర్చు చేస్తున్నారని గానీ అటువంటి అభిప్రాయం వారికి ఉండ నక్కర్లేదు. వారి విద్యాభివృద్ధిని పెంపొందించడంలో మీరు ఏవిధమైన ఆలోచన చేస్తున్నారో, మీకు ఏవిధమైన ఆతృత ఉందో, మేము కూడా అదే దిశలో ఆలోచిస్తూ అన్ని విషయాలను పర్యవేక్షిస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : Anything more.

SRI NOMULA NARASIMHAIAH : Anything more కాదు, చాలానే వుంది. మంత్రిగారు చాలా సౌమ్యంగా సమాధానం చెప్పారు, నేను కాదనను. ఈవిధంగా సౌమ్యంగా సమాధానం చెప్పడంతో పట్టించుకోవడం లేదని నేను అసలు అనను. నేను బాధతో కోరేదేమంటే, అధ్యక్షా, మీరు ఒక మాట మినిష్టర్ గారికి డైరెక్ట్ చేయండి, ఏ డేటైనా పెట్టండి, నకిరేకల్ హెడ్‌క్వార్టర్స్ హాస్టల్‌కు పోదాం, అక్కడ వున్న బోర్డర్స్ స్ట్రెంగ్త్ ఎంత, పాఠశాలకు వస్తున్నది ఎంతమందో చూద్దాం . ఎక్కడో ఇంటీరియర్ ప్లేస్‌కు వద్దు . ఇక గౌరారం పోతే మీకు మాకు అన్ని రకాలుగా బోడిగుండు చేసినట్లవుతుంది. నేను ప్రాక్టికల్ చూసి వచ్చి చెబుతున్నానండీ .

హాస్టల్స్‌కు పోతే, అసలు అక్కడ అధికారులు ఉంటేనా? 30 శాతం లేరు సార్. బియ్యం తదితరమ్మైనవి ఇచ్చి పోయేవాడయ్యాడు వాడు. విద్యావాలంటీర్లకు స్కూల్‌తో సంబంధం లేకుండా పోయింది. మీరేమో సోషల్ వెల్ఫేర్ క్రింద వస్తారు, వాడేమో పంచాయతీరాజ్ డిపార్టుమెంటు క్రింద వస్తున్నాడు, స్కూల్‌తో సంబంధం లేకుండా పోయింది. అధ్యక్షా, మనం శాసనసభలో మాట్లాడుతున్నాం, చట్ట సవరణలు చేసే చోట మాట్లాడు తున్నాం, మనం విశాల దృక్పథంతో ఆలోచించాలని చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి విషయ మంతా చెప్పాను. మీదగ్గర విషయమంతా చెప్పాను, మీ అధికారులను పిలిచి మాట్లాడండి, దీంట్లో వాస్తవాలు వున్నాయో లేదో తెలుస్తుంది. వందమంది బోర్డర్స్ వుంటే అందులో 20 మంది పిల్లలు పాఠశాలలకు పోతలేరు సార్. వాళ్లు లేకుండానే అంతా సవ్యంగా వుందని చెప్పడం, నిధులు దుర్వినియోగం చేయడమంటే అంతకంటె అన్యాయం వుందా సార్?

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ : సార్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ తరచుగా పాఠశాలలకు పోయి, వీళ్లు ప్రాప ర్‌గా వెళుతున్నారా లేదా అని ఎగ్జామిన్ చేస్తున్నారు, వెరిఫికేషన్ చేయడం జరుగుతోంది. ఎక్కడైనా అటువంటి వారుంటే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం, ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదు.

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులు చెప్పారు కాబట్టి మినిస్టర్‌గారూ, You can give instructions to the Officers once again.

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ : ఇంకా ఫ్రీక్వెంట్‌గా పదిహేను రోజులకొకసారి వెరిఫై చేయమని చెబుతాను సార్.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, హాస్టల్స్‌ను స్కూల్స్‌కు ఎటాచ్ చేసి కోఆర్డినేట్ చేసుకుంటే తప్ప ఇది పరిష్కారం కాదు. హాస్టల్స్‌కు సంబంధించి సవ్యంగా ఎవ్వరూ లేరు. ఈ రెండింటినీ కోఆర్డినేట్ చేయాలి. అర్బన్‌కు సంబంధించి ల్యాండ్స్ లేవు. హాస్టల్స్ లేని పాఠశాలలుగా చేయండి, లేదా ల్యాండ్ సేకరించి ప్రభుత్వ భూములను పెద్దలకు ఇస్తున్నట్లుగా చేయండి. ఫ్లోర్ లీడర్స్ అందిరితో రేపు గానీ ఎల్లుండి గానీ ఒక మీటింగు పెట్టండి, ఆఫీసర్లను పిలవమనండి, వాస్తవాలు ఏమిటో తెలుస్తాయి. ఆవిధంగా చేయడం చాలా మంచిది. వారి కాన్‌సెప్ట్ ఏమిటో అర్థమవుతుంది.

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ : ప్రతి హాస్టల్‌ను స్కూల్‌కు ఎటాచ్ చేయడం సాధ్యం కాదు. హాస్టల్‌కు రెండు ఎకరాల స్థలం కావాలి సార్.

MR. SPEAKER : They want to give some suggestions. So, you will have a meeting with them.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : Definitely Sir, వాళ్లు ఎప్పుడు ఏ సలహాలు ఇచ్చినా స్వీకరిస్తాం . వారి ఉద్దేశ్యం, ప్రభుత్వ ఉద్దేశ్యం ఒక్కటే, వీటిని సక్రమంగా నడపాలన్నదే . దీంట్లో ఏవిధమైన అభ్యంతరం లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మీరు కూడా ఆ మీటింగులో ఉండండి సార్. మీటింగు మీ ఆధ్వర్యంలో జర గాలి.

MR. SPEAKER : Minister is ready to convene a meeting. We will fix up a date for the meeting. Leave it here. వారు మీటింగు పెడతామన్నారు, మీరు వెళ్లి సూచనలు, సలహాలు ఇవ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఆ మీటింగు మీ ఆధ్వర్యంలో జరిగితే బాగుంటుందని మా అభి ప్రాయం .

MR. SPEAKER : The Minister assured that he would call you to the meeting.

## రాజమండ్రి నగరపాలక సంస్థలో త్రాగునీటి సరఫరా

ప్రశ్న నెం.260( 8871)

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు,(రాజమండ్రి) – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషనులో త్రాగునీటి సరఫరాను పెంచే ప్రతిపాదనల వివరాలేమిటి?

ఆ) ఒక ప్రాచీన నగరమైన రాజమండ్రికి సమగ్రమైన త్రాగునీటి సరఫరా వ్యవస్థను కల్పించేందుకు ప్రభుత్వం ఒకసర్వేను నిర్వహించిందనే విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి( శ్రీ కోనేరు రంగరావు) :**

అ) రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ ప్రస్తుత నిబంధనలననుసరించి తగినంత త్రాగునీటిని సరఫరా చేస్తున్నది.

ఆ) అవునండీ

ఇ) త్వరితమైన, మధ్య, దీర్ఘకాలిక అవసరాల కొరకు రాజమండ్రి నగరానికి సమగ్ర నీటి సరఫరా అధ్యయ నాన్ని కన్సల్టెంట్లకు అప్పగించడమైంది. కన్సల్టెంట్లు ఇటీవలే తుది నివేదికను సమర్పించారు. నిబంధ నల ప్రకారం, 2036 వరకు అవసరాన్ని తీర్చడానికి స్థాపిత సామర్థ్యాన్ని 64.5 ఎంఎల్‌డి నుంచి 166.68 ఎంఎల్‌డి వరకు పెంచాలని నివేదికలో తెలియజేశారు.

ఉ.10.10

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు తగినంత నీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రజాపథం సందర్భంగా గోదావరి నదిని చూసి, ముచ్చటపడి 24 గంటలూ నీటిని సరఫరా చేస్తామని 8.5.2005 నాడు చెప్పడం జరిగింది. 24.5.2005 నాడు కౌన్సిల్ కూడా తీర్మానం చెసింది. Pilot Project క్రింద 1,2,3,44 వార్డులను తీసుకోవడం జరిగింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి గారు చెప్పారు. Pilot Project కు కావలసిన అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్, ఫైనాన్షియల్ శాంక్షన్ కూడా వచ్చింది. అవి వచ్చి రెండు సంవత్సరాల పది నెలలు అయ్యింది. ఈరోజు వరకూ 24 గంటల వాటర్‌సప్లై లేదు. గౌరవ మంత్రివర్యులు దీనికి సంబంధించి ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను తయారుచేయడం జరిగిందని చెప్పారు. రెండు

సంవత్సరాల పది నెలలు అయినా ఇప్పటివరకూ దానిని అమలు చెయ్యలేదని చెబుతున్నాను. దీనిని ఎప్పటిలోగా అమలుచేస్తారు? గోదావరి దగ్గర బ్రిటీషర్స్ నిర్మించిన వాటర్‌ట్యాంక్, మోట్లార్లు, డిస్ట్రిబ్యూషన్ లైన్లు పురాతనమయ్యాయి. అవి పాతవి అవడం వల్ల అక్కడి ప్రజలకు కలుషితమైన నీరు వస్తుంది. దీని వల్ల డయేరియా వంటి వ్యాధులు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం వంటి స్కీములకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖామాత్యులు కోట్లాది రూపాయల నిధులను ఇస్తున్నారు. దీనికి సంబంధించిన ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను తెప్పించమని, పురాతనమైన మోటర్లను, డిస్ట్రిబ్యూషన్ లైన్స్‌ను మార్చమని చెప్పినప్పటికీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఆ పనులు చెయ్యడం లేదు. రాజమండ్రిలో ఏ.ఇలు, డి.ఇలు, ఎస్.ఇలు చాలా మంది ఉన్నారు. ముఖ్యమంత్రి గారు కష్టపడి పనిచేస్తూ అన్నింటికీ నిధులు ఇస్తున్నారు. ఈ అర్బన్ ప్రాంతాలకు సంబంధించి నీటిసరఫరాకు సంబంధించి ఒక రెవ్యూ పెట్టి చర్యలు ఏమైనా తీసుకుంటారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. రాజమండ్రి పట్టణంలో కలుషితమైన నీరు వస్తుంది. నీటికి సంబంధించి అక్కడ సరైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈనాడు నూటికి తొంభై శాతం వ్యాధులు కలుషిత నీటి వల్ల వస్తున్నాయి. ఈ కలుషిత నీరు గోదావరి నదిలో కలవకుండా, నీటిని సరఫరా చేసేటప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా టెస్టింగ్ ల్యాబ్స్ పెట్టాలని కోరుతున్నాను. ఈరోజు నూటికి అరవై, డెబ్భై శాతం మంది ప్రజలు కలుషిత నీటి ద్వారా వచ్చే వ్యాధులతో పడుతున్నారు. ముఖ్యమంత్రి గారు గోదావరి నదిని చూసి నిధులు ఇచ్చినా సిబ్బంది అలసత్వం వల్ల ఏ పని జరగడం లేదు. నీటికి సంబంధించి భవిష్యత్తులో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకుంటారని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, రాజమండ్రిలో ప్రస్తుతం నీటిని బాగానే సరఫరా చేస్తున్నారు. టెయిలెండ్‌లో ఉన్నటువంటి వార్డ్స్‌లలో ఓవర్‌హెడ్ ట్యాంక్స్ ద్వారా సప్లై చెయ్యకపోయినా, నాలుగు మున్సిపల్ ట్యాంకర్లతో, నాలుగు ప్రైవేట్ ట్యాంకర్లతో, మొత్తం 8 ట్యాంకర్లతో ఏ విధమైన ఇబ్బందీ లేకుండా నీటిని సప్లై చెయ్యడం జరుగుతుంది. పైలెట్ ప్రాజెక్ట్ క్రింద 17,18 వార్డులలో 55 లక్షల రూపాయలతో అంచనాలను తయారు చేయడం జరిగింది. కానీ, టెండర్స్ కౌన్సిల్ ఆమోదించలేదు. అందువల్ల ఇంకా పనులు ప్రారంభించలేదు. చారిత్రాత్మకమైన ఈ పట్టణానికి దాదాపు 2036 సంవత్సరం వరకూ ఒక అంచనా ప్రకారం నివేదికను తయారుచేయమని కన్సెల్టెంట్స్‌కి ఆదేశాలు ఇచ్చాము. 166 కోట్ల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని అనుకొంటున్నాము. దీనికి సంబంధించి ఒక నివేదికను తయారుచెయ్యాలని కన్సెల్టెంట్స్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కన్సెల్టెంట్స్ కూడా నివేదికను సబ్మిట్ చేశారు. దానిని త్వరలోనే ఆమోదం వస్తుందని, ఏ విధమైన కొరత లేకుండా, మధ్య, దీర్ఘకాలిక ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా మంచి పథకాన్ని రాజమండ్రి పట్టణంలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అది ప్రాసెస్‌లో ఉందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు కౌన్సిల్ తీర్మానాన్ని ఆమోదించలేదని చెబుతున్నారు. 8.5.2005 నాడు ముఖ్యమంత్రి గారు ప్రకటన చేసిన తరువాత డిపార్ట్‌మెంట్ వారు అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్ ఇచ్చారు. 24.5.2005 న కౌన్సిల్ తీర్మానం చెసింది. కౌన్సిల్ తీర్మానం చేసి మూడు సంవత్సరాలు అయినా అధికారులు చ ర్యలు తీసుకోలేదు. ఇక్కడ తీర్మానాలు చేసి అధికారులు అమలుపరచకపోవడం వల్ల మంచి రిజల్ట్స్ రావని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు సాక్షాత్తు ప్రజాపథంలో చెప్పారు. దీనికి సంబంధించిన అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్ కూడా వచ్చింది. కౌన్సిల్ తీర్మానం చేసి

మూడు సంవత్సరాలు అయ్యింది. భవిష్యత్‌లో నీటిని ఏ విధంగా సరఫరా చేస్తారు? వివిధ కన్సల్టెంట్స్ ద్వారా చేసామని చెబుతున్నారు. దీనికి సంబంధించిన ఎంత అమౌంట్ ఎస్టిమేషన్ వేశారు?

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తగిన చర్య తీసుకుంటాము. టెండర్స్ ఆమోదించవలసిన బాధ్యత మున్సిపల్ కౌన్సిల్‌దే ! అది తిరస్కరించారనే విషయం తెలిసింది. అది నిజమా కాదా అని నేను ఎంక్వయిరీ చేసి, ఒక వేళ ఆమోదించి ఉంటే పనులు ప్రారంభించే కార్యక్రమం చేస్తాము. తిరస్కరించి ఉంటే మళ్లీ తిరిగి ఆమాదించవలసిందిగా మున్సిపల్ కమీషనర్‌కి, కార్పొరేషన్ వారికి ఆదేశాలు పంపిస్తామని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ప్రస్తుతం అక్కడ 46.5 యం.ఎల్.డిల నీటిని సరఫరా చేస్తున్నాము. దానిని 166.68 ఎం.ఎల్.డిలకు పెంచాలనే ఉద్దేశ్యంతో మేము ఈ కార్యక్రమాన్ని రూపొందించాము. డబ్బులు లేవని కాదు. అన్ని అవకాశాలున్నాయి. అడ్మినిస్ట్రేటీవ్‌గా కొంత జాప్యం జరిగింది. సి.యం గారు వాటర్‌సప్లై గురించి ప్రతి నెల రెవ్యూ పెడుతున్నారు. అందరికీ ఖచ్చితమైన ఆదేశాలు ఇస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి కొరత ఉండకూడదని, మంచినీటికి ఇబ్బంది పెట్టే కార్యక్రమాలను ఎవరైనే చేస్తే వారి మీద చర్య తీసుకుంటామని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అందరికీ తెలుసు. నాలుగు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో మంచినీటికి ఇబ్బంది పడుతున్నామనే ఆందోళన ఎక్కడా రాలేదు.
ఉ.10.20

ఒకవేళ సురక్షిత మంచినీటి పథకంద్వారా మంచినీరు ఇవ్వలేకపోయినా ట్యాంకర్లద్వారా అయినా ఏవిధమైన ఇబ్బంది లేకుండా మేం ప్రజలకు సురక్షిత మంచి నీరు సరఫరా చేస్తున్నామనే విషయం గౌరవసభ్యులకు తెలుసు. ముఖ్యమంత్రిగారు కూడా మంచినీటి విషయంలో నిధులకు ఇబ్బంది ఏమీ లేదని చెబుతున్నారు.. ఎన్ని నిధులు కావాలంటే అన్ని నిధులు ఇస్తున్నాం. మంచినీటి విషయంలో ఏవిధమైన అశ్రద్ధ జరిగినా సహించమని ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆదేశాలు జారీచేశారు. మంచినీటి విషయానికి సంబంధించి రాష్ట్ర స్థాయిలో కూడా సమీక్ష జరుగుతుంది. అందులోనూ రాజమండ్రి నగరానికి మంచినీటి విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రాజమండ్రి నగరానికి కావలసిన నీరు సమృద్ధిగా ఉంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని 2036వ సంవత్సరానికి పెరిగే జనాభాను కూడా దృష్టిలో పెట్టుకొని అప్పటి నీటి అవసరాలు తీర్చేందుకు 166 కోట్ల రూపాయలతో ఒక పథకాన్ని రూపొందించడానికి తగిన అంచనాలు తయారుచేసేందుకు ఒక కన్సల్టెంట్‌ను నియమించి, వారి నుంచి నివేదిక కోరడం జరిగింది. వారినుంచి నివేదిక రాగానే సమగ్ర చర్యలు తీసుకొని రాజమండ్రి నగరానికి ఏ విధమైన మంచినీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకొంటామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## బాల కార్మికుల పునరావాసం

ప్రశ్న నెం. 21(8839)

Sri Nadendla Manohar(TENALI) - Will the Minister for Labour and Employment be pleased to state:

a) whether it is a fact that the Government has taken up a drive to free the children from the clutches of child labour in the State;
b) if so, the number of children liberated during the last three years; and
c) the measures taken by the Government to rehabilitate the child labourers?

**MINISTER FOR LABOUR EMPLOYMENT (SRI G.VINOD):**

a) Yes, Sir

b)

| Year | No.of child labour liberated |
|---|---|
| 2005 | 12669 |
| 2006 | 36433 |
| 2007 | 27932 |

c) The children released from labour are initially rehabilitated in the special bridge schools being run under National Child Labour Project. The children are kept upto a period of 3 years in NCLP bridge schools and during this period, they are given education to bring their learning levels appropriate to their age and the children above 12 years are also given training in vocational skills. Thereafter the children are mainstreamed in regular schools in the age appropriate classes. The NCLP scheme is in operation in all the districts of the State.

MR.SPEAKER: The Minister has re-assured once again that he will take ncecessary action immediately.

## క్షురకుల సమస్యలకు పరిష్కారాలు

ప్రశ్న నెం. 79 (8897)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, ఎం.ఏ.గఫూర్, టి.వీరభద్రం, జె.రంగారెడ్డి, సున్నం రాజయ్య, కె.వెంకటనర్సయ్య, కె.లక్ష్మణమూర్తి, ఎం.నర్సింహ్, పాటూరు రామయ్య – గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖమంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) 21.7.2004నాడు ప్రశ్న నెం.195కి సమాధానం ఇస్తూ, నాయీ బ్రాహ్మణుల సమస్యలను పరిశీలించేందుకు, అప్పటి గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు సంబంధిత అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేస్తానని వాగ్దానం చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, సదరు సమావేశం ఏర్పాటుచేయడం జరిగిందా? దాని పర్యవసానమేమిటి?

ఇ) లేనట్లయితే, రాష్ట్రంలోని నాయీ బ్రాహ్మణుల సమస్యలకు తగిన పరిష్కారాలు కనుగొనడానికి కనీసం ఇప్పటికైనా, సదరు సమావేశాన్ని ఏర్పాటుచేస్తారా?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామంత్రి (శ్రీ ఎం .ముఖేష్ గౌడ్)ః**

అ) అవునండి.

ఆ) లేదండి.

ఇ) అవునండీ.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఈ ప్రశ్న 2004వ సంవత్సరంలో వచ్చింది. మేం ప్రశ్నలో తేదీ కూడా స్పష్టంగా ఇచ్చాం. కానీ మంత్రిగారితో వారి శాఖాధికారులు చాలా తెలివిగా, లాజికల్‌గా సమాధానం చెప్పించారు. అధికారులకు చాలా చతురత ఉంది. గతంలో మంత్రిగారు సమాధానం చెప్పిన సమాధానంలో నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ 1989లో ఏర్పాటైందని, వాయిద్య కళాకారులకు, క్షురకులకు సంబంధించిన వర్గాలు

ఉన్నాయి కావున వీరిలో వెయ్యి మందికి ఇరవై ఐదు లక్షల రూపాయలు ఫెడరేషన్ తరపున ఇస్తామని, వారి బాగోగులకు సంబంధించి రెండు, మూడు సంగీత, నృత్య ట్రైనింగ్ సెంటర్లు పెట్టామని చెప్పారు. శాసనసభలో ఆ విధంగా హామీ ఇచ్చిన తరువాత మంత్రిగారు మారినా, ఎందుకు ఆ హామీ అమలుకాలేదని అడుగుతున్నాను. శాసనసభలో ఇచ్చిన హామీని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు? నాయీ బ్రాహ్మణుల వృత్తి సేవావృత్తి. ఈ వృత్తిచేసిన, చేస్తున్నవారిలో ఒక్కరు కూడా కోటీశ్వరుడు కాలేదు. వారు తెర వెనుక ఉండి మనల్ని మంచిగా, శుభ్రంగా తయారుచేస్తారు. తెర వెనుక ఉంటున్నవారిని ఎప్పుడూ తెర ముందుకు తీసుకరారా? గతంలో సభలో హామీ ఇచ్చినపుడు సమావేశం నిర్వహిస్తామని చెప్పిన మాట వాస్తవం. కానీ ఇప్పటివరకు ఎందుకు సమావేశం నిర్వహించలేదు? అప్పటి మినిట్స్‌ను కూడా చదివి వినిపించగలను కానీ ఎక్కువ సవయం తీసుకుంటుంది. ఇంతవరకు ఆ హామీని అమలుపరచని అధికారుల మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ఇప్పుడు అధికారుల ప్రవర్తన ఎలా ఉందంటే ఒక పెద్దాయన ఇంట్లో సేవ చేసేవాడికి ఆ పెద్దాయన నీ పెండ్లి నేను ఖర్చు పెట్టి చేస్తానని చెప్పాడట. ఎప్పుడు చేస్తావని కొన్ని సంవత్సరాల తరువాత అడిగితే గోడమీద రాసి ఉంది చదువుకోరా అని చెప్పాడట. అక్కడ ఏమి రాసి ఉందంటే "నీ పెళ్లి రేపు చేస్తాను" అని ఉన్నది. అలాగే ఆ పెద్దాయన గోడమీద రాసినట్లుగా మీ అధికారులు కూడా సేవావృత్తివారి పట్ల నిర్లక్ష్య ధోరణితో ఉన్నారని చెబుతున్నాను. వారు కూడా పెద్దాయన చెప్పినట్లు రేపు, రేపు అని చూసుకుంటూ మురిసిపోవాలా? అటువంటి వృత్తి చేసుకుంటున్నవారు మన రాష్ట్రంలో ఎనిమిది లక్షల కుటుంబాలవరకు ఉన్నాయి. ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం వహించడం బాగాలేదు. ఇంతకంటే మరొక నిర్లక్ష్యం ఏమీ ఉండదని మీద్వారా గౌరవమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం .ముఖేష్‌గౌడ్ః అధ్యక్షా, వాస్తవంగా గతంలో సభలో వాగ్దానం చేసిన మాట నిజమే. ఆ డిమాండ్‌ను నెరవేర్చడానికి వివిధ శాఖలతో సంబంధం ఉంది. తప్పకుండా ఆ శాఖలన్నింటినీ పిలిచి, చర్చించేందుకు నేను సమావేశం ఏర్పాటుచేస్తానని తెలియజేస్తున్నాను. నాయీ బ్రాహ్మణుల సంఘాలకు కూడా లక్ష రూపాయలవరకు రుణ మాఫీ వర్తింపజేయాలని ముఖ్యమంత్రిగారు మొన్ననే ప్రకటించారు. దీనివలన నాయీ బ్రాహ్మణులలో 35 వేల మందికి లబ్ది చేకూరుతుంది. వారికి కూడా పావలా వడ్డీ వర్తింపజేసేందుకు ప్రభుత్వంపరంగా ప్రయత్నం చేస్తున్నామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు స్పందించారు. గతంలో స్పందించిన దాని విషయంలో ఇంతవరకు అమలుకాలేదు. నాయీ బ్రాహ్మణులకు కూడా పావలా వడ్డీకే రుణాలు అందిస్తామని మంత్రిగారు సమాధానమిచ్చారు. అందుకు వారికి మేం కృతజ్ఞులం. ఈ వృత్తిదారులకు గుర్తింపు కార్డులు జారీ చేయండి. ఈ వృత్తిదారులు దేవాలయాల్లో క్షవరం చేసి, వెంట్రుకలను కుప్ప చేస్తే ఆ వెంట్రుకలను దేవాదాయశాఖవారు కోట్లాది రూపాయలకు అమ్ముకుంటున్నారు. భూమిని పాలికి ఇస్తే క్షేత్ర పాలు ఇస్తారు, క్షవరం చేసి వారు కుప్పచేస్తే, దేవాదాయ శాఖవారు వాటిని అమ్మి కోట్లాది రూపాయలు తీసుకుంటున్నారు. కావున దేవాదాయ, ధర్మాదాయ శాఖాధికారులతో ఒక సమావేశం పెట్టమనండి. తేదీని నిర్ణయించి ఇదే సభలో చెబితే అధికారులు కూడా కాస్త శరీరం దగ్గర పెట్టుకొని స్పృహలో ఉంటారు.

శ్రీ ఎం .ముఖేష్‌గౌడ్ః అధ్యక్షా, గౌరవసభ్యులు కోరినట్లుగా మీటింగ్ ఏర్పాటుచేస్తాను. ఆ సమావేశానికి దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రిగారిని కూడా పిలుస్తాను. సమావేశ తేదీని గౌరవసభ్యులకు

కూడా తెలియజేస్తాను. అలాగే నాయీ బ్రాహ్మణ సంఘాలు ఏవైతే ఉన్నాయో వారికి కూడా తెలియజేస్తామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(శ్రీ నోముల నర్సింహయ్య మరలా మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్యగారూ, ప్రతి సారీ మూడు సార్లు అడగాలని నియమం ఏమైనా పెట్టుకున్నారా ఏమిటి?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ మీటింగ్ పెడతామని చెప్పినందుకు చాలా సంతోషం. తమిళనాడులో రజకులకు పాటిస్తున్న విధానాన్ని తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా అమలుపరచాలని డిమాండ్ చేసినపుడు మంత్రిగారు స్పందించారు. అప్పుడు మీరు అవకాశం ఇవ్వడంవలననే తిరుమల తిరుపతి దేవస్థానంలో మధ్య దళారులను తీసివేసి రజక ఫెడరేషన్‌కు ఇచ్చారు. కావున ఇప్పుడు కూడా వారు సమయం కేటాయించి చెప్పినచో క్షురక వృత్తిదారులకు న్యాయం జరుగుతుంది. కావున మంత్రిగారిని మీ ఛాంబర్‌కు పిలిపించి కాస్త గట్టిగా చెప్పండి.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు సమయం ఫిక్స్ చేసి మీకు చెబుతామని చెప్పారు.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు
## గుంటూరు జిల్లాలోని కొండవీటి కొండ పైకి ఘాట్ రోడ్డు నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 260-ఏ (9398-జడ్)

సర్వశ్రీ ఆర్.వెంకటరమణ,(ప్రత్తిపాడు) ఎం .రాజశేఖర్, (చిలకలూరిపేట) - గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గుంటూరు జిల్లాలో కొండవీటి గుట్టపై ఘాట్‌రోడ్డును నిర్మించాలన్న ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, సదరు నిర్మాణం ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ టి.జీవన్‌రెడ్డి):**

అ) అవునండీ.

ఆ) అటవీశాఖనుండి అనుమతి వచ్చిన తర్వాత, టెండర్ ప్రక్రియకు మూడు నెలల సమయం, పని పూర్తి కావడానికి రెండు సంవత్సరాల సమయం అవసరం.

శ్రీ మర్రి రాజశేఖర్: అధ్యక్షా, ఘాట్ రోడ్డు నిర్మించడానికి అటవీశాఖకు పర్మిషన్ కోసం ఎప్పుడు లేఖ రాశారు? రోడ్డు నిర్మాణం చేయడానికి స్థలం ఎంత అవసరమవుతుంది? అటవీశాఖ దగ్గరనుంచి తీసుకున్న స్థలానికి బదులుగా ఎంత స్థలాన్ని బదలాయించవలసి ఉంది? ఒకవేళ అటువంటి నిబంధన ఏమైనా ఉంటే ఆ విధంగా స్థలం బదలాయించడానికి ఏమైనా ఏర్పాట్లు చేశారా? వీటితోబాటు అటవీశాఖనుంచి ఎప్పుడు అనుమతి వస్తుందో కూడా తెలిపాల్సిందిగా మీద్వారా గౌరవమంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.30

మిస్టర్ స్పీకర్ : అటవీ శాఖ క్లియరెన్స్ పైనే వారికి ఆవేదన ఉన్నది లేటవుతుందేమోనని.

శ్రీ టి.జీవన్‌రెడ్డి : అధ్యక్షా, వాస్తవంగా the total length of the road is 4.5 kms, క్యారేజ్ వే 5.5 మీటర్లు ఉంటుంది. దీనికి అవసరమగు రోడ్డును ఫారెస్ట్ క్లియరెన్సు కొరకు No.4091/ATO/2000, dt.16.01.2008 నాడు మేము లేఖ రాయడం జరిగింది. ఎంత స్థలం రోడ్డు నిర్మాణానికి వినియోగించడం జరుగుతుందో దానికి ప్రత్యామ్నాయంగా అటవీశాఖ వారికి స్థలాన్ని ఇచ్చే విధంగా ప్రతిపాదన చేయడం జరిగింది. We are pursuing it. సాధ్యమైనంత తొందరలో అటవీశాఖ నుండి అనుమతి పొంది ఈ రోడ్డు నిర్మాణానికి కావలసిన చర్యలు వెంటనే చేపడతామని గౌరవ సభ్యులకు తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీ ముందే అటవీశాఖా మాత్యులు ఉన్నారు, ఇద్దరూ కూర్చుని సెటిల్ చేయండి.

శ్రీ టి.జీవన్‌రెడ్డి : అటవీశాఖా మంత్రి గారు బాగా కోపంగా ఉన్నారు. పొద్దున రెవెన్యూ మంత్రి గారినే దబాయించారు, నేనెంతటి వాడిని.

మిస్టర్ స్పీకర్ : మీరు వారితో కలిసి మీటింగు పెడితే ఇబ్బంది ఏమీ ఉండదు.

SRI T.JEEVAN REDDY : Definitely, I will take steps.

MR.SPEAKER : Question No.9404 Minister for Municipal Administration and Urban Development.

## కరీంనగర్ పురపాలక సంఘంలో కాంట్రాక్టు కార్మికుల జీతాల చెల్లింపు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.260-బి(9404-ఎం)

సర్వశ్రీ చాడ వెంకటరెడ్డి, పి.వెంకటరెడ్డి,(మునుగోడు) షేక్ నాజర్ వలి,(విజయవాడ – వెస్ట్) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) కరీంనగర్ జిల్లాలో గత మూడు నెలలుగా మునిసిపలు కాంట్రాక్టు వర్కర్లకు (307+80=387) జీతాలను చెల్లించడం లేదనే విషయం వాస్తవమేనా?

ఆ) కాంట్రాక్టర్లకు బదులుగా నేరుగా మునిసిపాలిటీల నుండి వారి జీతాలను చెల్లించవలసిందిగా డిమాండు చేస్తూ సదరు వర్కర్లు నిరాహారదీక్ష చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఇ) గత మూడు నెలలకు బకాయిలతో పాటు జీతాలను చెల్లించడం కోసం, కరీంనగర్ జిల్లా జాయింటు కలెక్టరు, మునిసిపలు కార్పోరేషను ఇన్‌చార్జి కమీషనరులు 17.12.2007 తేదీ గల ప్రొసీడింగులను జారీ చేసిన విషయం వాస్తవమేనా?

ఈ) 24 మంది మహిళలు ఉన్న గ్రూపులను ఏర్పాటు చేస్తూ శానిటరీ పనులను పూర్తి చేయాలని ప్రొసీడింగులను జారీ చేసిన విషయం కూడా వాస్తవమేనా?

ఉ) అయితే, కార్పోరేషను ద్వారా జీతం, బకాయిలను చెల్లించడం కోసం ప్రొసీడింగులను అమలు పరచడానికి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలు ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు) :**

అ) 20.3.2008 తేదీన 320 మంది కాంట్రాక్టు వర్కర్లకు వేతనాలను చెల్లించడమయింది.

ఆ) వర్కర్లు సమ్మెచేశారు. కానీ నిరాహార దీక్ష కాదు.

ఇ) అవునండి.

ఈ) అవునండి.

ఉ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోవలసిన చర్య ఉత్పన్నం కాదు. అయినప్పటికీ, కార్పోరేషను ఈ విషయాన్ని స్థాయి సంఘం సమక్షంలో ఉంచింది. పనులను టెండరు రేట్లపైన పాత కాంట్రాక్టర్లతో చేయించాలని ఆ కమిటీ తీర్మానించింది. అవసరమయిన తుది నిర్ణయం కోసం ఈ విషయాన్ని సర్వ సభ్య సమావేశంలో ఉంచాలని తీర్మానించింది.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు అనుభవజ్ఞులు కాబట్టి చాలా చాకచక్యంగా సమాధానం ఇచ్చారు. వాస్తవికంగా మేము 10.03.2008 నాడు ఇదే శాసనసభలో జీరో అవర్‌లో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించాం. మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి కూడా రిప్రజెంటేషన్లు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ 10 రోజుల తరువాత కాంట్రాక్టర్లకు చెల్లించారు. కాంట్రాక్టర్లు కాంట్రాక్టు లేబర్‌కు డబ్బులు ఎప్పుడు చెల్లించారనేది ఇప్పటికీ ఇదమిద్ధంగా, సవ్యంగా లేదు. అందువల్ల దానికి సరియైన సమాధానం ఇవ్వవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా వారు డబ్బులు అందరికీ చెల్లించామని చెప్పారు. వేదిక ద్వారా చెబుతున్నాను, ఇది పచ్చి అబద్ధం. ఇంకా 87 మంది కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించవలసిన అవసరం ఉంది. అందులో 20 మంది ట్రాక్టర్ డ్రైవర్లకు, 20 మంది ట్రాక్టర్‌లలో పనిచేసే లేబర్‌కి సంబంధించి పెండింగ్‌లో ఉంది. ఇంకా వాళ్లు మీన మేషాలు లెక్కపెడుతున్నారు. ఇంకా 3 రోజులకు, 4 రోజులకు ఇస్తామంటే ఎలా? ఇంకా సమ్మె కొనసాగుతున్నది. ఇదేనా మనం తీసుకున్న చర్య? ఇందిరమ్మ రాజ్యం అని చెబుతున్నాం. ఎస్సీలు, ఎస్టీలు పారిశుద్ధ్యం చేసే కార్మికులు పూర్తిగా రెక్కలు ముక్కలు చేసుకుని పనిచేసే కార్మికులకు సంబంధించి ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా? దీని పైన ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటంటే, దానికి సమాధానం ఎట్లా ఉందంటే ప్రభుత్వం తీసుకోవలసిన చర్య ఉత్పన్నం కాదు అన్నారు. ఎందుకు ఉత్పన్నం కాదు? కార్పోరేషన్‌లో అన్యాయం జరుగుతూ ఉంటే ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఏమీ చేయకుండా చూస్తూ ఊరుకుంటుందా? ప్రేక్షక పాత్ర వహిస్తుందా? దానికి సంబంధించి మేము స్టాండింగ్ కమిటీ కి పంపాం, జనరల్ బాడీస్‌లో ఉంది ఇవి సమాధానాలు కావు. గుడ్డి వానికి కావలసినది కళ్లు. పేదవారికి కావలసింది జాయింట్ కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ అమలు. వారికి వేతనాలు చెల్లిస్తారా? లేదా? ఎప్పుడు చెల్లిస్తారని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి గారికి తమరి ద్వారా విజ్ఞప్తి చేసేదేమంటే మునిసిపాలిటీలలో వేతనాలు పే చేయటం గురించి మరియు మెట్‌పల్లి మునిసిపాలిటీ కొత్త మునిసిపాలిటీ కాబట్టి ఈ మునిసిపాలిటీకి డబ్బులు లేవు 5, 6 నెలలుగా వారికి జీతాలు ఇవ్వడం లేదు.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటరెడ్డి గారు చెప్పినట్లు 80 మందికి జీతాలు ఇంకా ఇవ్వవలసి ఉంది. వారికి కూడా వెంటనే చెల్లించాలని మేము ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మేము ఈరోజు కాంటాక్ట్ చేసినప్పుడు పెండింగ్‌లో ఉన్న వాళ్లకు ఈరోజే ఇస్తామని అక్కడి అధికారులు సమాచారం ఇవ్వడం జరిగింది. అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ సమక్షంలో 20.03.08 తేదీన వర్కర్లకు జీత ం చెల్లించడమైంది. కాకపోతే కొంత ఆలస్యం అయింది. ఇక్కడ ప్రొసీజరల్ మిస్టేక్ ఉంది. కాంట్రాక్టరుకి మాత్రమే ఇది ఒక యూనిఫామ్‌గా రాష్ట్రంలో ఉన్న పాలసీ. కాంట్రాక్టర్ల ద్వారా పారిశుద్ధ్య కార్మికులను నియమించు కొంటున్నారు. వారిని కమీషనర్ అక్కడ ఉన్న కార్పోరేషన్‌లోని స్టాండింగ్ కమిటీ, కౌన్సిల్ ఆమోదిస్తున్నది. అయితే ఈ మధ్య కమీషనర్ రిటైర్ అయినందువల్ల జాయింట్ కలెక్టరు అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఆయన 24, 25 స్వయం సహాయక గ్రూపులుగా చేసి వారి ద్వారా ఈ జీతాలు ఇవ్వమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అక్కడ ఉన్న ప్రొసీజర్ ఏమిటంటే స్టాండింగ్ కమిటీ వారు స్వయం సహాయక గ్రూపుల ద్వారా ఇవ్వాలన్నా లేకపోతే కాంట్రాక్టర్ ద్వారా రిక్రూట్ చేయాలన్నా మునిసిపాలిటీలో స్టాండింగ్ కమిటీ నిర్ణయం చేయాలి. దాన్ని జనరల్ బాడీ ఆమోదించాలి. ఆ విధంగా ఆమోదంతోనే అక్కడి వర్కర్స్‌కు జీతాలు ఇవ్వడం గానీ, రిక్రూట్ చేయడం గానీ జరుగుతుంది. మధ్యలో జాయింట్ కలెక్టర్ గారు ఇచ్చిన ఆదేశాల వల్ల కౌన్సిల్ కూడా మాకు తెలియకుండా ఉన్న ప్రొసీజర్‌ను బ్రేక్ చేసి ఆ విధంగా చేయడం తప్పని, ఏదన్నా చేయదలిస్తే మేమే చేయాలన్నారు. అందుచేత ఈసారికి కాంట్రాక్టర్ల ద్వారానే జీతాలు ఇప్పిస్తే బాగుంటుంది. తరువాత మేము తగు నిర్ణయం తీసుకొంటాం అని కౌన్సిల్, స్టాండింగ్ కమిటీ అభ్యర్థన చేయడం జరిగింది. దాని వల్ల కాంట్రాక్టరు ద్వారా మేము తీసుకోం, మాకు మాత్రం జాయింట్ కలెక్టర్ గారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం గ్రూపుల ద్వారానే మాకు జీతాలివ్వాలి అని వర్కర్లు అనేసరికి అక్కడ పేచీ వచ్చింది. దానివల్ల కొంత ఆలస్యమయింది. అందుచేత ఆ సమస్యను కూడా పరిష్కారం చేయాలనుకొంటున్నాం. ప్రస్తుతం ఇంకా కొంత మందికి జీతాలు ఇవ్వవలసి ఉన్నదని గౌరవ సభ్యులు చెప్పారు. వారికి కూడా జీతాలివ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాబట్టి వారికి జీతాలు ఇస్తారు. 20.03.08 నాడే లేబర్ కమీషనర్ ముందే ఈ సమస్య పరిష్కారమైంది. వారికి జీతాలు ఇవ్వడం జరిగింది. కనుక ఇలాంటి వేమన్నా ఉంటే తప్పకుండా భవిష్యత్తులో ఉత్పన్నం కాకుండా ప్రభుత్వ సెక్రటరీ గారి ద్వారా గానీ, లేదా కమీషనర్ గారి ద్వారా గానీ చర్యలు తీసుకొంటామని నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి : గౌరవ మంత్రి గారు అనివార్య కారణాల వల్ల గానీ టెక్నికాలిటీస్ మూలంగా గానీ ఆలస్యమైందని చెబుతున్నారు. టెక్నికాలిటీస్ కేవలం లేబర్‌కే వర్తిస్తాయా? అదే అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు వర్తించవా? 6, 7 మాసాలుగా చాలా మునిసిపాలిటీస్‌లలో వేతనాలు చెల్లించని పరిస్థితి ఉందని అనేక సందర్భాల్లో మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చాం. ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చాం. ఇప్పుడే గౌరవ సభ్యులు రాములు గారు మెట్‌పల్లి మునిసిపాలిటీలో 6 మాసాలుగా వేతనాలు లేవని చెబుతున్నారు. దీనికి ఒక క్రమబద్ధీకరణ ఉండదా? ఈ మునిసిపాలిటీలలో ఇష్టా రాజ్యం సాగుతుందా? దీనికి సంబంధించి జాయింట్ కలెక్టర్ గారు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు ప్రొసీడింగ్స్ ఇచ్చి ఉన్నారు. ఆ ప్రొసీడింగ్స్‌లో స్వయం సహాయక గ్రూపులని ఇచ్చి ఉన్నారు. మన కాన్సెప్ట్ ఏమిటంటే మధ్య దళారీ దోపిడీ వ్యవస్థను అంతం చేయడం. దానికి సంబంధించిన విషయంలో మీ చిత్తశుద్ధి ఏమిటి? మీరు ఆ ప్రొసీడింగ్స్‌ను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారా? లేదా మీరు దాటవేసే ఆలోచన చేస్తున్నారా అని తమరి ద్వారా అడుగుతున్నాను. అలాగే జీతాలు చెల్లించని వారికి ఇవాళ, రేపు అని మంత్రి గారు చెబుతున్నారు. ఎప్పుడు

చెల్లిస్తారు? ఏ తారీఖున చెల్లిస్తారు? ఎప్పటిలోగా చెల్లిస్తారు? దానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

ఉ. 10.40

శ్రీ కోనేరు రంగారావు : చెల్లించవలసిన వారికి తప్పకుండా చెల్లిస్తాము. అది సమస్య కాదు. దళారీలు ఉండకూడదని అభిప్రాయపడే వాళ్లల్లో మేము కూడా ఉన్నాము. వెంకటరెడ్డిగారితో నేను ఏకీభవిస్తున్నాను. దళారీ విషయంలో నేను వ్యక్తిగతంగా వ్యతిరేకిని. అయితే అధ్యక్షా, ప్రొసీజర్‌ను ఓవర్ లుక్ చేసి, అక్కడున్నటువంటి స్టాండింగ్ కమిటీని జనరల్ బాడీని కాదని జాయింట్ కలెక్టరు ఆదే శాలు ఇస్తే ఇప్పుడున్న ప్రొసీజర్ మార్చుకోవాలి కదా. కాబట్టి అధికారులు కూడా అనేది ఒక్కటే – ప్రస్తుతానికి ఇవ్వండి తరువాత నుండి గతంలో చేసిన విధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా మనం జీతాలు బట్వాడా చేసే కార్యక్రమం జరిపిద్దామని కోరారు. అధికారులు కూడా మాకు ఉన్నటువంటి అధికారాలను గౌరవించాలి కదా అని అడగడం జరిగింది. ఈ వివాదంలో వారికి జీతాలు ఇవ్వడం ఆలస్యమైంది. వారు కూడా కాంట్రాక్టరు ద్వారా ఇప్పిస్తామంటే తీసుకోలేదు. అందుచేత కొంచెం ఆలస్యమైంది. ఇకమీద ఇటువంటి జాప్యం జరగకుండా చూస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ ప్రొసీజర్‌లో ఉన్నటువంటి ఎనామిలీస్ కూడా సరిచేసి తప్పకుండా కాంట్రాక్టు లేబరుకి మేము జీతాలు ఇప్పిస్తాము. దోపిడీని అరికట్టాలనేది మా ప్రభుత్వం యొక్క ధ్యేయం. తప్పకుండా ఈ దోపిడీ లేకుండా చెయ్యడానికి ప్రయత్నం చేస్తాము. కొమిరెడ్డి రాములు గారు చెపుతున్నట్లు జీతాలు పర్మినెంటు వర్కర్స్‌కా, లేక కాంట్రాక్ట్ లేబర్‌కా అనేటువంటి వివరాలు తెలుసుకుని అక్కడ కూడా ఏమైనా సమస్యలుంటే తెలుసుకొని దానిని కూడా తొందరగా పరిష్కరిస్తామని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

MR.SPEAKER : What is your suggestion? Please be very specific...

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు కాంట్రాక్టు లేబరుకు సంబంధించి కాంట్రాక్టరు ద్వారా వేతనాలు చెల్లించడం జరిగింది. కానీ, టెక్నికాలిటీస్ వల్ల జాప్యం జరిగింది. కాంట్రాక్టర్లు చెల్లిస్తే రు.2,100 ఇస్తున్నారు. ఇప్పుడు సమ్మెచేసినందువల్ల గవర్నమెంటు ద్వారా రు. 3,200 వచ్చాయి. అంటే రు.1100 దోపిడీకి గురవుతూంటే మీరు చూస్తూ ఊరుకుంటారా? సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ గురించి జాయింట్ కలెక్టరుగారు పేదల పక్షాన ఆలోచన చేశారో దాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆలోచించి విధానపరమైన నిర్ణయం తీసుకుంటే పేద కార్మికులందరికీ కూడా న్యాయం కలుగుతుందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, వెంకటరెడ్డిగారికి కార్మికుల యొక్క సమస్యలన్నీ తెలుసు. వాళ్లకు ఇఎస్ఐ, ఇన్సూరెన్సు, ప్రావిడెంట్ ఫండ్ కట్ చేస్తారు . వారికి అది కట్ చేసిన తరువాతనే జీతమిస్తారు. కాంట్రాక్టర్లు వాళ్లకి ఇచ్చే బెనిఫిట్ వాళ్లు తీసుకుంటారు తప్ప లేబరుకి ఇచ్చే జీతాలలో ఒక్క రూపాయి కూడా కట్ చేసే అధికారం లేదు. ఈ రూల్స్ ప్రకారం లేబర్ కమీషనర్ ముందు జీతాలు చెల్లించారు. అందువల్ల ఈ కటింగ్స్ పోనూ వారికి జీతాలు చెల్లించారు. అది కూడా వారికి సొంత ఖాతాలోనే ఉంటుంది. ఆ విధంగా జరిగి ఉంటుంది కానీ, లేబర్ జీతంలోది కట్ చేసి కాంట్రాక్టరు తీసుకున్నారనేది వాస్తవం కాదనుకుంటాను. అలాంటిదేమైనా జరిగితే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ చాడ వెంకటరెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. వాస్తవమేమంటే మేము రుజువు చేస్తాము . కాంట్రాక్టర్లు ఇప్పటిదాకా కరీంనగర్ కార్పొరేషన్‌లో రు.2100 ఇచ్చారు. మిగతాది వాళ్లు కాజేశారు. కార్మికుల సొమ్ము కాజేశారని రుజువు చెయ్యడానికి నేను సిద్ధంగా ఉన్నాను. మంత్రిగారు దానికి సిద్ధంగా ఉన్నారా? అని నేను తమ ద్వారా అడుగుతున్నాను అధ్యక్షా.

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, మన గౌరవ సభ్యులు వెంకటరెడ్డిగారు చెప్పినదానికి నేను పరిష్కారం చేస్తాను. ఏదైనా మిస్టేక్ జరిగితే వెంటనే చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను.

MR.SPEAKER : All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

1. "A Copy of the Notification issued in G.O.Ms. No.136, General Administration (SR) Department, dt. 10th March, 2008, as required under Section 13(3) of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Dis-qualifications Act, 1953."

2. "A Copy of the 44th Annual Report of the Andhra Pradesh Industrial Development Corporation Limited for the year 2004-2005 in compliance with Section 619(2) of the Companies Act, 1956."

3. " A Copy of the Annual Accounts of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2005-2006, as required under Section 33(4) of the Road Transport Corporation Act, 1950."

## 2007-08 సంవత్సరానికి అనుబంధ అంచనాల సమర్పణ

SRI K. ROSAIAH : Sir, I beg to present :

" The Supplementary Estimates for 2007-2008".

MR.SPEAKER : Supplementary Estimates for 2007-2008 are presented.

# ప్రభుత్వ బిల్లులు

## 1. 2008, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు, ఉద్యోగముల పై పన్ను (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KANNA LAKSHMINARAYANA : (Deputizing the Hon'ble Minister for Commercial Taxes) : Sir, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2008."

MR.SPEAKER : Motion moved. The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2008."

(PAUSE)

MR. SPEAKER : The motion was adopted and the Bill was introduced.

## 2. 2008, ఆంధ్రప్రదేశ్ విద్యాలయాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KANNA LAKSHMINARAYANA : (Deputizing the Hon'ble Minister for Higher Education & Intermediate Education ) : Sir, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Universities (Amendment) Bill, 2008."

MR.SPEAKER : Motion moved. The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Universities (Amendment) Bill, 2008."

(PAUSE)

MR. SPEAKER : The motion was adopted and the Bill was introduced.

# జీరో అవర్

శ్రీమతి ఎ. శ్రీదేవి (అసిఫాబాద్)ః అధ్యక్షా, ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఫిబ్రవరి 11 వతేదీన స్టేట్ ఎడిషన్ మొదటి పేజీలో "బెల్లంపల్లి బలి" శీర్షికతో మరణ ముహూర్తమని, 2008 వ సంవత్సరం నాటికి పట్టణ ఎత్తివేతకు ప్రణాళికలు సిద్ధమనే వార్తలువిని బెల్లంపల్లి ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. మేము ఈ రోజు బెల్లంపల్లి మునిసిపాలిటీని ఓపెన్ కాస్ట్ విషయంగా మేము మాట్లాడడం జరుగుతోంది. గతంలో బెల్లంపల్లి పట్టణాన్ని ఓపెన్ కాస్ట్‌గా మార్చే ఆలోచనలు విరమించుకోవాలని బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ ద్వారా మేము 42 రోజులు నిరసన తెలియజేయడం జరిగింది. తరువాత బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ కన్వీనర్

అయిన నాకు సింగరేణి సంక్షేమ మరియు పరిపాలన శాఖ డైరెక్టరు గారు లేఖ నం . సిఆర్‌పిడిపి. 103/2006, తేదీ 11.042006 ద్వారా బెల్లంపల్లి పట్టణ ఓపెన్ కాస్ట్ మార్పే ప్రతిపాదన ఏదీ లేదని తెలియజేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు తరవాత ఉత్పన్నమయ్యే వాతావరణ కాలుష్యం వల్లఈ పట్టణం మీద ఆధారపడి ఉన్న వందలాది గ్రామాల ప్రజలు దాదాపు వందకిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి ప్రజానీకం భయాందోళనలకు గురవుతున్నారు. లక్షా యాభై వేల పై చిలుకు జనాభా ఉన్నటువంటి బెల్లంపల్లి పట్టణం 100 సంవత్సరాల నాటి పురాతన పట్టణం . దీనిని బెల్లంపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు పేరుతో రెండు వేల కోట్ల రూపాయల పై చిలుకు బొగ్గు నిల్వలు వెలికి తీసే లక్ష్యంతో సింగరేణి యాజమాన్యం బెల్లంపల్లి పట్టణాన్ని ఎత్తి వేయడానికి ప్రణాళికలు సిద్ధం చెయ్యడం జరిగింది. సార్, ఈ పథకంలో భాగంగా బెల్లంపల్లి లో ఉన్నటువంటి జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని అలాగే ఇతర డిపార్టుమెంట్ల కార్యాలయాలను త రలించడం జరిగింది. సింగరేణి హాస్పిటల్‌ను బదిలీచెయ్యడం జరిగింది. కార్మికులు నివాసముండే క్వార్టర్స్‌ను ఖాళీ చేయించడం జరిగింది. అలాగే కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీచెయ్యడం జరిగింది. ఈ విధంగా ఆర్థిక పరమైన ఆలోచనలేకాకుండా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని మేము కోరుతున్నాము. ఓపెన్ కాస్ట్ పేరుతో బెల్లంపల్లి పట్టణాన్ని శ్మశానం చేసే విధంగా ఉన్న ఇటువంటి ఆలోచనలు మానుకోవాలని కోరుతున్నాను. అలాగే ఈ పట్టణంలో వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ఉన్నాయి. పాలిటెక్నిక్ కళాశాల, పోలీస్ హెడ్‌క్వార్టర్స్ , బ్రిడ్జ్ స్కూల్, మెడికల్ కళాశాల భవనాలు, పురాతన కట్టడాలు ఉన్నాయి. వీటన్నింటినీ సంరక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పారిశ్రామిక రంగంలో ఎంతో అధునాతమైన పద్ధతులు చోటు చేసుకున్నాయి. కాబట్టి ఈ సమయంలో ఇతర పద్ధతుల ద్వారా బొగ్గును తీసే ప్రయత్నాలు చెయ్యవచ్చునని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఉ.10.50

బెల్లంపల్లి ఉనికికే ప్రమాదకరమైనటువంటి ఓపెన్ కాస్టు ప్రాజెక్టుని మానుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బెల్లంపల్లి ఓపెన్ కాస్టు ఒకవేళ మానుకోకుంటే ప్రజలందరు కూడా ఆంధోళన కార్యక్రమాలు చేపడతారని చెబుతూ నిరసన కార్యక్రమాలు కూడా తెలియచేస్తున్నాను. దీనికి ఒక 100 సంవత్సరాల చరిత్ర వుంది.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు చెప్పింది బెల్లంపల్లి ఓపెన్‌కాస్టు మైనింగ్ సింగరేణి విషయాలు నేను నోట్ చేసుకున్నాను. అధికారులతో మాట్లాడి అవసరం అనుకుంటే గౌరవ సభ్యురాలికి ఆ విషయాన్ని తెలియచేస్తాను.

శ్రీ జె.రంగారెడ్డి: అధ్యక్షా, మా నియోజకవర్గంలో హుజూర్‌నగర్ అనే పెద్ద టౌన్ వున్నది. అక్కడ ఆర్‌టిసి కార్పొరేషన్ వాళ్లు బస్సు స్టాండ్ అవసరం అని చెప్పి 3 1/2 ఎకరాలు 1985 సంవత్సరంలో అక్కడ ప్రయివేటు ల్యాండ్ ఖరీదు చేసి బస్సు స్టాండ్ నిర్మాణం చేయడం జరిగింది. హుజూర్‌నగర్‌లో 50 వేల జనాభా వుంటుంది. వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, మిర్యాలగుడ, నల్గొండ అన్నీ ప్రాంతాల నుంచి బస్సులు పోవడం జరుగుతావుంది. అక్కడ బస్సుస్టాండ్‌ని ఇవాళ ప్రయివేటు వాళ్లాకి లీజ్‌కు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా అన్యాయం . ఈ మధ్య డిలిమిటేషన్‌లో హుజూర్‌నగర్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ అయినది. అందుకని అక్కడ ప్రజలు, వ్యాపారస్థులు అఖిలపక్షంగా బస్సు స్టాండ్ స్థలాన్ని, బస్సు స్టాండ్‌ను ఏ పరిస్థితులలో కూడా ప్రయివేటు వాళ్లకి లీజ్‌కు ఇవ్వడానికి వీలు లేదని చెప్పి అక్కడ పెద్ద ఎత్తున

ఆంధోళన చేస్తున్నారు.  ఆర్‌టిసి అధికారులకు కూడా తెలియచేయడం జరిగింది. కాబట్టి మంత్రిగారు జోక్యం చేసుకొని హుజూర్‌నగర్ పట్టణంలో ఉన్నటువంటి బస్సు స్టాండ్‌ని  ప్రయివేటు వాళ్లకి లీజ్‌కు ఇవ్వకుండా అదే పద్ధతిలో ఆర్‌టిసి సంస్థ మెయిన్‌టైన్ చేయాలని బస్సులు కూడా అక్కడ ఆగే విధంగా తగు చర్యలు తీసుకొని బస్సులను నడిపించవలసిన అవసరం వుంది. ఒకవైపు సపరేట్ నియోజకవర్గం అయినదని చెప్పి ప్రజలందరు సంతోషంతో వుంటే దానిని ఇప్పుడు ఉన్న పరిస్థితులలో  ప్రయివేటీకరణ చేయడం అనేది చాలా అన్యాయం కాబట్టి  మినిష్టర్‌గారు వెంటనే ఆదేశాలు ఇవ్వాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు జిరో అవర్లో రైజ్ చేశారు కాబట్టి  రైజ్ చేసిన ఇష్యూని నోట్ చేసుకున్నాను. తగిన చర్య తీసుకుంటాను.

శ్రీ ఆర్.రవీంద్రకుమార్ (దేవరకొండ):అధ్యక్షా, ఈ సమస్య చిన్ననీటివనరుల శాఖ మంత్రిగారికి సంబంధించినది, వారు సభలో లేరు. దేవరకొండ నియోజకవర్గంలో పెద్దఅడిచర్లపల్లి మండలంలో పేర్యాల ప్రాజెక్టుని 20 సంవత్సరాల క్రితం నిర్మాణం చేశారు.  దాదాపు 14 కోట్ల రూపాయలతోటి  2005 ఎకరాలకు సాగునీరు అందించాలని ఒక ఆలోచనతోటి ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. కాని ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కొన్ని లోపాలవల్ల అంటే రిజర్వాయర్ క్రిందకు అయిపోయి కాల్వలు పైకి అయిపోయినాయి. రిజర్వాయర్‌లోని నీరు కాల్వల ద్వారా బయటకు తీసుకొని వెళ్లలేక పొలాలకు నీరు ఇవ్వలేని పరిస్థితులలో ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. 2005 ఎకరాలకు నీరు ఇవ్వాలని డిజైన్ చేస్తే 300 ఎకరాలకు మాత్రమే నీరు ఇస్తున్నారు. మేము పదే పదే అధికారుల దృష్టికి ప్రభుత్వ దృష్టికి తెస్తూవున్నాము.  కాలువలను రిక్టిఫై చేసి సక్రమంగా పొలాలకు నీరు ఇవ్వాలని, అదే విధంగా ఆ ప్రాజెక్టు నిర్మాణంలో టెక్నికల్‌గా తప్పు చేసిన అధికారి మీద ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు.

శ్రీ ఎం .మారెప్ప: గౌరవ శాసన సభ్యులు చెప్పిన విషయాన్ని నేను నోట్ చేసుకున్నాను, సంబందిత మంత్రిగారి దృష్టికి తీసుకొని వెళతాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, the issue which I am raising today, I have already raised the same issue thrice in this august House.

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! یہ مسئلہ پرانے شہر کے غریب بستیوں کا مسئلہ ہے۔ یہاں پر آئے دن لوگ مسلسل سٹہ، جوا، سود پر پیسے دینا، اور شراب خانہ کا پرمشن لے کر اس میں جوا خانہ اور سٹہ خانہ چلانا، ایسے کاموں میں مشغول ہیں۔ اس سلسلہ میں افسوس کے ساتھ مجھے کہنا پڑتا ہے کہ مقامی پولیس بھی اس میں برابر کی شریک ہے۔ بالخصوص چنچل گوڑہ ایریا میں جو دبیر پورہ پولیس اسٹیشن کے حدود میں آتا ہے، وہاں مہدی کارنر ایک مقام ہے جہاں پر روزانہ سٹہ لیا جاتا ہے۔ اسی طرح تلاب کٹہ، بھوانی نگر، فلک نما، یاقوت پورہ، بابا نگر، فاطمہ نگر، فاروق نگر، احمد نگر، فرسٹ لانسر، ان علاقوں میں لوگ کیرم بورڈ کے کلبس چلاتے ہیں۔ یہاں پر بھی لوگ بیٹنگ اور جوا لیتے ہیں۔

Last week when I was in my constituency, when I was going around, one poor lady came and caught my feet and told me: "Sir, we do not want roads, we do not want water lines, nor drainage nor sewerage. Please I go around in four houses and I sweep, I swap, I wash clothes and earn some money. With that money, early in the morning, I

wake up my child and prepare his school bag, tiffin box and tell him to go to the school. Instead of going school, my poor child is going and betting on the Satta, on that numbers, and he is not going to the School. I beg you please finish this satta from the locality. Sir, through you, I would like to request the Government to put an end to this Satta. In Dabeerpura, Bhavani Nagar and Falaknuma Police Stations, every month they get 60 to 70 thousand rupees as mamool. This is the fourth time that I am raising this issue Sir. I request the Government to please stop these carrom-board clubs, these satta khanas and Juvva clubs and all these activities which are going in the old city. This is affecting the small child.

جناب محمد علی شبیر: معزز ممبر نے پرانے شہر میں اور خاص طور پر چنچل گوڑہ ایریا کے اندر جو اسٹہ وغیرہ جو چل رہا ہے، اس کو ختم کرنے کے لئے کہا۔ میں نے اس کو نوٹ کرلیا ہے۔ اس کو معزز ہوم منسٹر صاحب کے علم میں لاکر، اور بطور انچارج منسٹر، میں بھی پوری کوشش کروں گا کہ ان چیزوں کا خاتمہ ہو۔

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నేను నిన్న పేపర్లో చూశాను హైద్రాబాదులో వన్‌వే ఏ రకమైన ముందస్తు ప్రచారం చేయకుండా ప్రజలకు అవగాహన ఇవ్వకుండా కనీసం రోడ్ల మీద నిలబడే ట్రాఫిక్ పోలీసులకు తెలియదు. ఈ రోజు వన్‌వే ఇక్కడ పెడుతున్నారని మధ్య, మధ్యలో ఉన్న వాళ్లకి, కాబట్టి నిన్న చాలా ప్రాంతాలలో ఈ యొక్క అధికారులయొక్క ఆనాలోచిత వైఖరికి, తొందరపాటు వైఖరికి రోడ్లు అన్ని ట్రాఫిక్ జామ్ అయినాయి. దానితోబాటు నిన్న వర్షం పడింది ఆ వర్షాలతోటి కూడా రోడ్లు అన్ని కూడా సరస్సులులాగా మారిపోయాయి. ఏ రకమైన ప్లానింగ్ లేకుండా రోడ్డు ప్రక్కనే పర్మిషన్ ఇవ్వడం మళ్లీ రోడ్డు వైడనింగ్ అని చెప్పి రోడ్లు మళ్లి డిగ్గింగ్ చేయడం మళ్లీ దానిని వన్‌వే చేయడం ఆరకంగా హైద్రాబాదు పేరుకు మాత్రమే గ్రేటర్ హైద్రాబాదు తప్ప గ్రేటర్ హైద్రాబాదుకు కాలవసినటువంటి వాటితో ప్రభుత్వం ఆలోచన చేసి ముందుచూపు లేకుండా వనేవే చేయడంతోటి అనేక రకాలుగా పరిక్షలకు హాజరు కావలసిన పిల్లలు స్పెషల్ పర్మిషన్ తీసుకొని పరిక్షలకు రావలసిన పరిస్థితి నిన్న ఏర్పడింది. సమగ్ర కార్యచరణ ప్రణాళిక రూపొందించి నగర ప్రజాప్రతినిధులతో చర్చించి దీన అభివృద్ధి కోసం ప్రయత్నం చేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నా ను.

శ్రీ కోనేరు రంగారావు:అధ్యక్షా, ఈ కార్యక్రమాలు కూడా ప్రజల సౌకర్యం కోసం జరుగుతున్నాయి. తాత్కాలింగా కొన్ని ఇబ్బందులు వస్తాయి. దానికి తోడు వర్షం వచ్చింది . అందుచేత నోట్ చేసుకున్నాను. అధికారులతో చర్చించి ఆ అసౌకర్యాన్ని చాలా తక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు): అధ్యక్షా, పాడేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ సిమెంటు బస్తాలు తరలిస్తున్న లారీ మార్చి 7వ తారీఖున ప్రమాదానికి గురైనది. ఆ లారీలో ప్రయాణిస్తున్న బూర్జా గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్దిదారుల్లో 6 గురు గిరిజనులు చనిపోయారు. మిగతా 4గురికి కాళ్లు చేతులు విరిగి విశాఖపట్టణం కెజిహెచ్‌లో చికిత్స పొంతున్నారు.

ఉ. 11.00

వీరందరూ నిరుపేద వారే, చనిపోయిన వారిలో భార్యభర్తలు కూడా వున్నారు. ఈ కారణంగా వారి పిల్లలు అనాధలు అయ్యారు. అందు చేత వారి భవిష్యత్తు విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. లారీ ప్రమాదంలో మరణించిన గిరిజనులకు రూ.2,00,000 చొప్పున, అంగ వైకల్యానికి గురైన వ్యక్తులకు రూ. 1,00,000 చొప్పున ముఖ్య మంత్రి గారి సహాయ నిధి నుంచి ఎక్స్‌గ్రేషియా అందించాలని, తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి నేదురుమల్లి రాజ లక్ష్మి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధింత మంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లి సమాధానం తెలియజేస్తాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి నిన్న జరిగిన యస్‌యస్‌సి పరీక్షల గురించి, ఈ రోజు జరుగుతున్న యస్‌యస్‌సి పరీక్షల గురించి మనవి చేస్తున్నాను. భారీ వర్షాల వలన పిల్లలు నీళ్లలో క్రింద కూర్చొని పరీక్షలు వ్రాయడం , వారికి నిజంగా కష్టం అయిపోయింది. వాళ్ల తల్లిదండ్రులకు కూడా చాలా కష్టం అయిపోయింది. దయచేసి వాళ్ల విషయంలో మరల పరిశీలించి, వాళ్లకు గ్రేస్ మార్కులు వేసి, తర్వాత మన రాష్ట్రంలో ముఖ్యంగా ఏదైతే వున్నదో ఎప్పుడు చూసిన 27 శాతం, 29 శాతం, 30 శాతం యస్‌యస్‌సి పరీక్షల ఫలితాలు వస్తున్నాయి. దాని గురించి ఎప్పుడు కూడా మనం విచారించడం లేదు. ఏదైతే తక్కువ ఫలితాలు వస్తున్నాయో, ఇది ప్రభుత్వ పాఠశాలలో గ్రామీణ బీద విద్యార్థులే ఆ తక్కువ శాతానికి గురై నష్టపోతున్నారు. ఫలితాల విషయంలో కూడా ఎప్పుడైతే మనం టీచర్స్‌ను ఇవ్వకుండా, బ్లాక్ బోర్డును, చాక్‌పీసులను కూడా ఇవ్వకుండా, వాళ్ల ఉత్తీర్ణతా శాతాన్ని అడగడం చాలా అన్యాయం. ఈ రోజు పిల్లలు నీళ్లలో కూర్చొని పరీక్షలు వ్రాస్తున్నట్లుగా వార్తా పత్రికలలో మనమంతా చూస్తున్నాము.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు చెప్తుతారు.

శ్రీమతి నేదురుమల్లి రాజ లక్ష్మి: అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. ఇవన్నియూ కూడా పదే పదే రిపీట్ అవుతున్నాయి. వాటి మీద వెంటనే చర్యలు తీసుకొనే విధంగా సంబంధింత మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి (బోధన్): అధ్యక్షా, అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మీ ద్వారా మంత్రి గారి దృ ష్టికి తీసుకొని పోతున్నాను. ఏదైతే అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ మనకు గత 25 సంవత్సరాల నుంచి tailendకు నిజాం సాగర్ కెపాసిటీ తగ్గిన తర్వాత, గతంలో టిడిపి ప్రభుత్వం మాజీ ముఖ్య మంత్రి చంద్రా బాబు నాయుడు గారి ప్రభుత్వం వున్నప్పుడు 6 మండలాల ప్రజలు, వారి దృష్టికి తీసుకొని వచ్చి మాకు tailends వున్నాయి. మా భూములను కాపాడండి. మా భూముల్లో పంటలు పండించే విధంగా చేయండని, వారి దృష్టికి తెచ్చిన తర్వాత వారు 1998-1999 సంవత్సరములో అలీసాగర్ లిఫ్ట్‌కు పౌండేషన్ వేసి ఆ తర్వాత 5 సంవత్సరాలలో ఒక రూపాయి ఖర్చు పెట్టకుండా, మరల 2003-2004 సంవత్సరములో కేవలం రూ. 8 కోట్లు ఇచ్చి, కేవలం ఛానల్స్ ఇచ్చారు. అవన్నియూ, దృష్టిలో పెట్టుకొని రాజ శేఖర రెడ్డి గారు ముఖ్య మంత్రి అయిన తర్వాత, అక్కడ ప్రజా ప్రతినిధులు మరియు రైతు సంఘ నాయకులు వచ్చి గత 6, 7 సంవత్సరాల నుంచి మాకు

అలీసాగర్ లీఫ్ట్‌కు ఫౌండేషన్ వేశారు, గానీ, ఎటువంటి పనులు చేపట్టలేదని ముఖ్య మంత్రి గారికి విన్నవించుకున్న తర్వాత, ముఖ్య మంత్రి గారు వెంటనే అధికారులతో మాట్లాడి, ఆ రోజు ఎస్టిమేషన్స్ చేయించి రూ. 263 కోట్లతో అలీసాగర్ లీఫ్ట్ ఇరిగేషన్ 6 మండలాలకు చేయించారు. అదే విధంగా 52, 54 వేల ఎకరాలకు సాగు నీరు వచ్చే విధంగా, ఆ రోజు చేయడం జరిగింది. ఆ తర్వాత ఎటువంటి ఆలస్యం కాకుండా, ముఖ్య మంత్రి గారు 3 సంవత్సరాలలోపే ఆ రైతులను ఆదుకొనే విధంగా 6 మండలాలకు నీరు ఇచ్చి ఇది రెండవ పంట అధ్యక్షా, మొన్న 40 ఎకరాలకు సాగు నీరు ఇచ్చి, కనీసం 40 ఎకరాలలో tailends రైతులు 25 సంవత్సరాల నుంచి పంటలు పండించుకోవడం లేదో, ఆ రైతులు ఈ రోజు మనం ఏదైతే గోదావరి నుంచి అలీసాగర్ లీఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 40 ఎకరాలలో పంట పండించుకున్నారో, దానికి కనీసం వాళ్లు రైతులు చెప్పిన మాటలు ఇవి. మాకు ఈ సంవత్సరం 70 కోట్ల రూపాయల పంట పండుతున్నాదని చెప్పుతున్నారు. ఈ విధంగా ఆ రోజు ముఖ్య మంత్రి గారు కూడా దానిని నిర్లక్ష్యం చేయకుండా, ఆ ప్రాజెక్టు పని చేపట్టినప్పుడు ఆ కోసిలి దగ్గరనే సెక్రటరీలతో గాని, ఐఏయస్ అధికారులతో గాని, వీటిని బట్టి మరి తొందరగా చేయించి, ఆ రోజు ఆ మీటింగ్‌లో కూడా అలీసాగర్ లీఫ్ట్ ఇరిగేషన్ బాగు అవుతుందని కొందరు సర్పంచులు అక్కడ వినతి పత్రాలు చేసి .........

మిస్టర్ స్పీకర్ః సుదర్శన్ రెడ్డి గారు అక్కడ నిదానం అవుతోందని చెబుతున్నారు. ఇక్కడ కూడా నిదానం అవుతోంది, ముగించండి.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డిః అధ్యక్షా, లేక లేక అవకాశం వచ్చింది. కొద్దిగా సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డిః ఆ రోజు ముఖ్య మంత్రి గారి దృష్టికి వచ్చిన తర్వాత గత 20 సంవత్సరాల నుంచి కెనాల్స్ కూడా మరమ్మత్తులు చేయలేదని చెప్పితే, అదే రోజు ముఖ్య మంత్రి గారు అధికారులతో ఎస్టిమేషన్స్ చేయమని చెప్పిన తర్వాత రూ. 18 కోట్లతో కెనాల్స్ మరమ్మత్తులు చేయించారు. ఆ రోజు అలీసాగర్ లీఫ్ట్ ఇరిగేషన్ అయితే, ఈ రోజు 6 మండలాల్లో పంటలు పండించుకుంటున్నాము. అదే విధంగా ఈ అలీసాగర్ లీఫ్ట్ ఇరిగేషన్‌లో సార్, నిజామాబాద్‌కు సంబంధించిన తాగు నీరు కాని, బోధన్‌కు సంబంధించిన తాగు నీరు కాని, అక్కడ అలీసాగర్‌కు రిజర్వాయర్‌లో మనకు అవకాశం వుంది, కాబట్టి మొన్ననే ముఖ్య మంత్రి గారు మా నిజామాబాద్‌కు వచ్చినప్పుడు ఈ అలీసాగర్ bund strengthen చేయండి. strengthen చేస్తే, రెండు మునిసిపాలిటీకి ఒక కార్పొరేషన్ నిజామాబాదుకు, బోధన్ మునిసిపాలిటీకి తాగడానికి ఎటువంటి ఇబ్బంది వుండదని, ముఖ్య మంత్రి గారికి చెప్పడం జరిగింది. అధ్యక్షా, అది ఒకటి చెప్పిస్తే మాకు తాగడానికి, మా పంటలకు ఏమి ఇబ్బంది రాదు. మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి నేదురుమల్లి రాజ లక్ష్మిః అధ్యక్షా, గౌరవ సభ్యులు సుదర్శన్ రెడ్డి గారు చెప్పిన అలీసాగర్ లీఫ్ట్ ఇరిగేషన్ విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ యం. మహీధర్ రెడ్డి (కందుకూరు)ః అధ్యక్షా, గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు రైతాంగం మరొకసారి తీవ్రంగా నష్టపోయింది. ముఖ్యంగా 10, 15 రోజులలో కోతకు వస్తున్న వరి, కొంత మంది

రైతులు పంట చేతికి వస్తుందనే ఆనందములో వున్న తరణంలో ఈ భారీ వర్షాల వల్ల పంట పూర్తిగా నీట మునిగిపోయింది. ఈ రోజు రైతుకు ఒక రూపాయి కూడా చేతికి వచ్చుట లేదు. ఒక ప్రక్క ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శనగ పంట వేసిన రైతు పూర్తిగా దెబ్బతింటే, ఇప్పుడు కురుస్తున అకాల వర్షాలకు వరి ధాన్యం వేసిన రైతులు కానివ్వాండీ, అలాగే మిర్చి పంట వేసిన రైతులు కానివ్వండీ, అలాగే వేరు శనగ పంట వేసిన రైతులు కానివ్వండీ పూర్తిగా నష్టపోవడం జరిగింది. అలాగే, ఉద్యాన వన శాఖకు సంబంధించి ముఖ్యంగా కందుకూరు ప్రాంతంలో మామిడి పంట వేసిన రైతులు నష్టాన్ని చవి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. కేవలం రెండు నెలల కాలంలో అటు మెట్ట పంట రైతులకు సంబంధించి శనగ పంట దెబ్బతినడం, ఇప్పుడు చేతికి వస్తున్న వరి పంట దెబ్బతినడం వల్ల రైతులు కొలుకోలేని స్థితిలో వున్నారు. దీని మీద వెంటనే స్పందించి ప్రభుత్వం తగు సహాయక చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా ఈ తడిసిన ధాన్యం ఏదైతే కల్లాలలో వున్న ధాన్యం ఇంటికి వచ్చే తరుణంలో జరిగిన అనుకోని సంఘటనకు రైతులకు యఫ్‌సిఐ ద్వారా తడిసిన ధాన్యం కొనుగోలు చేయించే విధానాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టాలని, అలాగే తడిసినపప్పు ధాన్యాలను స్పైసెస్ బోర్డు ద్వారా కొనుగోలు చేయాల్సిందిగా ప్రభుత్వం చర్యలు తీసుకొవాలని కోరుతున్నాను. అలాగే, ముఖ్యంగా కందుకూరు ప్రాంతంలో ఈ రెండు నెలల కాలంలో కురిసిన అకాల వర్షాలకు తమలపాకు తోటల రైతాంగం పూర్తిగా దెబ్బతిన్నారు. సుమారు రూ.40,000 నుంచి రూ. 50,000 కేవలం అర ఎకరాకే ఖర్చు పెట్టి సాగుబడి చేస్తున్న ఈ పంటలు దెబ్బతిన్న తరుణంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధింత అధికారుల ద్వారా పంట నష్టం గురించి వివరాలు తెప్పించుకొని తగిన సహాయాన్ని రైతాంగానికి అందచేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి నేదురుమల్లి రాజ లక్ష్మిః అధ్యక్షా, గౌరవ సభ్యులు మహీధర్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధింత వ్యవసాయ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లి సరైన వివరాలు తెలియజేయడం జరుగుతుంది.

ఉ.11.10

## అర్జీల సమర్పణ

శ్రీ చాడ వెంకటరెడ్డిః అధ్యక్షా, కరీంనగర్ జిల్లా, ఇందుర్తి నియోజకవర్గంలోని ఉస్మాబాద్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అర్జీని సమర్పిస్తున్నాను.

(అర్జీ సమర్పించడమైనది)

శ్రీమతి పడాల అరుణః ఇది ఫించనర్లకు సంబందించిన అర్జీ. పీఆర్సీలోని వారికి చాలా నష్టాలు జరుగుతున్నాయి. దాని విషయమై అర్జీని సమర్పిస్తున్నాను.

(అర్జీ సమర్పించడమైనది)

శ్రీ జి.కిషన్‌రెడ్డిః ఉర్దూ ఫజిల్ అనే కోర్సుకు బోర్డ్ ఆఫ్ ఇంటర్‌మీడియట్ ఇస్తున్నరికగ్నిషన్‌ను రద్దు చేయడం వల్ల ఇబ్బంది అవుతోంది. దాని విషయమై అర్జీని సమర్పిస్తున్నాను.

(అర్జీ సమర్పించడమైనది)

శ్రీ జి.దేముడు ః కరీంనగర్ జిల్లా, ఇందుర్తి నియోజకవర్గంలోని కోహెడ మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల, విద్యార్థులు దూర ప్రాంతాలు వెళ్లలేక మధ్యలోనే చదువులు మానేస్తున్నారు. అందులో ఎక్కువ శాతం బాలికలు ఉన్నారు. దాని విషయమై అర్జీని సమర్పిస్తున్నాను.

(అర్జీ సమర్పించడమైనది)

శ్రీ ఏ.ఎస్.మనోహర్ (చిత్తూరు)ః ఇది రిటైర్డ్ ఆర్మీ పీపుల్ మరియు రెండవ వరల్డ్ వార్‌లో చనిపోయిన వ్యక్తులకు మరియు ఆర్మీలో పనిచేసి రిటైర్ అయ్యి బ్రతికి ఉన్న వ్యక్తులకు ఫించన్ పెంచమని అర్జీని సమర్పిస్తున్నాను.

(అర్జీ సమర్పించడమైనది)

మిస్టర్ స్పీకర్ః మీరు మీ అర్జీలను తెలిపితే ఇది అర్జీల కమిటీకి వెళుతుంది. పిటీషన్ కమిటీలో వివరంగా చర్చ జరుగుతుంది. The spirit is to mention it .

శ్రీ జె.రంగారెడ్డిః మా నియోజకవర్గంలో ప్రజల భాగస్వామ్యంతో 25 సంవత్సరాల నుండి డిగ్రీ కాలేజ్ నడుపబడుతోంది. ఇప్పటివరకూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు. ఈ విషయం అనేక సార్లు గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా తెలిపాము. దాని విషయమై అర్జీని సమర్పిస్తున్నాను.

(అర్జీ సమర్పించడమైనది)

MR.SPEAKER: Yes, Please forward it. Now Statement by the Hon'ble Chief Minister.

## వివరణ

## మత్స్యకారులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కొరకు ప్రభుత్వం తీసుకున్న నిర్దుష్ట చర్యలను గురించి.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, మత్స్యకారులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కొరకు ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్దిష్ట చర్యల గురించి ప్రభుత్వం తరపున ప్రకటన చేస్తున్నాను.

చేపలు పట్టుకొనే వృత్తిలో జీవనం సాగించే మత్స్యకారులు, వారి కుటుంబ సభ్యుల ఇబ్బందులను నివృత్తి చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇతర చర్యలతో బాటు కొన్ని నిర్దిష్టమైన చర్యలు తీసుకొనడమైనది.

1.(ఎ) భారత ప్రభుత్వ కేంద్ర ప్రతిపాదిత పథకము (50 శాతం రాష్ట్రప్రభుత్వము ప్రీమియం చెల్లింపు ) క్రింద జాతీయం చేయబడిన ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన మత్స్య కారుల కుటుంబానికి రు.50,000/- లు ఆర్థిక సహాయము అందించుచున్నది. భారత ప్రభుత్వము ఈ భీమా మొత్తమును రు.50,000/- ల నుండి రు.1,00,000/- లకు 2008 సంవత్సరం నుండి పెంచుటకు నిర్ణయించినది (ఈ పథకము అమలు చేయు తేదీ నిర్ణయించవలసి యున్నది.)

ఇంతలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పైన పేర్కొన్న రు.1,00,000/- లకు అదనంగా మరియొక లక్ష రూపాయులు ఎక్స్‌గ్రేషియా గా చెల్లించుటకు నిర్ణయించమైనది. ఇది తేది 1.4.2008 నుండి అమలు లోనికి వస్తుంది.

ఈ పథకము ద్వారా 4,02,742 మంది క్రియాశీలక మత్స్యకారులు లబ్ధి పొందుతారు. ఈ పెంపుదల కొరకు మత్స్యకారులు చాలా కాలము నుండి కోరుతున్నారు. ఈ పెంపుదల చనిపోయిన మత్స్య కారుల కుటుంబ సభ్యులకు ఎంతో ఊరట కలిగిస్తుంది.

1.(బి) ఇప్పటివరకు కనబడకుండా పోయిన మత్స్యకారుల కుటుంబ సభ్యులకు భీమా మొత్తము అందించడంలో జరుగుతున్న జాప్యము వలన వారు ఎన్నో ఇబ్బందులు పడుచున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కనబడకుండా పోయిన మత్స్యకారుల కుటుంబాలకు కూడా ఒక్కొక్కరికి రు. 1,00,000/- ల ఎక్స్‌గ్రేషియా చెల్లింపు వర్తింపచేయడానికి నిర్ణయించింది ఇది తేదీ 1.4.2008 నుండి అమలులోనికి వస్తుంది.

ఎక్స్ గ్రేషియాలో 10 శాతము అనగా రు.10,000/- లు వెంటనే చెల్లించడము జరుగుతుంది. మిగిలిన 90 శాతం అనగా రు. 90,000/- ఒక సంవత్సరము తర్వాత ప్రభుత్వ ఉత్తరువులు నెం.54, పశుసంవర్ధన, పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ తేది. 30.01.2008 లో పేర్కొన్న నియమ నిభంధనలు అనుసరించి చెల్లించబడును.

చనిపోయిన మత్స్యకారుల కుటుంబాలు ఇబ్బందులు పడకుండా వుండడానికి గాను ఈ నిర్ణయం తీసుకోబడింది. ఇంతేగాక, మత్స్యశాఖ ద్వారా ఇన్సూరెన్స్ కుపెనీలపై క్లైయిములు చెల్లించడానికి దావాలు వేయడము జరుగుతుంది. చనిపోయున మత్స్యకారుల కుటుంబాలకు క్లైయిములు పరిష్కారము అయిన తర్వాత వచ్చే ఇన్సూరెన్స్ మొత్తము కూడా చెల్లించడము జరుగుతుంది.

1.(సి) చనిపోయిన మరియు కనపడకుండా పోయిన 214 మంది మత్స్యకారుల భీమా క్లైయిములు ఒక్కొంటికి రు.50,000/-లు చొప్పున భీమా కంపెనీల వద్ద 1997-98 సంవత్సరము నుండి పరిష్కారం కాకుండా వున్నది. భీమా కంపెనీలు క్లైయిములు పరిష్కారము చేయుటలో సంబంధం లేకుండా రు.1.07

కోట్లను వెచ్చించి ఈ 214 మంది క్లెయిముల పరిష్కారానికి భీమా మొత్తానికి సరిపడ రు.50,000/- లను ఎక్స్ గ్రేషియా గా చెల్లించుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది.

2. మత్స్యకారులకు మరియు మత్స్యకారుల సహకార సంఘాలకు మత్స్యశాఖ మరియు ఆంధ్రప్రదేశ్ మత్స్య సహకార సంఘముల ఫెడరేషన్ ద్వారా 1982 నుండి ఋణ సదుపాయం కలుగ చేసియున్నది. వివిధ కారణాల వలన మత్స్యకారులు ఈ ఋణములు చెల్లించలేక పోవుచున్నారు.

మత్స్యకారుల కుటుంబాల సంక్షేమమే ఈ ప్రభుత్వం యొక్క ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధికై నిరంతరము పాటు పడుచున్నది. ఋణగ్రస్తులైన 28,270 మంది మత్స్యకారులను అప్పుల బారినుండి విముక్తి కలిగించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రు.40.70 కోట్ల మొత్తము బకాయిలను రద్దు పరచుటకు నిర్ణయించడమైనది.

3. మత్స్యకారులు సముద్రంలో వేటకు ఉపయోగించే మర పడవలు మరియు మోటారు పడవలకు వినియోగించు డీజిల్‌పై అమ్మకము పన్ను మినహాయింపు (రు.6.03 లీటరు ఒక్కింటికి) ఇవ్వబడుచున్నది. ఈ పథకము అమలులో మిగిలియున్న క్లెయిముల మొత్తము రు. 10.24 కోట్లను విడుదల చేయడానికి ప్రభుత్వము నిర్ణయము తీసుకున్నది.

అధ్యక్షా, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మత్స్యకారుల యొక్క ప్రత్యేకమైన అభివృద్ధి కోసమై చాలా కార్యక్రమాలు చేసింది. ఉదాహరణకు, గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో, అంతకుముందు నాలుగు సంవత్సరాల కంటే దాదాపు రెట్టింపు బడ్జెట్‌ను మత్స్యకారులకు కేటాయించడం జరిగింది. 2001 నుండి 2004 సంవత్సరం వరకు మత్స్యకారులకు సంబంధించి మొత్తం బడ్జెట్ రు.77,98,00,000 . 2004 నుండి 2008 వరకు రు.152,48,00,000 ఖర్చు చేయడం జరిగింది. అంతకు ముందు నాలుగు సంవత్సరాల కంటే రు. 74,50,00,000 ఎక్కువ ఖర్చు చేయడం జరిగింది. దాదాపుగా 98 శాతం ఎక్కువగా ఖర్చు చేయడం జరిగింది. గతంలో ప్రభుత్వాలు చేప పిల్లల సరఫరా గురించి ఆలోచించలేదు. చేప పిల్లల ఉత్పత్తి కొరకు, సకాలంలో చేపలను రిజర్వాయర్లలో వదలడం వంటి పనులు చేయలేదు. అందువల్ల రిజర్వాయర్లలో చేపల ఉత్పత్తి బాగా తగ్గిపోయింది. ఈ పరిస్థితిని గమనించి 2006-07 సంవత్సరంలో రు.1,25,00,000 విలువ కలిగిన చేపపిల్లలు, 2007-08 సంవత్సరంలో రు. 3,37,00,000 విలువ గల చేపపిల్లలను రిజర్వాయర్లకు సరఫరా చేయడమైనది.

E.11.20

ఇందువల్ల పూర్తి స్థాయి ఉత్పత్తి మరియు తల్లి చేపల పెంపుదల జరిగింది. అధిక దిగుబడి వల్ల మత్స్యకారులు తగినంత జీవనోపాధి పొంది పని కొరకు వలస పోవడం తగ్గిపోయింది. చెరువుల్లో, కుంటల్లో చేప పిల్లల్ని వదిలిపెట్టడం అన్నది మామూలుగా గవర్నమెంట్ నుండి చేసేదే కాకుండా, మత్స్యకార సహకార సంఘాలకు సబ్సిడీపై చేప పిల్లల్ని సరఫరా చేసే పథకం కూడా ఇంతకు ముందు అమల్లో లేదు. అయితే, ఈ పథకాన్ని, 2006-07 వ సంవత్సరంలోనే రూ. 100 లక్షలు, మరియు 2007-08వ సంవత్సరంలో 50 శాతం సబ్సిడీపై

చేప పిల్లలు సరఫరా చేయబడ్డాయి. దీని వల్ల మత్స్యకార సహకార సంఘాల్లో వారికి సంబంధించిన జీవన విధానాలు బాగా బాగుపడ్డాయి. వారికి ఆర్థికపరమైన మేళ్లు బాగా ఎక్కువుగా జరిగాయి.

అదే విధంగా, హైదరాబాద్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో National Fisheries Development Board ను 2006 వ సం.లో ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సంబంధించి అయిదు ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చింది. 2008-09వ సంవత్సరంలో ఈ బోర్డు ద్వారా 100 ఎకరాలకు పైబడిన నీటి విస్తీర్ణంలో గల 3076 చెరువుల్లో పెద్ద చేప పిల్లల్ని వదలడానికి రూ. 27.09 కోట్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఈ సంవత్సరం అంటే, 2008-09వ ఆర్థిక సంవత్సరంలో ఈ రూ. 27 కోట్లు విలువ గల చేప పిల్లల్ని పెద్ద పెద్ద చెరువుల్లో వదిలే ప్రయత్నం చేస్తున్నాము. ఇది కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే సహాయం. నేను ఇంతకు ముందు చెప్పినట్లు , సామూహిక బీమా పథకాన్ని ఇప్పటి వరకు కేవలం రెండు లక్షల మందికే వర్తింప చేస్తూ ఉండగా, ఇప్పుడు 4,02,742 మందికి వర్తింప చేయబోతున్నాము. దీనికి సంబంధించి ఇంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 14 లక్షలు మాత్రమే ప్రీమియం చెల్లించేది. ఇప్పుడు దాన్ని రెట్టింపు చేయడం కూడా జరుగుతోంది. దీనికి సంబంధించి ఇంతకు ముందు ఏమేమి మేలు చేశామో చెప్పడం జరిగింది. మంచి నీటిలో చేపలు పట్టడం, మత్స్యకారులకు వలలు మరియు తెప్పలు మొదలైన పని ముట్లు కూడా సరఫరా చేసే కార్యక్రమం ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు. 2007-008వ సంవత్సరంలో ఒక కోటి 54 లక్షల రూ.లను 50 శాతం సబ్సిడీపై 6160 మత్స్యకారులకు వలలు మరియు తెప్పలు సరఫరా చేయడం జరిగింది. అట్లాగే సముద్ర తీర మత్స్యకారులకు పడవల యాంత్రీకీకరణ కోసం ఇన్‌బోర్డు మోటార్ల సరఫరా, ఇంతకు ముందు ఎప్పుడూ అమలుపరచకపోతే, 2007-08వ సంవత్సరంలో 300 పడవల యాంత్రీకీకరణ కోసం యూనిట్ ఒక్కింటికి రూ. 20 వేలు చొప్పున, 60 లక్షల రూ.లు ఖర్చు చేయడం జరిగింది.

అదే విధంగా మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు ఇంతకు ముందు అయితే కేవలం రూ. 11 లక్షల రివాల్వింగ్ ఫండ్‌ను 2003-04 సంవత్సరంలో ఒక్కొక్క సభ్యురాలికి రూ.1000 చొప్పున ఇస్తే, 2007-08 సంవత్సరంలో మహిళా మత్స్య మిత్ర పథకం కింద మహిళా మత్స్యకారులను స్వయం సహాయక బృందాలుగా ఏర్పరచి, సభ్యురాలు ఒక్కొక్కరికి రూ. 5 వేలు చొప్పున, 110 లక్షల రూ.లు, ముఖ్యమంత్రి పథకం కింద రూ.100 లక్షలు, సాధారణ బడ్జెట్‌లో మరో రూ.10 లక్షల సహాయం కూడా అందచేయడం జరిగింది. ఇది కాక, ఈ పథకం ద్వారా సభ్యులకు అధిక వడ్డీల బారి నుండి బయటపడేలా చేస్తున్నాము ఈ డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ పథకం అమలు చేయడం ద్వారా. నెలకు 20 రోజులపాటు పని కల్పించే ఏర్పాటు కూడా చేస్తున్నాము. దీని వల్ల మహిళలకు ఆర్థిక క్రమశిక్షణ వస్తోంది. ఆహార భద్రత కూడా కల్పించే ప్రయత్నం చేస్తున్నాము. వాళ్ల పిల్లలు చదువుకునేందుకు ప్రోత్సహిస్తున్నాము. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించేటటువంటి సామాజిక మేళ్ళు, ఆర్థిక, సామాజిక, మానసిక, సాధికారత కల్పించడం కూడా చేస్తున్నాము అధ్యక్షా.

మత్స్యకారులు సామాజిక మరియు వృత్తిపరమైన లావాదేవీలు జరుపుకొనుటకు, చెరువులపై ఆధారపడిన మత్స్యకారులకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు. 2007-08 సంవత్సరంలో చెరువులపై ఆధారపడిన మత్స్యకారులకు కమ్యూనిటీ హాళ్లను ఒక్కింటికి రూ. 5 లక్షలు చొప్పున 80 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కూడా చేపట్టడం జరిగింది. అట్లాగే సముద్ర తీర ప్రాంత మత్స్యకారులకు

కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం ఇంతకు ముందు విస్తరించబడలేదు, మేము వచ్చిన తర్వాత ఒక్కొక్క కమ్యూనిటీ హాల్‌కు 5 లక్షల రూ.లతో 50 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కూడా చేపట్టడం జరిగింది.

డీజిల్ ఆయిల్ సబ్సిడీ విషయానికి వస్తే, మర పడవలు ఒక్కొంటికి నెలకు 1000 లీటర్లపైన సేల్స్ ట్యాక్స్ మినహాయింపు గతంలో ఉండేది. మేము వచ్చిన తర్వాత, గడిచిన రెండు సంవత్సరాల్లో మర పడవలు ఒక్కొంటికి 3 వేల లీటర్ల వరకు సేల్స్‌ట్యాక్స్ మినహాయింపు ఇస్తున్నాము. ఒక్కొక్క లీటరుపైన రూ. 6.03 మినహాయింపు ఉంటుంది. అట్లాగే మోటారు పడవలు ఒక్కొంటికి 100 లీటర్ల డీజిల్ ఆయిల్‌పై ఇంతకు ముందు సేల్స్‌ట్యాక్స్ మినహాయింపు ఉంటే, గడిచిన రెండు సంవత్సరాలుగా దాన్ని 200 లీటర్లకు పెంచడం జరిగింది. రైతు ఆత్మహత్యల్ని నివారించడానికి రాష్ట్రంలోని 16 జిల్లాల్లో ప్రధాన మంత్రి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందచేసే విషయంలో కూడా ఈ డిపార్టుమెంట్‌కు సంబంధించి 2006-07 మరియు 2007-08 సంవత్సరాల్లో రూ. 5 కోట్లు ఖర్చు చేసి 500 హెక్టార్లో చెరువుల నిర్మాణం చేసి, లబ్దిదారులకు అదనపు ఆదాయం కూడా కల్పించాం.

చాలా మంది మత్స్యకారులు వేటకు సముద్రంలోకి వెళ్లినపుడు, వాతావరణ అననుకూల పరిస్థితుల వల్ల గల్లంతు అవుతుంటారు. ఆ విధంగా ఎప్పుడైనా మత్స్యకారులు మిస్ అయి వెనక్కి రాకపోతే, అంతకు ముందు ఉన్న నిబంధనల ప్రకారం, వారు చచ్చిపోయారనే నిబంధనలు లేవు కాబట్టి, వారికి నష్టపరిహారం కూడా ఇచ్చే పరిస్థితి లేదు. అయితే మేము అట్లా కాకుండా, పోయినసారి సునామీ వచ్చినపుడు స్పెషల్ ఎగ్జంప్షన్ ఇవ్వడం జరిగింది. కాబట్టి దాన్ని దృష్టిలో ఉంచుకుని యూనిఫామ్‌గా అందరికీ వర్తించే విధంగా ఏర్పాటు చేస్తున్నాము. ఎక్కడైన మత్స్యకారుడు గల్లంతు అయితే, తనకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయల్లో పది శాతం వెంటనే ఇస్తాము. మిగిలిన 90 శాతం తగు విధమైన indemnity bonds తీసుకుని సంవత్సరం తర్వాత ఇచ్చే ఏర్పాటు చేస్తాము. ఇక మిగిలిన లక్ష రూపాయలు ఇన్స్యూరెన్స్ కంపెనీ ఇస్తుంది. దానికి గాను రాష్ట్ర ప్రభుత్వం సగం ప్రీమియం, కేంద్ర ప్రభుత్వం సగం ప్రీమియం భరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఇన్స్యూరెన్స్ కంపెనీలు ఆ లక్ష రూపాయలు ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. కాబట్టి ఇంతకు ముందు మొత్తం మీద రూ. 50 వేలు చనిపోయిన వారికి గాని, గల్లంతు అయిన వారికి గాని వచ్చేది, ఈవేళ చనిపోయిన వారికి వెంటనే వచ్చే డబ్బు, ఇన్స్యూరెన్స్ కంపెనీ ద్వారా వచ్చే లక్ష రూపాయలు, సి.ఎం. రిలీఫ్ నుండి వచ్చే లక్ష రూపాయలు కాకుండా, మిస్ అయిన వాళ్లకు కూడా ఇన్స్యూరెన్స్ నుండి వచ్చేది దాని పద్ధతి ప్రకారం వస్తుంది అధ్యక్షా, కాని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సి.ఎం. రిలీఫ్ మటుకు 10 శాతం అయితే వెంటనే ఇచ్చి, మిగిలిన 90 శాతం సంవత్సరం లోపలనే ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము.

మొత్తం మీద అధ్యక్షా, దీనికి సంబంధించి ఈవేళ మేము చేసిన అనౌన్స్‌మెంట్‌కు సంబంధించి రూ. 53.62 కోట్లు అదనంగా ఖర్చవుతుంది. దీనికి కూడా దేవేందర్ గౌడ్‌గారికి గాని, మరొకరికి గాని పెద్ద అనుమానాలు వస్తాయి, బడ్జెట్‌లో కేటాయించలేదు, ఏ విధంగా మీరు ఇస్తారని. బీద వాళ్లకు అవసరమైన పరిస్థితి వచ్చినపుడు, బడ్జెట్‌లో కేటాయింపులు లేకున్నా, తప్పకుండా ఇచ్చే ఆనవాయితీ మా ప్రభుత్వానికి ఉంది. ఈ రూ. 53.62 కోట్లో ఇం ...ఇన్‌క్రీజ్‌డ్ ........ దానికి గాను రూ. 1.50 కోటి ఖర్చవుతుంది. Release of pending amount towards Sales Tax exemption to Mechanized and motored boats. చాలా కాలం నుండి పెండింగులో ఉన్న దానికి రిలీజ్ ఇవ్వడానికి రూ. 10 .24 కోట్లు, one time settlement of all pending claims of 214 missing fishermen దానికి సంబంధించి రూ.1.07 కోటి,

and waiving of loans extended to 28,270 fishermen మంది మత్స్యకారులకు సంబంధించిన ఋణాల మాఫీకి రూ. 40.72 లక్షలు మొత్తం రూ. 53.62 కోట్ల కమిట్‌మెంట్‌ను మత్స్యకారుల అభివృద్ధి గురించి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము.

ఉ. 11 . 30

ప్రభుత్వానికి పూర్తిగా చిత్తశుద్ధి ఉంది . పేదవర్గాలకు సంబంధించిన ప్రతి ఒక్కరికీ, ఎక్కడెక్కడ ఏ ఏ విధంగా ఎప్పుడు మేలు చేయగలుగుతామో వాటన్నింటినీ పరిశీలించి అమలుచేసే విషయంలో ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుందని మరొకసారి ఈ సభద్వారా రాష్ట్రప్రజలకు తెలియజేస్తున్నాను .

శ్రీ కె . అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) ః అధ్యక్షా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రేపు వచ్చేనెలకు నాలుగు సంవత్సరాలు అవుతుంది . ఈ నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులకు గానీ , బలహీనవర్గాలకు, ఎస్‌సి, ఎస్‌టిలు గానీ ముఖ్యమంత్రిగారికి గుర్తు రాలేదు . ఇంకొక ఆరేడు మాసాలలో ఎన్నికలు వస్తునాయి కాబట్టి మరొకసారి మోసం చేయాలని ఈ రోజు అసెంబ్లీని ఉపయోగించుకుని ప్రకటన చేస్తున్నారు .

మిస్టర్ స్పీకర్ ః అచ్చన్నాయుడుగారూ, on the statement if you want any clarifications-- ఏమన్నా క్లారిఫికేషన్ కావాలంటే అడగండి .

శ్రీ కె . అచ్చన్నాయుడు ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలాసేపు మాట్లాడారు . స్టేట్‌మెంట్‌తో పాటు అదనంగా సమాచారం ఇచ్చారు . నేను ఒకటే అడుగుతున్నాను . పేదవారిమీద, బలహీనవర్గాల , ఎస్‌సి, ఎస్‌టిలు, మత్స్యకారుల మీద ప్రేమ అభిమానం ఉన్నదని చెబుతున్నారు . ఈ విషయం నాలుగు సంవత్సరాల క్రిందట ఎందుకు మాట్లాడలేదు ? ఈ నాలుగు సంవత్సరాలలో ఈ రాయితీలు ఎందుకు ఇవ్వలేదు అని అడుగుతున్నాను . ముఖ్యమంత్రిగారు చెబుతున్న మాటలు వింటుంటే మేము ఫీల్డ్ స్థాయిలో, గ్రామీణ ప్రాంతాలలో మాకు శ్రీకాకుళం జిల్లా రాష్ట్రంలో సుదీర్ఘమైన తీరప్రాంతం కలిగివుంది . మీరు చెప్పిన విషయాలు మా జిల్లాలో ఎక్కడా అమలుజరగడంలేదు . నేను మంత్రిగారిని అడుగుతున్నాను . 2006 లో ఆంధ్రప్రదేశ్‌లో మనకు భారీగా సునామీ వచ్చింది . అప్పుడు చాలా దేశాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి, చాలా డబ్బు వచ్చింది . దానిని సక్రమంగా వినియోగించకుండా, కేంద్రం నుండి స్వచ్ఛంద సంస్థల నుండి వచ్చిన ధనాన్ని దారి మళ్లించారు . ఈ నాలుగు సంవత్సరాలలో మత్స్యకార గ్రామాలలో ఒక్క పాఠశాల మీరు ఇచ్చారా ? ఒక్క రెసిడెన్షియల్ స్కూలు కట్టారా ? ఒక్క కమ్యూనిటీ హాలు కట్టారా ? చాలా ప్రకటనలు చేస్తున్నారు . మత్స్యకారులు పడవలకు వినియోగించుకునే ఆయిల్‌మీద సబ్సిడీ ఇస్తున్నామని చెబుతున్నారు గానీ అసలు దానిని వినియోగించడానికి పడవలు లేవు . పాత బకాయిలు కొత్తగా మాపీచేశారు తప్ప ఈ నాలుగు సంవత్సరాలలో మత్స్యకారుల గురించి ఒక్క కార్యక్రమం చేయలేదు . ముఖ్యమంత్రిగారికి మీద్వారా మనవిచేసేది, వారు శ్రీకాకుళం జిల్లాలో పాదయాత్ర చేశారు . ఉదాహరణ చెబుతున్నాను . వారు పూర్తిగా సముద్రతీర ప్రాంతమంతా యాత్ర చేశారు .

ఆ రోజు రెండు హామీలు ఇచ్చారు . రేపు మేము అధికారంలోకి వస్తున్నాము . ఈ జిల్లాలో, రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులందరిని ఎస్‌టిలుగా మారుస్తామని ముఖ్యమంత్రిగారు మా జిల్లాలో స్పష్టంగా మత్స్యకారులకు హామీ ఇచ్చారు . ఆ వోట్లు తీసుకుని అధికారంలోకి వచ్చారు . రెండవది మా జిల్లాలో భావనపాడు ఫిషింగ్ హార్బర్ ఉంది . విశాఖపట్టణం నుండి పారా దీప్ వరకు అక్కడ భావనపాడు హార్బర్ ఒక్కటే ఉంది . చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రు . 4 . 5 కోట్లు వెచ్చించి దానిని కొంతవరకు అభివృద్ధి చేశాము . ఆ రోజు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న ముఖ్యమంత్రిగారు భావనపాడు ఫిషింగ్ హార్బరు ప్రాంతానికి వెళ్లి అక్కడ రాత్రి ఉండి, మేము అధికారంలోకి వస్తున్నాము . మత్స్యకారుల జీవనోపాధి హార్బర్‌తో జరుగుతుంది . గత ప్రభుత్వం చేయలేదు . మేము అధికారంలోకి వస్తే హార్మరు మళ్లీ నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు . వెంటనే రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత నేను ఒక లెటరు రాశాను . మా జిల్లాకు వచ్చి హామీ ఇచ్చారు .

మిస్టర్ స్పీకర్ ః వన్ మినిట్ ............

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, అచ్చన్నాయుడుగారు శ్రీకాకుళం జిల్లా వాస్తవ్యుడినని చెప్పారు . నాకు తెలిసి సముద్రతీరం చాలా ఎక్కువగా ఉంది . వారు ఒక పొరబాటు పడ్డారు సరిచేసుకోమని చెబుతున్నాను . సునామీ వచ్చింది 2004, డిసెంబరు, 6 వ తేదీ . 2004 లో వచ్చినదానికే ఇబ్బంది పడుతున్నాము . గోలగా ఉంది . మళ్లీ 2006 లో మరొక సునామీ వద్దు . వారు క్లారిఫికేషన్ కావాలంటే ఇవన్నీ ఇదివరలో జరుగుతున్న కార్యక్రమాలే . ఇదేదో గుదిగుచ్చి చెప్పారనీ ఏమీ లేదని అంటే, ఈ ప్రకటన విత్‌డ్రా చేసుకోమని కోరితే ఆలోచిస్తాము . వద్దు చేయవద్దు ఇదివరకే ఉన్నాయి అంటే మేము విత్‌డ్రా చేసుకుంటాము . మాకు అభ్యంతరం లేదు . సునామీకి కూడా పొరబాటుగా చెప్పారు . అది స్లిప్ ఆఫ్ టంగ్ అని చెప్పాను తప్ప జనార్థన రెడ్డిగారిలాగా నేను కేకలు వేయడంలేదు . తప్పు అని చెప్పాను . మేము చేసిన సదుపాయాలు డిజిల్ వెనక 1000 లీటర్లు ఇస్తే ఇప్పుడు 3000 వేల లీటర్లు చేశారు .

( అంతరాయం )

డా . ఎన్ జనార్థన రెడ్డి (నాగర్‌కర్నూల్) ః నేను ఏమి మాట్లాడాను ?

శ్రీ కె . రోశయ్య ః కూర్చుని ఏమి మాట్లాడుతున్నావో నాకు తెలియడం లేదు .

డా . ఎన్ . జనార్థన రెడ్డి ః తెలియకుండానే మాట్లాడుతున్నారా ?

శ్రీ కె . రోశయ్య ః సభా మర్యాద లేకుంటే ఎట్లా ? సభా మర్యాద మీకు లేకున్నా, ఇతరులకు ఉన్నాయి . ముఖ్యమంత్రిగారు మత్స్యకారులకు సంబంధించిన విషయంపైన ప్రభుత్వం చేసిన నిర్ణయాలు, వారి శ్రేయస్సు, సంక్షేమం దృష్టిలో పెట్టుకుని చేశాము . వాటిని అక్కరలేదు అని వారు అంటే ఒక మాట చెప్పండి, వద్దండీ బాగాలేదు , అక్కరలేదు వారి పరిస్థితి బాగుంది అని అంటే దాని గురించి సిఎం గారికి ఆలోచించమని నేను కూడా కోరుతాను . ఇంతకంటే వారికి క్లారిఫికేషన్ అవసరం లేదు . కూర్చుని రన్నింగ్ కామెంటరీ చేయడం మానివేయండి .

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డిగారూ, please be seated. This is a statement relating to the welfare of a section of the people. దీనిపైన ఏమన్నా కావాలంటే మాట్లాడండి .

డా . ఎన్ జనార్ధన రెడ్డి : వారి ప్రవర్తన మార్చుకోమని చెప్పండి .

MR.SPEAKER: Nothing can deviate the House from this point. It is a question of welfare of the people. Have you anything on this?

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, స్పీకరుగారిని, ఛైర్‌ను ఉద్దేశించి మాట్లాడేప్పుడు ఒక మెంబరు కూర్చుని స్పీకరుగారితో మాట్లాడుతున్నాను అని అనడం సంప్రదాయమా ? తమరి రూలింగ్ కావాలి . మేము కూడా నేర్చుకోవాలి . లేచినిలబడి మాట్లాడి స్పీకరుగారిని గౌరవప్రదంగా అడ్రస్ చేయడం మేము నేర్చుకున్నాము . ఆయన కూర్చుని రన్నింగ్ కామెంటరీ చేసి మీతో కాదు, స్పీకయతో మాట్లాడుతున్నాను అంటున్నాడు . ఇదెట్లా సార్ . దయచేసి ప్రొసీడింగ్స్‌ను హుందాగా నడుపుకుందాము . అచ్చన్నాయుడుగారు టైం తీసుకుని మాట్లాడుతున్నారు . ఏమన్నా అన్నామా ? మీరు కూడా టైం తీసుకుని మాట్లాడండి . అంతేకానీ ఈ రన్నింగ్ కామెంటరీ వలన ఉపయోగం లేదు అధ్యక్షా .

MR.SPEAKER: Atchannaidu Garu, have you anything specific on the statement?

శ్రీ కె . అచ్చన్నాయుడు : అధ్యక్షా, రోశయ్యగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . నేను పొరబాటుగా 2006 అని చెప్పాను . వారు సరిచేశారు . 2004 డిసెంబరు లో వచ్చింది . మీరు రద్దు చేయమంటారా అని చాలా వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు . నేను సూటిగా అడుగుతున్నాను . మీరు అధికారంలోకి నిన్న రాలేదు . నాలుగు సంవత్సరాలయింది . మొదట ఈ ఆలోచన ఎందుకు రాలేదు ? ఎన్నికలు వచ్చిన తరువాత ఈ ఆలోచన ఎందుకు వస్తుంది ? ఈ రోజు మీకు ప్రేమ పుట్టుకుని వచ్చిందా ? నాలుగు సంవత్సరాల నుండి ఈ రాష్ట్రంలో మత్స్యకారులు లేరా ? వారికి బాధలు లేవా ? వారి గురించి ఎప్పుడయినా ఆలోచన చేశారా ? ఈ రోజు చాలా వ్యంగ్యంగా ఏదో మీరు చేసేస్తున్నట్లుగా ప్రకటనలు చేస్తున్నారు . అది మీ భ్రమ . గ్రామీణ ప్రాంతాలలో ఒక్క కార్యక్రమం, నేను సవాలు చేస్తున్నాను . నాలుగు సంవత్సరాలలో ఏదయితే మత్స్యకారుల ఫెడరేషన్‌లు ఉన్నాయో వాటికి మీరు ఒక్కపైసా కూడా రిలీజ్ చేయలేదు . ఒక్కరికి ఒక్క లోన్ ఇవ్వలేదు . కొత్తగా ఒక్క పడవ ఇవ్వలేదు, వలలు ఇవ్వలేదు . 2004 లో మీరు చెప్పినట్లుగా సునామీ వచ్చి చాలా డబ్బులు రాష్ట్రానికి కేంద్రం నుండి , ఇతర రాష్ట్రాల నుండి స్వచ్ఛందసంస్థల నుండి కోట్ల రూపాయలు ఇచ్చారు .

ఉ.11.40

ఆ డబ్బును కూడా మీరు తినేసి, మత్స్యకారులకు అన్యాయం చేసి, ఇప్పుడేమో మేము ఏదో చేస్తున్నామని ప్రకటనలు చేయడం చాలా దారుణం. నేను కొత్త మాటలేమీ చెప్పడం లేదు. మా జిల్లాకు రాజశేఖర రెడ్డి గారు ప్రతిపక్ష నాయకులుగా వుండగా వచ్చినపుడు, అక్కడ వున్న మత్స్యకార గ్రామాలను తిరిగి

6 నెలల్లో నేను ముఖ్యమంత్రిని అవుతున్నాను, మత్స్యకారులను ఎస్‌టి లలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చారా లేదా అనేది చెప్పమనండి. అట్లాగే మాకున్న ఏకైక హార్బర్ భావనపాడు హార్బర్.

ఆ రోజు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లి కనిపించకుండా పోతున్న వారికి మా హయాంలో మేము కూడా ఇచ్చేవారం. నిబంధనల ప్రకారం 7 సంవత్సరాల వరకూ కనిపించకపోతే, మిస్ అయినట్లుగా నిర్ధారించి, రెవిన్యూ సర్టిఫికెట్ ఇచ్చి, లక్ష రూపాయలు కూడా ఇచ్చే వారం . మీరు తెలివిగా దానిని మార్చి కనిపించకుండా పోతే ముందు రు.10000 ఇచ్చి, సంవత్సరం తరువాత రు.90000 ఇస్తామని చెప్పడం సరి కాదు. ఎందుకంటే మీరు ముందర రు.10000 ఇస్తారు. సంవత్సరం తరువాత మీరు ఎటూ వుండరు. మీరు ఇచ్చే ఆ లక్ష రూపాయలు కూడా సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఇచ్చినా సరే, లేకపోతే ప్రత్యేకంగా బడ్జెట్‌ను ఇస్తే అది ఉపయోగంలోకి వస్తుంది.

అదే విధంగా మత్స్యకారులకు కట్టే ఇళ్లకు రు.25000 ఇస్తున్నారు. కాని మా రోజులలోనే రు.40000 ఇస్తే కూడా సరిపోయేది కాదు. వారు సముద్ర తీరంలో వుంటారు, కష్టమవుతుంది కాబట్టి వారు ఇళ్లు కట్టుకోడానికి రు.65000 ఇవ్వాలని మేము కోరుతున్నాము. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీని దృష్టిలో వుంచుకోవాలని కోరుతున్నాను. నేను మళ్లీ మళ్లీ మాట్లాడుతున్నానని అంటున్నారు కాని, మా జిల్లాకు అదే ఇంపార్టెంటు ఇష్యూ కాబట్టి మత్స్యకారులను ఎస్‌టిలుగా చేస్తామని ముఖ్యమంత్రిగారు గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, భావనపాడు హార్బర్‌ను 6 నెలల్లో పునరుద్ధరిస్తామని అన్నారు కాబట్టి ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి ప్రకటనను నేను సమర్థిస్తూనే కొన్ని సూచనలను చేయదలచుకున్నాను. మత్స్యకార సంఘాలకు మీరు ఇచ్చిన చెరువులు రద్దు చేయమని చెప్పినా రద్దు చేయడం లేదు. ప్రతి సంవత్సరమూ 10 శాతం చొప్పున లీజు మొత్తం పెరుగుతోంది. దానిని ఏమి చేయాలో ఆలోచించండి. అదే విధంగా ఇందాక మా తెలుగుదేశం సభ్యులు చెప్పినట్లుగా, మత్స్యకారులు కనిపించకుండా పోయిన సందర్భాలలో 10 శాతం మొత్తాన్ని ఇచ్చే విధంగా కాకుండా, మొత్తం రు.1.00 లక్షను ఒకటేసారి ఇప్పించే ఆలోచన చేస్తే బాగుంటుంది. ఎందుకంటే వారు ఎక్కువ సంఖ్యలో లేరు కాబట్టి, మీ ఖజానాపై ఎక్కువ భారం పడదు, వారు లిమిటెడ్‌గానే వుంటారు కాబట్టి మీకు అర్థిక భారం తక్కువగానే వుంటుంది కాబట్టి ఆ విషయం గురించి ఆలోచించండి.

అదే విధంగా మత్స్యకార సంఘాలలో బోగస్ సభ్యులకు సభ్యత్వం వుంటోంది. అర్హులైన వారికి వుండడం లేదు. బోగస్ సభ్యత్వాన్ని ఏరివేయాలంటే సాక్షాత్తు మంత్రి గారే స్టే ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా మేము పదే పదే చెబుతున్నప్పటికీ ప్రయోజనం కనిపించడం లేదు. అర్హత కలిగిన వారికి సభ్యత్వం వుండదు కాని ఎన్నడూ నీళ్లలో దిగని వాడికీ, కోటీశ్వరులుగా వుండే వారికీ సభ్యత్వం వుంటుంది, వారికి రుణాలు దొరుకుతాయి. ఈ విషయాన్ని ప్రభుత్వానికి పదే పదే చెప్పినా, అధికారులు మింగే కాడికి మింగి, కరెక్ట్ అని రిపోర్టు ఇస్తారు.

మీరు చేప పిల్లలకు రుణ సౌకర్యం ఇచ్చారు. కాని మధ్య దళారీలు వారిని దోచుకు తింటున్నారు. చేపల చెరువులకు వెళితే కిలో రు.12, 14, మాగ్జిమమ్ 20 రూపాయలకు కొంటున్నారు కాంట్రాక్టర్లు. సముద్ర

తీర ప్రాంతంలో సంగతి నేను చెప్పలేను కాని, మిగిలిన ప్రాంతాలలో కాంట్రాక్టర్ల గుప్పిట్లో వుంది. వారు కిలో రు.100 నుంచి రు.150 లకు అమ్ముతాడు. ఎవరైనా ఈ రేటు కంటే తక్కువకు తీసుకోడానికి వీలు లేదని ప్రభుత్వం ఒక కనీస మద్దతు ధరను నిర్ణయిస్తే బాగుంటుంది. లేదా ఆ కాంట్రాక్టరు అమ్ముకుంటే వచ్చిన రేటులో సగమైనా ఆ మత్స్యకారులకు ఇప్పిస్తే బాగుంటుంది.

అట్లాగే గంగవరంలో చాలా మంది మత్స్య కారులు ఇంకా ఇబ్బందులకు గురవుతున్నారు. దీని మీద మీరు ఒక నివేదికను తెప్పించుకోండి. నిరాశ్రయులై వున్న వారిని ఆదుకునే ప్రయత్నం చేయండి. మీరు రు.74 కోట్ల కార్యక్రమాలను ప్రకటించారు. అదేమీ దానమూ, ధర్మమూ కాదు. చేపలను ఎక్స్‌పోర్ట్ చేయడం వల్ల మీ ఖజానాకు విదేశీ మారక ద్రవ్యం రు.200 కోట్ల నుంచి రు.400 కోట్ల వరకూ వస్తుంది. మీరేమీ దానం చేయనక్కర లేదు, మా శ్రమ వుంది.

ఇక ముఖ్యమంత్రి గారు విద్యా విషయాలను గురించి చెప్పారు. మొత్తం వృత్తుల వారిని ఐడెంటిఫై చేసి వారికి కార్డులు ఇవ్వండి. అటువంటి వారికి అన్ని హంగులతో విద్యను అందించండి. నేను ప్రభుత్వానికి పదే పదే చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు అణగారిన వర్గాలకు సేవ చేస్తున్నానని ఒక మాట చెప్పారు. మేము డిమాండ్స్ మీద మాట్లాడేటపుడు ఎందుకు వాకౌట్ చేయాల్సి వచ్చింది ? నేత కార్మికులకు హడ్కో రుణాలను ఇచ్చే విషయంలో కొంచం ఆలోచించమని చెప్పాము. గీత కార్మికులకు ఫెడరేషన్ అప్పులు మిగిలి వున్నాయి, గొర్రెల పెంపకందారుల విషయంలో వారికి సంబంధించిన ఫెడరేషన్ నిద్ర పోయిందని చెప్పాను.

తరువాత, వృత్తిదారులకు సంబంధించిన మహిళలను గుర్తించి మత్స్య కార్మికులతో సహా వారికి గుర్తింపు కార్డులు ఇవ్వండి. స్వయం సహాయక సంఘాల మహిళలను మీరు కోటీశ్వరులను చేస్తున్నారు కదా. మా వృత్తిదారుల మహిళలకు ఆ రకంగా రుణాలను ఇప్పించి వారిని కూడా లక్షాధికారులుగా చేయండి. మీకు అందువల్ల పెద్దగా భారం పడదు. రోశయ్య గారు మాట్లాడుతూ ఇందాక అన్నారు, మీకు వద్దంటే చెప్పండని అన్నారు.

ఈ సందర్భంగా ఒక చిన్న మాట చెబుతాను. ఒక విధవరాలైన అత్తగారుంది. ఆమెకు కోడలు అన్నం పెట్టడం లేదు. కొడుకు ఇంటికొచ్చాక అన్నం తింటుండగా తనకు అన్నం పెట్టని విషయాన్ని కొడుక్కి చెప్పింది. తన తల్లికి ఎందుకు అన్నం పెట్టడం లేదని అతను భార్యను గట్టిగా దబాయించాడు. ఆ కోడలు తడకల దగ్గరకు వెళ్లి చిన్నగా అత్తగారి చెవిలో ' అత్తా, బొట్టు పెట్టుకుంటావా ' అని అడిగిందట. ఆ అత్తగారు విధవరాలు, బొట్టు ఎట్లా పెట్టుకుంటుంది ? ఆమె నాకు వద్దని గట్టిగా కసురుకుందట. చూడు, ఆమె వద్దంటోందని భర్తతో చెప్పిందట. కాబట్టి మీరు ఇస్తున్నది అర, కొరగా రు.74.00 కోట్లు. వారి నుంచి మీకు వస్తున్నది రు.300, రు.400 కోట్లు.

ఉ.11.50

డా. కె. రోశయ్య : వారు చెప్పిన సామెత ఆహ్లాదకరంగా, సంతృప్తికరంగా ఉంది. నేను వారిని ఉద్దేశించి అనలేదు. దీనిని సపోర్ట్ చేస్తూ మరికొన్ని కావాలని అడిగారు. అచ్చంనాయుడుగారు ఒక డేట్ పొరపాటు పడితే పడవచ్చు. హ్యూమన్ నేచర్. సరిదిద్దుకోవడం హ్యూమన్ నేచర్. మేము సదుపాయాలు ఇచ్చామంటే, వారికి అయిష్టంగా ఉందని వారి మాటలలో కనిపించింది. అందుకు వద్దుఅంటే

చెప్పమంటున్నాను. వారు ఇవి బాగున్నాయి, ఇంకా కొన్ని చేయండి అంటే ఎందుకు వద్దు అంటాము. వారుకానీ, దేవేందర్‌గౌడ్‌గారు కాని ఎటువంటి సలహాలు ఇచ్చినా, వాటిని చూస్తాము. అచ్చంనాయుడుగారు ఆ విధంగా సలహా ఇస్తే ఆమోదయోగ్యమే.

శ్రీ నోముల నర్సింహయ్య: ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా సవినయంగా మనవిచేసేదేమంటే, మేము ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు చాలా చేశామంటున్నారు. నేత, గీత, గొర్రెల ఫెడరేషన్‌కి అప్పులు రద్దు చేశారు. హడ్కో మిగిలి ఉంది. వారిది చాలా మీగర్ అమౌంట్ ఉంది. గీత కార్మికుల ఫెడరేషన్ అమౌంట్ మీగర్‌గా ఉంది. గొర్రెల పెంపకందార్లకు ఇన్సూరెన్స్ అమలు చేయడం లేదు. అధ్యక్షా, మీకు తెలుసు. మత్స్య కార్మికులలో మహిళలకు గుర్తింపు కార్డులు ఇచ్చి , దాని ఆధారంగా స్వయం సహాయక సంఘాల్లో అప్పులు ఇవ్వండి. వారికి అదనంగా డబ్బు ఏమీ ఖర్చు కాదు. అచ్చంనాయుడుగారు చెబుతున్నారు. ఓట్ల కోసం 4 సంవత్సరాలు చేశామని అంటున్నారు. తమరు రైతు కుటుంబం నుండి వచ్చారు. మాకు తెలుసు. గంగడోలును ఎందుకు దువ్వుతాం? గేదె పాలు ఇవ్వాలని గంగడోలును దువ్వుతాం. అది పాలు ఇస్తుందో, పాల కుండ తంతుందో? ఎవరి ప్రయత్నం వారు చేస్తారు. ఈ ప్రయత్నం బాగా ఉంది. ఈ విధంగా చేయాలని తమ ద్వారా అడుగుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అచ్చంనాయుడుగారు, నర్సింహయ్యగారు మాట్లాడారు. దానికి నేను క్లారిఫికేషన్ ఇవ్వాలి. నాకు మ.1.00 గంటకి ఢిల్లీకి వెళ్లడానికిగాను విమానం ఎక్కవలసి ఉంది. మరొక 5, 10 నిమిషాల్లో నేను బయలు దేరాలి.

శ్రీ చాడా వెంకటరెడి: అధ్యక్షా, నాకు ఒక్క నిముషం చాలు.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: నాకు ఒక్క నిమిషం అయితే అభ్యంతరం లేదు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: ముఖ్యమంత్రిగారు ఏదయితే మత్స్య కార్మికుల సంక్షేమానికి సంబంధించి స్టేట్‌మెంట్ ఇచ్చారో దానిని బలపరుస్తున్నాము. మంచిదే. ఎన్నికల సంవత్సరం వరాల జల్లులు, దాని గురించి చెప్పవలసిన అవసరం లేదు. కొన్ని చర్యలకు సంబంధించి తమరి ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రధానంగా ఈ చేప పిల్లలకి సంబంధించి విస్తృత స్థాయిలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దానికి సంబంధించిన విషయాలు కొంచెం, ప్రణాళికా బద్ధంగా జిల్లా స్థాయిలో చేప పిల్లలకు సంబంధించిన ప్లానింగ్ ఏర్పాటు చేయాలి. మధ్య దళారుల ద్వారా కాకుండా వీరి ద్వారా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలి. రెండవ పాయింట్ ఇప్పుడు ప్రైవేట్ సెక్టార్‌లో ఎక్కువ చేపల పెంపకం జరుగుతోంది. పబ్లిక్ సెక్టార్‌లో తక్కువ ఉంది. దానిని ఓవర్‌కమ్ చేయడానికి చర్యలు తీసుకుంటారా. ఇప్పటికి మత్స్యకారులకి సంబంధించిన చెరువులు, మధ్య దళారులు సొసైటీల పేర్లతో తీసుకొని నర్సింహయ్యగారు చెప్పినట్లు రు.100, రు.150కి కిలో చొప్పున అమ్ముతున్నారు. దాని వల్ల అసలయిన మత్స్యకారులు నష్టపోతున్నారు. దానికి సంబంధించిన విషయాలు క్లారిఫై చేయాలి. మధ్య దళారుల ప్రమేయం లేకుండా స్వయంగా, మత్స శాఖ, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. రెండవ పాయింట్, ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ఫెడరేషన్‌కి సంబంధించిన అప్పులు రద్దు చేస్తామని ప్రకటించారు. వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు కూడా చేపల పిల్లల పెంపకానికి సంబంధించిన

అప్పులు తీసుకున్నారు. ఈ సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు తీసుకున్న అప్పులు ముఖ్యమంత్రిగారు రద్దు చేస్తారాఅని తమ ద్వారా అడుగుతున్నాను.ఈ గృహాలకు సంబంధించి గతంలో ఇచ్చిన రుణాలు రు.40,000 అప్పులు రద్దు చేశారాఅని అడుగుతున్నాను. గంగవరం, దిగుపాలెంలో మత్స్యకారులు వృత్తి కోల్పోయి నిరాశకు గురైన పరిస్థితి ఉంది. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వపరంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటారాఅని తమ ద్వారా అడుగుతున్నాను. ఎస్సి,ఎస్టి,బిసిలు కూడా చేపల చెరువులలో చేపలు పడుతున్నారు. సదరు వృత్తి పని వారు చేస్తున్నారు. వారికి లైసెన్స్ ఇప్పించడానికి చర్యలు చేపడతారాఅని తమ ద్వారా కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అచ్చంనాయుడుగారు మాట్లాడుతూ, ఎన్నికలు వచ్చాయి కాబట్టి ఎన్నికల వాగ్దానాలు ప్రభుత్వం చేస్తోందని అన్నప్పుడు చాలా బాధగా ఉంది. అచ్చంనాయుడుగారు ఒక్కటే దయచేసి గమనించాలి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదట వాగ్దానం నెరవేర్చిన రోజు గుర్తు తెచ్చుకోవాలి. 25 లక్షల రైతాంగానికి ఎన్నికల ముందు చెప్పిన మేరకు ఉచిత కరెంటు ఇస్తామన్నాము. కరెంటు బకాయిలు రు.1,300 కోట్లు మాఫీ చేస్తామనే మాట చెప్పిన విషయం దయచేసి గుర్తు చేసుకోవాలి.

( శ్రీ ఇ. దయాకరరావు నుండి అంతరాయం )

తమ ద్వారా దయాకరరావుగారికి తెలియచేసేదేమంటే ఎన్నికల ముందు వారు కోటి వరాలు ఇచ్చి ఏమయ్యారో తెలుసు. ప్రజలలో విశ్వసనీయత ఉండాలి. వారికి అది ఎక్కడ ఉంది? వారి మాటలు చూస్తే, ఏమయినా విశ్వసనీయత కనబడుతుందా? వారిని చూసి ఒక్కరయినా నమ్ముతారా? మేము ఏది చెప్పినా ప్రజలు నమ్ముతారు. ఎందుకంటే మేము చెప్పిన పనులు చేశాము. కాబట్టి మమ్ములను అనడానికి నైతిక హక్కు ఎక్కడుంది వారికి? ఉచిత కరెంటు ఇస్తామని చెప్పినప్పుడు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారి నాయకుడు ఏమన్నారంటే, కరెంట్ తీగలపైన బట్టలు ఆరవేసుకోవడానికి మాత్రమే పనికి వస్తాయని అన్నారు. అలా అన్నారా లేదా? ఇప్పుడు ఏమి అంటున్నారు? మేము వస్తే ఇస్తామన్నాము. 9 గంటలూ ఇస్తామన్నారు. ఉదయం సమయం అంతా, వారు అధికారంలో ఉన్న ప్పుడు ఇచ్చారా? 2003 జనవరి 1 నుండి 7 గంటలు మాత్రమే ఇచ్చారు. అంతకు ముందు కూడా రెండు విడతలుగా ఇచ్చారు. వారు డబ్బులు తీసుకొని ఇచ్చారు. మేము డబ్బులు తీసుకోకుండా ఇస్తున్నాము. తమ ద్వారా దయాకరరావుగారికి చెప్పేదేమంటే అదే తేడాఅని చెబుతున్నాను. వారు జన్మకు నేర్చుకోలేరు. మేము అటువంటి వారము కాదు. మేము అటువంటి వారము కానే కాదు. గడచిన నాలుగు సంవత్సరాల నుండి మా దృష్టికి వచ్చిన, చేయాలనుకున్న ప్రతీ పనీ చేస్తూనే ఉన్నాము. పేదవారికి సంబంధించిన ఏ కార్యక్రమం కూడా ఎక్కడ చేస్తున్నా కూడా టార్చ్‌లైట్ వేసుకొని మరీమరీ చూస్తున్నాము. ఇంకా కొంత ముందు చేస్తే బాగుంటుందని అన్నారు. ఇంతకుముందు 9 సంవత్సరాలు వారు రాజ్యం ఏలారు. ఆ 9 సంవత్సరాలు రాష్ట్రం అన్ని రంగాల్లో అధోగతిపాలయితే ఆరోజు బడ్జెట్ రు.40 కోట్లు లేదు, ఈ రోజు రు.1 లక్ష కోట్లు తెచ్చుకుని ప్రయత్నం చేసి అన్ని రకాల మేలు చేసే ప్రయత్నం చేస్తున్నాము. వచ్చిన డబ్బు కేవలం స్నో, పౌడర్ పూసుకోవడానికి వాడుకోవడం లేదు. ఈ విధమయిన మేలు చేయడానికి వాడుకుంటున్నాము. నేను శ్రీకాకుళం జిల్లా బావినపాడు ప్రాంతానికి వచ్చినప్పుడు మత్స్యకారులు తమను షెడ్యూలు కులాలలో చేర్చమన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత చేస్తామని చెప్పాము. ఆ రోజు వారి నుండి డిమాండ్ వస్తే తప్పకుండా దీని గురించి పరిశీలన చేసి చర్య తీసుకుంటామని చెప్పాము. షెడ్యూలు కులాల్లో ఒక కులాన్ని చేర్చడం, తీసివేయడం, బిసిలో ఒక కులాన్ని తీసివేయడం మా చేతుల్లో ఉందా? కమీషన్ ఉంది. కమీషన్‌కి పంపించాము. అవును, ఆ రోజు అదే చెప్పాము.

కమీషన్‌కి పంపిస్తామని చెప్పాము. ఆ రోజు వారి డిమాండ్‌ని పరిశీలన చేస్తామని చెప్పాము. ఎంత వీలుంటే అంత సహాయం చేస్తామన్నాము. మత్స్యకారులకు సంబంధించి డిమాండ్ వడ్డెరలకు సంబంధించిన డిమాండ్, బోయలకు సంబంధించిన డిమాండ్ తగు విధంగా కమీషన్‌కి పంపించాము. క్లియరెన్స్ వస్తే తప్పకుండా చేస్తాము.

**మ. 12.00**

అధ్యక్షా, ఇదేదో ఎన్నికలొచ్చినప్పుడు చేయడం కాదు. కేటాయించిన బడ్జెట్ కంటే ఇవ్వాళ రు. 52 కోట్లు అదనంగా ఇస్తున్నాము. 2008-09 సంవత్సరంలో రు. 99 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే దానికి అదనంగా ఇవ్వాళ రు. 52 కోట్లు ఇచ్చామని చెబుతున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో మీకు ఎటువంటి బాధ వుండకూడదు కదా? అధ్యక్షా, అంతకు ముందు అధికారంలో వారున్నప్పుడు సీడ్ సప్లై కూడా చేయలేదు. మేం గడచిన రెండు సంవత్సరాలుగా చేస్తున్నాము. అట్లాగే మీరు అధికారంలో వున్నప్పుడు డీజిల్ సబ్సిడీ కేవలం వెయ్యి లీటర్లకే ఇస్తే మేము గత మూడు సంవత్సరాలుగా మూడు వేల లీటర్లకు ఇస్తున్నాము. మీరు వాళ్లకు కమ్యూనిటీ హాళ్లు ఎప్పుడూ కట్టించలేదు. మేము కట్టిస్తున్నాము. సునామీ వచ్చినప్పుడు మత్స్యకారులకు 40 వేల ఇళ్లు కట్టించిన ఘనత మీదా మాదా? ప్రజలకు మేలు చేసే విషయంలో, వారి సంక్షేమం విషయంలో మీరు ఎప్పుడూ మాకు పోటీ రాలేరు. మత్స్యకారులకు తెప్పలు, వలలు, బోట్ల మెకనైజేషన్‌కు సంబంధించి మీరు ఎప్పుడూ ఆలోచన చేయలేదు. మేము వచ్చిన తరువాత గత రెండు సంవత్సరాలుగా మేము చేస్తున్నాము. సునామీ వచ్చినప్పుడు ఎన్నో రకాలైన మేలు చేశాము. వారికి బోట్స్, నెట్స్ మొదలైనవి పోతే మళ్లీ ఇవ్వడం జరిగింది. సునామీ సందర్భంలో మత్స్యకార కుటుంబాలకు మూడు నెలలు రైస్ ఇచ్చాము. ఇంకా కుటుంబానికి నెలకు ఇతర ఖర్చుల కోసం రు. 150 నగదు కూడా ఇచ్చాము. రు. 15 కోట్లతో నాలుగు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను తూర్పుగోదావరి జిల్లాలోని ఓడరేవులో, క్రిష్ణా జిల్లాలోని లక్ష్మీపురంలో, తూర్పుగోదావరి జిల్లాలోని అంతర్వేదిపాలెంలో మరియు గుంటూరు జిల్లాలో ఒకటి చొప్పున ఏర్పాటు చేసే విషయం ప్రాసెస్‌లో వుంది. వారికి సహాయం చేసే ఏ ఒక్క విషయంలోనూ మా ప్రభుత్వం ఏ మాత్రం వెనక్కుపోదని మనవి చేస్తున్నా. అధ్యక్షా, నాకు సమయం లేదు కాబట్టి నేను బయలుదేరి పోవాలి కాబట్టి మిగిలిన విషయాలపై ప్రభుత్వం తరఫున రోశయ్య గారు జవాబు చెబుతారు. దయచేసి నాకు సెలవు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

(గౌరవ సభాపతి అనుమతితో ముఖ్యమంత్రి గారు సభ నుంచి బయటికి వెళ్లారు.)

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, మత్స్యకారులకు సంబంధించి ప్రభుత్వం ఈ రోజు రు. 53 కోట్ల 65 లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్న ప్రభుత్వ ప్రకటనను నేను స్వాగతిస్తున్నాను. న్యాయంగా వారికి రావలసిన సహాయాన్ని ప్రభుత్వం ఇవ్వడం లేదన్న విషయాన్ని నేను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మత్స్య వృత్తి మీద ఆధారపడి మన రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది ప్రజలు జీవిస్తున్నారు. మత్స్య సంపద ఎగుమతి ద్వారా మన రాష్ట్రానికి టోటల్‌గా రు. 2500 కోట్ల మేరకు విదేశీమారక ద్రవ్యం వస్తున్నది. కాని మన బడ్జెట్‌లో అలాంటి మత్స్యకారుల సంక్షేమం కోసం కేవలం రు.99 కోట్లు కేటాయించినట్లు ఇప్పుడు అదనంగా రు. 52 కోట్లు కేటాయిస్తున్నట్లు ముఖ్యమంత్రి గారు చెప్పారు. రు. 2500 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిపెడుతున్న మత్స్యకారులకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో కాని, నాలుగు సంవత్సరాల ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కాని సరైన న్యాయం జరగలేదు.

మిస్టర్ స్పీకర్ః కిషన్ రెడ్డి గారూ, మీరు చెప్పదలచుకున్నది స్పెసిఫిక్‌గా చెపుతూ త్వరగా పూర్తి చేయండి.....

శ్రీ జి.కిషన్ రెడ్డిః వాళ్లు పేదవారు, నోరు లేని వారు, జీవనాధారం కోసం నిత్యం సముద్రంలో తిరిగేవారు. మత్స్య సంపద అభివృద్ధి కోసం మన రాష్ట్రంలో విశాలమైన జలవనరులున్నాయి. ఆ వృత్తిపైన లక్షలాది మత్స్యకారులు ఉపాధి పొందుతూ దేశీయ మార్కెట్ అభివృద్ధి కోసం తోడ్పడుతున్నారు. కోట్లాది ప్రజలకు మత్స్య ఉత్పత్తులను అందించడం కోసం తద్వారా రాష్ట్ర ఖజానాకు రూ. 2500 కోట్ల మేరకు ఆదాయాన్ని అందిస్తున్న ఆ మత్స్యకారుల వృత్తిని ఆదుకోవడానికి, వారి సంక్షేమానికి ప్రభుత్వం అందులో సగం కూడా ఖర్చు పెట్టకపోవడం చాలా దారుణం . మీరేమీ మద్యం బాటిళ్ల ద్వారా వస్తున్న ఆదాయం నుంచి పెట్టనవసరం లేదు. ఈ డబ్బు వాళ్లు సంపాదించి పెడుతున్న దాంట్లో నుంచి పెట్టినా సరిపోతుంది. కానీ అలా కూడా ఖర్చు పెట్టకుండా కేవలం ఇంత తక్కువ బడ్జెటు వారి సంక్షేమం కోసం ఖర్చు పెట్టడం చాలా దారుణం. మత్స్యకారుల సంక్షేమానికి, వారి వృత్తిని ప్రోత్సహించి వారి కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం కనీసం రూ.1000 కోట్లయినా ఖర్చు చేయాలని కోరుతున్నాను. గతంలో ఈ ప్రభుత్వం సమగ్రమైన మత్స్యకార గ్రామీణాభివృద్ధి పథకం ఏర్పాటు చేస్తామని చెప్పింది . వారికి కావలసిన మత్స్యకారుల గ్రామాలను దత్తత తీసుకుని అందులో మౌలిక వసతులను కల్పిస్తామని, ఫిష్‌ల్యాండింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని, వృత్తిపరికరాలను కొనుగోలు చేయడానికి అవసరమైన రుణాలను ఇప్పిస్తామని, ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి రెండు ఎకరాల భూమి ఇస్తామని, వారి పిల్లలకు విద్యారుణాలు ఇస్తామని, ఆప్కాబ్‌కు సంబంధించి రుణ విస్తరణ సామర్థ్యాన్ని పెంచి మత్స్య ఉత్పత్తులకు ఆప్కాబ్ ద్వారా ఎగుమతి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఈ మత్స్య ఉత్పత్తులకు సంబంధించి ప్రతి జిల్లా కేంద్రంలో, మున్సిపాలిటీలో మరియు అసెంబ్లీ నియోజవర్గ కేంద్రాలలో శాశ్వతమైన కొనుగోలు కేంద్రాలను, గిడ్డంగులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మత్స్య సంపదకు అంతర్జాతీయ మార్కెటుతో బాటు దేశీయ మార్కెటింగు అభివృద్ధి కోసం మార్కెట్ యార్డుల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను. వాటి నిర్వహణ వ్యవస్థకు సంబంధించి మత్స్య సహకార సొసైటీలకు నామమాత్రం ధరతో లీజుకు ఇవ్వాలని, వారి వృత్తి పరికరాల కొనుగోలు కోసం 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇప్పించాలని, తీర, మెట్ట ప్రాంతాలలోని మత్స్యకారుల వృత్తిపరికరాల కొనుగోలు కోసం అవసరమైన ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నాను. డీజిలు ఆయిల్ సబ్సిడీని ఐదు వేల లీటర్లకు పెంచాలని కోరుతున్నాను.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

అలాగే చేప పిల్లల పెంపకం క్షేత్రాల విస్తరణ సామర్థ్యం పెంచాలని కోరుతున్నాను. ప్రస్తుతం ఇవి 76 మాత్రమే వున్నాయి, అందులో 50 శాతం పేరుకు మాత్రమే వున్నాయి తప్ప అందులో చేప పిల్లలను పెంచడం లేదు. కాబట్టి చేప పిల్లలు అందుబాటులో లేని కారణంగా మధ్య దళారీల చేతిలో ఇబ్బందులు పడుతున్న మత్స్యకారులను ఆదుకోవడానికి వీలుగా వారికి సరిపడే చేపపిల్లలను మత్స్య సహకార సంఘాల ద్వారా ఇప్పించే ఏర్పాటు చేయాలి. మత్స్య సంపద ద్వారా మనకు ఎన్నో కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం వస్తుంది కాబట్టి వారికి ఎంత చేస్తే అంత మనకు అంత లాభం వస్తుంది. మత్స్య సహకార సంఘాలకు 70 శాతం సబ్సిడీతో నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేయాలి. మత్స్య సహకార సంఘాల పరిధిలోని చేప పిల్లల పెంపకానికి సంబంధించి రోగాలు, వరదలు, తుఫానుల బారినుంచి కలిగే నష్టాల నుండి మత్స్యకారులను

ఆదుకోవడానికి వీలుగా పంటల బీమా పథకం లాగా చేప పిల్లల పెంపకానికి కూడా బీమా పథకాన్ని వర్తింపజేయాలని కోరుతున్నాను.
మ. 12.10

మత్స్యకారులైన మహిళలకు మత్స్యకార పారిశ్రామిక సొసైటీల బడ్జెటులో రుణాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. మత్స్యకారుల కుటుంబాలలో 90 శాతం ప్రజలు నిరక్షరాస్యులుగా వున్నారు. ఐదో తరగతి, ఏడో తరగతి వరకు మాత్రమే చదివి ఆ తర్వాత చదువు మానేసి ఆ వృత్తిలో చేరిపోతున్నారు . కాబట్టి వారు చదువుకునే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలని, ఆ వృత్తిలో వున్న మెలకువలను నేర్చుకునే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరుతున్నాను. వైద్యం కూడా చాలా రకాలుగా ఇబ్బందిగా వుంది. మత్స్యకారుల గ్రామాలలో అంటురోగాలు, అనారోగ్యాలు ఎక్కువగా వుంటాయి, వారు మూఢనమ్మకాల బారిన పడకుండా వారికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం గురించి ఇప్పుడే చెప్పారు, ఆ బడ్జెటు సరిపోదు, , అది పెంచవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్యకు 2005-06 లో రూ. 150 లక్షలు మాత్రమే కేటాయించారు, కేంద్ర ప్రభుత్వం మరొక రూ. 35 లక్షలు ఇచ్చింది. 2006-07 లో 'జీరో', కేటాయింపులు ఏమీ చేయలేదు, అదే విధంగా 2007-08 లో కూడా జీరోనే, ఎటువంటి కేటాయింపులు చేయలేదు. ఇది గవర్నమెంటు ఇచ్చిన నోటే, నేను చెప్పడం కాదు. మరి ఇప్పుడు ఎన్నికలు ఆరు మాసాలలో వున్నాయనంగా వచ్చి మత్స్యకారులకు సహాయం చేస్తున్నామని చెబుతున్నారు. ప్రభుత్వాన్ని కోరేదేమంటే, నిజంగా మీకు ఈ మత్స్యకారులను ఆదుకోవాలని వుంటే, వారి ద్వారా మన రాష్ట్రానికి కలుగుతున్న లాభం, వస్తున్న విదేశీ మారకద్రవ్యం ఏదైతే వుందో, దాంట్లో కనీసం 50 శాతం మత్స్యకారుల సంక్షేమం కోసం కేటాయించవలసిందిగా మీద్వారా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి. దేముడు ః మేడమ్ స్పీకర్, రోశయ్యగారు దయచేసి ఈ విషయాన్ని వినాలని మీద్వారా కోరుతున్నాను. ఈ చేపల పట్టే వృత్తిలో మాదగ్గర యస్సీలు, యస్టీలు ఎక్కువగా వున్నారు, అదే విధంగా బిసిలు కూడా కొంతమంది వున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో ఇద్దరు యస్సీలు తాండవ రిజర్వాయర్‌లోకి చేపల వేటకు వెళితే, ఆ బోటు తిరగబడి ఇద్దరూ చనిపోయారు. సంబంధిత సొసైటీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి వీరివురి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతూ లేఖలు పంపడం జరిగింది. కానీ ఇంత వరకు ఆ డబ్బు రాలేదు. దీని వివరాలు డీటెయిల్డ్‌గా మంత్రిగారికి సమర్పిస్తాను. తక్షణమే ఆ చనిపోయిన ఇద్దరు యస్సీల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఏదైతే ఇప్పుడు ముఖ్యమంత్రిగారు మత్స్యకారులకు సంబంధించి సభలో ప్రకటన చేశారో, దాన్ని మాదగ్గర చేపలు పట్టే వృత్తిలో కొనసాగుతున్న యస్సీ, యస్టీ, బిసి లకు కూడా వర్తింపజేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యల్ . రాజారావు ః మేడమ్ స్పీకర్, ఈ స్టేటుమెంటు మీద మాట్లాడడానికి అవకాశం కల్పించిన మీకు ముందుగా నా ధన్యవాదాలు . విద్యుత్, తాగునీరు, సాగునీరు, వివిధ ప్రజా అవసరాల నిమిత్తం గతంలో ప్రభుత్వం కొన్ని ప్రాజెక్టులు నిర్మించింది. ప్రస్తుతం కూడా కొన్ని ప్రాజెక్టులు నిర్మిస్తోంది. అయితే ప్రాజెక్టులు నిర్మించే ప్రాంతాలు గిరిజన ప్రాంతాలు కావడం, అక్కడ ఈ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం వల్ల ఆ ప్రాంత పరిసరాల భూములపై ఆధారపడి బతుకుతున్న గిరిజనులు నిర్వాసితులు అయ్యారు. జోలాపుట్, సీలేరు, డొంకరాయి, తారకరామ, తాండవ రిజర్వాయర్లు నిర్మించిన తర్వాత చాలామంది ట్రైబల్స్ భూములు కోల్పో

వడం జరిగింది. వాళ్లకు భూమి తప్ప వేరే ఆధారం ఏమీ లేదు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం సందర్భంగా గిరిజనులు భూములు కోల్పోయారు. దాని మూలంగా ఆధారం కోల్పోయారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయమేమీ చూపించలేదు. ఈవిధంగా భూములు కోల్పోయిన గిరిజనులు కూడా చేపలు పట్టుకుని జీవించడానికి అలవాటు పడ్డారు. వాళ్లు నాటు పడవల మీద చేపల వేట చేస్తున్నారు. చాలా సందర్భాలలో ప్రమాదాలకు గురై గిరిజనులు చనిపోతున్నారు. మత్స్యకారులది రిస్కుతో కూడుకున్న జీవనం . దాన్ని గుర్తించి, కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ చెరొక లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడమన్నదాన్ని నేను అభినందిస్తున్నాను. భూములు కోల్పోయిన గిరిజనులు కూడా చేపల వేట వృత్తిగా చేసుకుని బతుకుతున్నారు. అక్కడ కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి, నాటు పడవల మీద ఆధారపడి చేపల వేట చేస్తున్నారు. ఈ నాటు పడవలకు బదులుగా మర బోట్లు, వలలు సరఫరా చేస్తారా? గిరిజన మత్స్యకారుల సంఘాలు ఏర్పాటు చేసి వారికి కూడా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తారా?

విశాఖపట్నంలోని గంగవరం పోర్టుకు సంబంధించి గతంలో ఘర్షణలు జరిగాయి. ఆ సందర్భంగా కొంతమంది మత్స్యకారులు చనిపోవడం జరిగింది. ఆ పోర్టు నిర్మిస్తున్న పరిసర ప్రాంతాలలో చాలా గ్రామాలున్నాయి. దిబ్బపాలెం వంటి వివిధ గ్రామాలున్నాయి. పోర్టు నిర్మాణం సందర్భంగా నిర్వాసితులైన గ్రామాల ప్రజలకు ముందుగా ఆర్‌ఆర్ ప్యాకేజీ ద్వారా పునరావాసం కల్పించిన తర్వాతే సదరు గ్రామాలను ఖాళీ చేయిస్తామన్నారు. కానీ ఈరోజు వరకు కూడా ఆ ప్రాంతంలో వున్నటువంటి గ్రామాలు ఖాళీ చేయలేదు, పోర్టు పనులు మాత్రం నడుస్తున్నాయి. దీని మూలంగా దుమ్ము, ధూళి ఏర్పడి అక్కడ వాతావరణం కలుషితమై చాలా మంది మత్స్యకారులు అనారోగ్యానికి గురవుతున్నారు. ఆ తర్వాత బలవంతంగా గ్రామాలను ఖాళీ చేయమంటున్నారు గానీ పునరావాస కార్యక్రమాలు మాత్రం చేయించలేదు. దాన్ని వ్యతిరేకించిన ప్రజల మీద , ఆ ప్రజలకు సహకరిస్తున్న న్యాయవాదుల మీద అక్కడి పోలీసులు కేసులు పెడుతున్నారు. ఆ కేసులు ఎందుకు పెట్టారు, పెట్టవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఏ కారణాల వల్ల కేసులు నమోదు చేస్తున్నారనే విషయాలపై సమగ్రమైన దర్యాప్తు జరిపి, వారి మీద అక్రమంగా , అన్యాయంగా కేసులు నమోదు చేసి ఉన్నట్లయితే ఆ కేసులను ఉపసంహరించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందా లేదా? ప్రభుత్వం ఆర్. ఆర్. ప్యాకేజీ ఏర్పాటు చేస్తుందా లేదా? ఆర్‌ఆర్ ప్యాకేజీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వమే చెబుతోంది, పోలవరం రిజర్వాయర్ గానీ, ఏ రిజర్వాయర్ అయినా సరే, ఆ రిజర్వాయర్ నిర్మించే ముందు నిర్వాసితులైన ప్రజలకు ఆర్‌ఆర్ ప్యాకేజీని ప్రభుత్వం ప్రకటించింది. అటువంటప్పుడు ఈ గంగవరం పోర్టుకు సంబంధించి నిర్వాసితులైన ప్రజలకు ఈ ఆర్ ఆర్ ప్యాకేజీని ఎందుకు వర్తింపజేయడం లేదు? ఈ ఆర్‌ఆర్ ప్యాకేజీని వర్తింపజేస్తారా? లేదా అని తమరి ద్వారా ఆర్థిక మంత్రి రోశయ్యగారిని అడుగుతూ ముగిస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చేసిన స్టేటుమెంట్ ఏదైతే ఉందో దాన్ని నేను పూర్తిగా స్వాగతిస్తున్నాను. నేను మూడు సూచనలు చేసి, వాటి మీద స్పందించవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంగా మాప్రాంతంలో మత్స్యకారులకు సంబంధించి ఒక గూడెం వుంది, అనాది నుంచి పెత్తందార్ల ఇళ్లల్లో ఈ మహిళలు పొద్దు న పోయి ఊడ్చడం, కల్లాపి చల్లడం చేయడం జరిగేది. అయితే రానురాను నక్సలైట్ల ప్రాబల్యం వల్ల గానీ, సామాజిక చైతన్యం వల్ల గానీ వాళ్లు ఈ ఇంటి పనులు చేయడం ఆగిపోయింది. ప్రతి సంవత్సరమూ చెరువులు, కుంటలు నిండకపోవడం వల్ల వీరికి ఎలాంటి జీవనోపాధి లేకుండా పోయింది. మహిళలు మళ్లీ కూలికి పోవడం, మగవాళ్లు దుబాయికో, మస్కట్‌కో పోవడం జరుగుతోంది. వీరి జీవన ప్రమాణాలు ఏవిధంగానూ మెరుగు కాలేదు. ఎన్ని విధాలా ప్రయత్నం చేసినా వీరికి ప్రభుత్వ పరంగా లాభం

చేకూర్చే కార్యక్రమాలు జరగలేదు. వీళ్ల సామాజిక పరిస్థితులు మెరుగుపరచడానికి, వీళ్ల పిల్లల చదువు కోసం, వీరిలో అక్షరాస్యత పెంచడం కోసం, హాస్టల్స్ గానీ, స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు గానీ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. సామాజికంగా వీళ్లంత వెనుకబడిన వాళ్లు మరొకరు లేరు. బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌లో వీళ్లు 'ఎ' గ్రూపుకు చెందిన వారు. వాళ్లకు ఉద్యోగాలు వచ్చిన సందర్భాలు కూడా లేవు, ఎందుకంటే వీళ్లకు వేరే కమ్యూనిటీస్ పోటీలో వున్నాయి గనుక . అధికారులు ఏదో చేపల వృత్తి అని చెప్పుకుంటూ పోతు న్నారు గానీ, అది కాదు, వారిని విద్యావంతులు చేయడానికి కృషి చేయాలి, నిజంగా చాలా దయనీయమైన పరి స్థితులున్నాయి, కాబట్టి దాన్ని విచారించాలని కోరుతున్నాను.

మ. 12.20

మెట్‌పల్లిలో ఫిష్ మార్కెట్ కోసం రెండేళ్ల క్రింద రెండు లక్షల రూపాయలు శాంక్షన్ చేశారు. ఇంత వరకూ ఫిష్ మార్కెట్‌ని ఏర్పాటు చెయ్యలేదు. అది ఏర్పాటు చెయ్యాలని మనవిచేస్తున్నాను. పది వేల రూపాయలు ముందు ఇచ్చి మిగతావి సంవత్సరం తరువాత ఇస్తామని చెబుతున్నారు. ఆ విధంగా కాకుండా ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని ఒకేసారి ఇవ్వాలని కోరుతున్నాను. మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని, మా శశిధర్ రెడ్డి గారి నియోజకవర్గంలో వీరి కోసం ఒక హాస్టల్‌ను ఏర్పాటు చెయ్యాలని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి(కోవూరు): అధ్యక్షా, గౌరవముఖ్యమంత్రి గారు మత్స్యకారుల కోసం అనేక రాయితీలు కల్పించారు. గంగపుత్రులుగా వాళ్ల జీవన విధానం నిరంతరం నీళ్లలోనే గడుస్తుంది. మత్స్యకారుడు వేటకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేంతవరకు ఆ కుటుంబంలోని వారికి భయంగానే ఉంటుంది. మా నియోజకవర్గంలో అయిదు వేల మత్స్యకారుల కుటుంబాలున్నాయి. ప్రతి మత్స్యకారుడు వేట నిమిత్తం సముద్రంకి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేంతవరకూ కుటుంబంలోని వారికి భయంగానే ఉంటుంది. వీరికి ఇంతకుముందు కేంద్రప్రభుత్వం యాభై వేల రూపాయల ఇన్సూరెన్స్ ఇచ్చేది, దానిని లక్ష రూపాయలకు పెంచారు. దానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని రాజశేఖర రెడ్డి గారు అన్నారు. ఈరోజు మత్స్యకారుల కుటుంబాలకు పండుగ రోజు. గౌరవసభ్యులు చాలా మంది మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలు వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏమి చెయ్యలేకపోయారు. ఈరోజు రాష్ట్రప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం గురించి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే తట్టుకోలేకపోతున్నారు. వాళ్లు తొమ్మిది ఏళ్లలో ఏరోజు అయినా మత్స్యకారుల అభివృద్ధి గురించి ఆలోచించారా అని అడుగుతున్నాను. 28 వేల కుటుంబాలకు సంబంధించి 45 కోట్ల రూపాయల రుణాలను రద్దు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికే లభిస్తుంది. ఈరోజు 28 వేల కుటుంబాలు పండుగ చేసుకుంటాయనే విషయాన్ని గమనించి దానిని ఓర్చుకోలేక ఈ ప్రభుత్వం మీద, రాజశేఖర రెడ్డి గారి మీద ఆరోపణలు చెయ్యడం ఎంతవరకూ సమంజసం అని అడుగుతున్నాను. సునామి వచ్చినప్పుడు మూడు నెలల పాటు వారు సముద్రానికి వేటకి వెళ్లలేని పరిస్థితి ఉంటే రాష్ట్రప్రభుత్వం వారికి అండగా నిలబడి బియ్యం, డబ్బు ఇచ్చి వారిని ఆదుకుందని గుర్తుచేస్తున్నాను. అదే విధంగా నియోజకవర్గాలలోని దాతలను విరాళాలు అడిగి వారికి సహాయపడ్డాము. సునామి ఏర్పడినప్పుడు మత్స్యకారులకు తొంభై శాతం ఇళ్లు ఏర్పాటుచేసిన ఘనత మన ప్రభుత్వానికి దక్కుతుందని మనవిచేస్తున్నాను. మిగిలిన మత్స్యకారులకు, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో మత్స్యకారుల కోటా క్రింద ఇళ్లు కేటాయించాలని కోరుతున్నాను. గత ప్రభుత్వ కాలంలో దళారి వ్యవస్థను పెంపొందించి మత్స్య సంపదను దోచుకుంది. ఈ విధంగా దళారీల చేతుల్లో మత్స్యకారులు నష్టపోతున్నారు. రైతులకు ఏ విధంగా పావలా వడ్డీకి రుణాలు

అందిస్తున్నారో అదే విధంగా మత్స్యకారులకు మత్స్యకారుల సంఘాల ద్వారా పావలా వడ్డీకే రుణాలు కల్పించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత అన్ని మంచి కార్యక్రమాలు చేస్తుంది. వాళ్ల ప్రభుత్వ హయంలో ఏమి జరిగిందో, మా ప్రభుత్వ హయాంలో ఏమి జరిగిందో ఏ మత్స్యకారుడిని అడిగినా చెబుతాడు. మత్స్యకారులకు మంచినీటి సరఫరా కోసం లక్షలాది రూపాయల నిధులను మంజూరు చేసి శాశ్వతంగా మంచినీటి సమస్యను నివారించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని మనవిచేస్తున్నాను. మత్స్యకారుల కుటుంబంలోని మహిళలు సంఘాలలో సభ్యులుగా లేరు. వారిని సంఘాలలో సభ్యులుగా చేర్పించి, ఇందిరా క్రాంతి పథకం ద్వారా పావలా వడ్డీకి రుణాలు కల్పించాలని కోరుతున్నాను. మత్స్యకారుల కుటుంబాలలోని మగవారు చేపలు పట్టి తెస్తే, ఆడవాళ్లు బజార్లలో అమ్ముతున్నారు. కాబట్టి మత్స్యకారుల కుటుంబలోని మహిళలను ఆదుకోవలసిన బాధ్యత మన ప్రభుత్వానిదని చెబుతున్నాను. సునామి వచ్చిన గ్రామాలలో రోడ్లను బాగుచేయడానికి గాను కోట్లాది రూపాయల ప్రతిపాదనలు కేంద్రప్రభుత్వానికి పంపించారు. త్వరిత గతిన వాటిని శాంక్షన్ చేయించాలని రోశయ్య గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మత్స్యకారులు దళారులను మోసం చేస్తున్నారు. రాజశేఖర రెడ్డి గారు చేసిన ఈ ప్రకటనను నేను స్వాగతిస్తున్నాను. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని వారు ఓర్చుకోలేక ఆరోపణలు చేస్తున్నారు. ఇంత మంచి ప్రకటనను చేసిన ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ: (గద్వాల్) అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో మత్సకారులకు క్యాస్ట్ సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. ఇక్కడ నదులు, సముద్రాలు లేవని వారి బి.సి. (ఎ) సర్టిఫికేట్స్ ఇస్తున్నారు. తుంగభద్ర, కృష్ణా రెండు నదుల మధ్య ఉన్న ప్రాంతం అలంపూర్ ప్రాంతం. దానిని నడిగడ్డ ప్రాంతం అని కూడా అంటారు. ఎన్నో సంవత్సరాలుగా చేపలు వేటాడి జీవనం సాగిస్తున్న కుటుంబాలు చాలా ఉన్నాయి. అంతకు ముందు వీళ్లకు బి.సి (డి) సర్టిఫికేట్స్ ఇచ్చేవారు. చాలా మంది ఉద్యోగాలు కూడా చేసుకుంటున్నారు. వారి పిల్లలకు మాత్రం సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ సర్టిఫికేట్స్‌ను రద్దు చేశారు. ఈ విషయమై మేము ఎన్నోసార్లు కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లాము. యం.ఆర్.ఒ గారు రిపోర్ట్ పంపించలేదని, ఆర్.డి.ఒ గారు చెయ్యలేదని ఇట్లా ఒకరు మీద ఒకరు వేసుకుంటారు. చాలా మంది సర్టిఫికేట్స్ పొందలేకపోవడం వల్ల ఎడ్యుకేషన్‌లో, ఉద్యోగాలలో వెనుకబడిపోతున్నారు. వాళ్లను "తెలుగువాళ్లు" అంటారు. "తెలుగువాళ్లు'' గంగపుత్రులు కారని కొంతమంది కంప్లెయింట్స్ ఇవ్వడం వల్ల సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని తెలుపుతున్నాను. గతంలో ఎందుకు ఇచ్చేవారు, మధ్యలో ఎందుకు తీసేసారని అడుగుతున్నాను. గంగపుత్రుల కుటుంబాలకు BC (d) సర్టిఫికేట్స్ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మా దగ్గర మత్స్యకారుల కుటుంబాలు చాలా ఉన్నాయి. కృష్ణానది ఒడ్డున ఉన్న ప్రాంతం వారు వేటకు వెళ్లడం జరుగుతుంది. ఇక్కడ సొసైటీలు కూడా ఉన్నాయి. నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ రావడం వల్ల రిజర్వాయర్స్ చాలా వస్తున్నాయి. రిజర్వాయర్స్‌లో కూడా ఉపాధి దొరికే అవకాశం ఉంది కాబట్టి ఆ కుటుంబాలకు క్యాస్ట్ సర్టిఫికేట్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అక్కడున్నటువంటి కమిటీలకు, ప్రతి మండలానికి ఒక కమిటీ హాల్ మండల హెడ్‌క్వార్టర్‌లో నిర్మించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.30

శ్రీ కె.రోశయ్య: మేడం డిప్యూటీ స్పీకర్, ఈ రోజు డిమాండ్ల మీద చర్చ లేదు. ఈ రాష్ట్రంలో అవినీతి ఎక్కువగా పెరుగుతుంది కావున దానిమీద చర్చించుకోవాలని నిన్న అందరమూ కూడా మాట్లాడుకున్నాం. ప్రభుత్వం కూడా అందుకు అంగీకరించింది. ప్రశ్నోత్తరాలు పూర్తికాగానే మిగిలిన విషయాలు ప్రస్తావించకుండా నేరుగా అవినీతిపై చర్చ పెడతామని అనుకున్నాం. కానీ తలవని తంపుగా డిమాండ్స్ మీద చర్చించినట్లు అయింది. ఫిషరీస్ డిపార్టుమెంట్ డిమాండ్ గురించి చర్చించనక్కరలేదు. ఎందుకంటే ఈ రోజే మత్స్యశాఖపై సుదీర్ఘంగా మాట్లాడారు. ఎర్రన్నాయుడుగారి సోదరుడు శ్రీ అచ్చెన్నాయుడుగారు, నోముల నర్సింహయ్యగారు, చాడ వెంకటరెడ్డిగారు మాట్లాడారు. వాటిపైన ముఖ్యమంత్రిగారు చాలా క్లుప్తంగా సమాధానమిచ్చారు. ముఖ్యమంత్రిగారు స్టేట్మెంట్ చేశారు, డిమాండ్ మీద మాట్లాడలేదు. ఈ స్టేట్మెంట్లో ప్రధానంగా కొన్ని సదుపాయాలను నూతనంగా కల్పిస్తున్న ఉద్దేశంతో, ఆ ఉద్దేశాలను వ్యక్తీకరిస్తూ ప్రకటన చేయడం జరిగింది.

ఇంతకు ముందు మత్స్యకారులు ప్రమాదానికి గురైతే యాభై వేల రూపాయల వరకు బీమా సౌకర్యం ఉండేది. ఆ మొత్తానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి బీమా కంపెనీలకు ప్రీమియంగా చెల్లించేవారు. ఆ మొత్తాన్ని ఇటీవల కేంద్ర ప్రభుత్వం లక్ష రూపాయలకు పెంచింది. ఆ మొత్తాన్ని కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ చెల్లిస్తాయి. ఆ మొత్తం గాక ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష రూపాయలు ఇవ్వాలని కూడా నిర్ణయించడం జరిగింది. ఈ నిర్ణయం చాలా గొప్ప నిర్ణయం. దీనితో మొత్తం పరిహారం రెండు లక్షలు అవుతుంది. ఈ నిర్ణయంవల్ల 4,02,740 మంది మత్స్యకారులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. అలాగే కనపడకుండా పోయిన మత్స్యకారులకు మరొక లక్ష రూపాయలు ఇవ్వడానికి నిర్ణయించాం. అటువంటి వారికి పరిహారం అందించడానికి నిబంధనలు వేరుగా ఉన్నాయి. ఈ విషయాన్ని ఇందాక మిత్రులు ఒకసారి చెప్పారు. మత్స్యకారులు గల్లంతైతే వారు కనపడకుండా పోయిన దగ్గరనుంచి ఏడు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత పరిహారం చెల్లిస్తారని చెప్పారు. ఇందుకు ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా చేసిన ఆలోచన ఏమంటే, మత్స్యకారులు గల్లంతైన ఏడు సంవత్సరాల దాకా వారి కుటుంబీకులకు నష్టపరిహారం అందకపోతే వారు ఇబ్బందులు పడతారని, వారికి బతుకుదెరువుకు మరో మార్గంలేదు కాబట్టి, వెంటనే వారికి పదివేల రూపాయలు ఇచ్చి, సంవత్సరం లోపల మిగిలిన డెబ్బై వేల రూపాయలను కొన్ని నిబంధనలకు లోబడి ఇచ్చేందుకు జీవో నం .54 విడుదలచేసి అధికారులకు ఉత్తర్వులివ్వడం జరిగింది. గల్లంతైనవారికి ఏడు సంవత్సరాలు వేచి ఉండకుండా ఆపద జరిగిన వెంటనే పది వేల రూపాయలు ఇచ్చి సంవత్సరంలోపు మిగిలిన ప్రొసీజర్ ప్రకారం ఇద్దామని చెప్పడం కొత్త నిర్ణయం. ఈ నిర్ణయం బాధితుల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే నిర్ణయం.

అటువంటి సంఘటనల్లో కనపడకుండా పోయిన వారు 214 మంది ఉన్నారు. వీరికి సంబంధించిన బీమా క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నాయి. ఎన్ని సంవత్సరాలు గడచినా ఈ క్లెయింలు పరిష్కారం కావడంలేదు. 1997-98 నుంచి కూడా పెండింగ్ ఉన్నాయి. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎందరు ముఖ్యమంత్రులు మారినా క్లెయింలు మాత్రం పరిష్కారం కావడంలేదు. ఎంత కాలం ఇలా ఉండాలని ముఖ్యమంత్రిగారు ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. 214 మందికి రావలసిన బీమా క్లెయింలతో సంబంధం లేకుండా ఒక్కొక్కరికి యాభై వేల రూపాయల చొప్పున కోటి ఏడు లక్షల రూపాయలు ఇద్దామని ప్రభుత్వం నిర్ణయం

తీసుకున్నది. అంతేకాకుండా మత్స్యకార సహకార సంఘాల్లో రుణగ్రస్తులైనవారు 28,270 మంది ఉంటే వారికి సంబంధించిన బాకీలు నలభై కోట్ల డెబ్బై లక్షల రూపాయలు రావలసి ఉంది. ఈ మొత్తాలు 1982 నుంచి 2008వరకు సంబంధించి ఉన్నాయి. వారినందరినీ రుణవిముక్తులను చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నది. అంతే కాకుండా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లే పడవలకు ఉపయోగించే డీజిల్ విషయంలో కూడా ఇంతవరకు వెయ్యి లీటర్ల వరకు సబ్సిడీ ఇస్తుంటే ఇప్పుడు ఆ పరిమితిని మూడు వేల లీటర్లవరకు పెంచడం జరిగింది. ఇది కూడా ఒక గొప్ప నిర్ణయం.

ముఖ్యమంత్రిగారు సభలో ఎందుకు ప్రకటన చేశారరటే, శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు సభలో ప్రకటించకుండా బయట ప్రకటించడం సబబు కాదు కావున, మర్యాదగా ఉంటుందని సభలో ప్రకటన చేయడం జరిగింది. ఈ ప్రకటన చేయగానే సభ్యులందరూ కూడా హర్షిస్తారని, ఒక్క మాట మాట్లాడి మిగిలిన విషయాలలోకి వెళతారని అనుకున్నాం కానీ అంశం డిబేటుగా మారింది. అందుకు నేను అభ్యంతరం పెట్టడంలేదు. మీరు మంచి సలహాలు, సూచనలు ఇచ్చారు. కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ మత్స్యకారుల ఉత్పత్తుల ఎగుమతులవలన 2500 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం వస్తుంది కావున దానిలో యాభై శాతం వారికి ఖర్చు పెట్టాలని సూచించారు. అలాంటి సూచనపై నేను చెప్పగలిగేవాడిని కాదు. ఏ రంగంనుంచి వస్తున్న ఆదాయంలో ఆ వర్గానికి కనీసం యాభై శాతం వారికి ఖర్చు పెట్టడం సాధ్యం కాదు. ఉదాహరణకు పొగాకు ఉత్పత్తుల ఎగుమతులవలన ఎన్ని సంవత్సరాలనుంచో, ఎంతో విదేశీమారక ద్రవ్యం వచ్చింది. అలా వచ్చిన మొత్తంలో సగం పొగాకు రైతుల అభివృద్ధికి ఖర్చు పెట్టారా? గతంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం గానీ, ఇప్పటి యూపీఏ ప్రభుత్వం కానీ ఎప్పుడైనా ఈ ఆలోచన చేశారా? వారు చెప్పిన ప్రకారం యాభై శాతం ఖర్చు చేశారా అని అడుగుతున్నాను. కానీ కిషన్‌రెడ్డిగారు చక్కటి డిమాండ్ చేశారు. ఆ విధంగా డిమాండ్ చేయడంవలన వారికి ఇబ్బంది ఏమీ లేదు. మీ బాధ్యత ఏమంటే మీకు తోచిన ఆలోచనలు, సూచనలు, సలహాలు చేయడం తోబాటు ఇంత ఇవ్వాలని చెప్పడం వరకే. ఎందుకంటే మీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు కాబట్టి మీకు ఇబ్బంది ఉండదు. చెప్పడం చాలా సులువు. మీరు అలా చెప్పినందుకు చాలా ధన్యవాదాలు.

శ్రీ దేముడుగారు మాట్లాడుతూ ఇద్దరికి ఇంతవరకు ఎక్స్‌గ్రేషియా రాలేదని చెప్పారు. ఆ కేసుల వివరాలు స్పెసిఫిక్‌గా ఇవ్వండి. నేను తప్పకుండా పరిశీలిస్తానని తెలియజేస్తున్నాను. మిత్రులు శ్రీ రాజారావు గంగవరం పోర్టు నిర్వాసితులగురించి మాట్లాడుతూ దిబ్బపాలెం దగ్గర రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ అందలేదని చెప్పారు. అందరికీ అనుకూలంగా ఉండేటట్లుగా ముందు ఆ ప్యాకేజి అమలుచేసి అభివృద్ధి చేస్తే బాగుంటుందని, వారిని నిర్వాసితులనుచేసి తరువాత రిలీఫ్ ప్రకటిస్తామంటే ఇబ్బంది అవుతుందని చెప్పారు. ఇంతవరకు ప్రభుత్వం కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వడమే గాక వారు చెప్పిన సలహాను కూడా దృష్టిలో పెట్టుకొని వీలున్న చోట ముందే వారికి ఆల్టర్నేటివ్‌గా ఉపాధి, వసతి కల్పించి చేస్తే మంచిదే. దిబ్బపాలెంకు సంబంధించి నాకు తెలిసినంతవరకు 98.5 శాతం ఆర్ ఆండ్ ఆర్ ప్యాకేజ్‌కింద పారితోషికం తీసుకున్నారు. కొంతమంది ఖాళీ చేయకుండా ఇంకా అక్కడే ఉన్నారు. త్వరలోనే ఖాళీ చేస్తారు.

శ్రీ కొమిరెడ్డి రాములుగారు మాట్లాడుతూ మత్స్యకారులందరికీ ఒక హాస్టల్ కట్టిస్తే మంచిదని చెప్పారు. వారికి మరొకరు కూడా మద్ధతు పలికారు. సాధారణంగా మత్స్యకారులలో మూడు రకాల మత్స్యకారులున్నారు. సముద్రంమీద చేపలవేటకు వెళ్లేవారు ఒకరు. వీరిది చాలా భయంకరమైన వృత్తి.

నాటుపడవల్లో వారు సముద్రంలో వేటకు వెళితే తిరిగి వస్తారో, లేదో తెలియదు. వారు సముద్రంలో చేపల వేటకు వెళ్లే సమయంలో మనం చూస్తే మనకు భయం వేస్తుంది. వారు అనుశ్రుతంగా వారు ఆ వృత్తిలో ఉన్నారు. వారి వృత్తి చాలా రిస్కుతో కూడకున్నది. రెండవ వర్గం నదులలో చేపలు పట్టేవారు. మూడవవర్గం గ్రామాలలోని చెరువులు, కుంటలలో చేపలు పట్టేవారు. వారందరికీ వివిధ రకాల రిలీఫ్ ఇస్తున్నాం. ఇవన్నీ మేం దృష్టిలో పెట్టుకుని పరిహారం అందజేస్తున్నాం. గ్రామాలలోని ప్రభుత్వ ఆధీనంలోని చెరువులలో, పంచాయితీల పరిధిలోని చెరువులలో చేపలు వేటాడేందుకు పంచాయితీ బోర్డు నామమాత్రంగా ధర నిర్ణయించి మత్స్యకార సహకార సంఘాలకు ఇస్తుంది. ప్రభుత్వ ఆధీనంలోని చెరువుల్లో నేరుగా ప్రభుత్వమే నామమాత్రపు ధర నిర్ణయించి మత్స్యకార సహకార సంఘాలకు ఇస్తున్నాం. ప్రతి సంవత్సరం కొద్ది మోతాదులో ధర పెంచడం జరుగుతుంది. ఇక మత్స్యకారులకు అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలగురించి రెండు మాటలు చెప్పాలి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మత్స్యకార సహకార సంఘాలకు చెరువుల వేలం రేటు ప్రతి సంవత్సరం పది శాతం పెంచుతున్నారు. వర్షాలు పడి చెరువు నిండిన సంవత్సరం ఫర్వాలేదు కానీ, వర్షాలు పడని సంవత్సరంలో చెరువులు నిండక మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇలా చేయడం సహజ న్యాయానికి విరుద్ధంగా ఉంది.

మ.12.40

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మరలా అందరూ వరస పెడుతున్నారు. చాడా వెంకటరెడ్డి గారూ మాట్లడండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, మన ఆర్థికశాఖా మంత్రి గారి సమస్య ఏమిటంటే ఈ స్టేట్‌మెంట్‌లో ఫెడరేషన్ అప్పులన్నీ రద్దు చేశారు. అయితే వాణిజ్య బ్యాంకుల ద్వారా తరువాత సహకార బ్యాంకుల ద్వారా కూడా అప్పులు తీసుకొన్నారు. మత్స్య కార్మికుల పనిముట్లకు, వలలకు సంబంధించిన విషయంలో తీసుకొన్న అప్పులన్నీ ప్రభుత్వం రద్దు చేయడానికి నిర్ణయం తీసుకొంటుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : ఒక్క నిముషం మేడం, నేను మాట్లాడతాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రాములు గారూ మీరు మాట్లాడారు కదా, మంత్రి గారు క్లారిఫికేషన్ ముగించలేదు కదా, ముగించిన తరువాత మీకు రావలసిన జవాబు రాకపోతే అడుగుదురు, కూర్చోండి.

శ్రీ కొమిరెడ్డి రాములు : మీరు మరలా సభ వాయిదా వేస్తారు మేడం.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీరు మాట్లాడిన తరువాతనే సభను వాయిదా వేస్తాను. మంత్రి గారూ మీరు మాట్లాడండి.

శ్రీ కె.రోశయ్య : ఇది డిమాండ్ మీద చర్చ కాదు. నేను సంబంధిత శాఖా మంత్రిని కాదు. ఎప్పుడన్నా తినటానికి కూడా నోచుకున్న వాణ్ణి కాదు. కనుక నేను ఏమి మాట్లాడినా కూడా ప్రభుత్వ పాలసీల

గురించి అధికారులు ఇచ్చిన సమాచారం తీసుకొని మాట్లాడవలసి వస్తుంది. మీకు తెలుసు ఇటీవల రొయ్యల ఆదాయం బాగా పెరిగింది, సంపన్నులు అయ్యారని అనుకొన్నారు. కానీ అప్పటికప్పుడు ఏదో పర్టిక్యులర్ వ్యాధి సోకి పూర్తిగా నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. అందువల్ల ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి SPF అంటే Specific Pathogen Free అని ఇది వైరస్‌కి అవకాశం లేని వాటిని రు.300 కోట్ల గుడ్లను తయారు చేయించడానికి అచ్చన్నాయుడు గారి జిల్లా శ్రీకాకుళంలో రు.100 కోట్ల సహాయంతో NFDB తో తీసుకొని ఇది ఏర్పాటు చేయబోతున్నాం. This will greatly boost the exports also. ఎందుకంటే ఎక్స్‌పోర్ట్‌కి రొయ్యలు క్వాలిటీగా ఉంటే గానీ ఎక్స్‌పోర్ట్ కాదు. ఒక వేళ ఎక్స్‌పోర్ట్ చేసినా, దిగుమతి చేసుకొన్న దేశం చూసి ఏ మాత్రం క్వాలిటీ తక్కువ ఉన్నా, స్టాండర్డ్ తక్కువ ఉంటే తిప్పి పంపుతున్నారు. అందువల్ల ఎక్స్‌పోర్ట్ బాగా పెరగడానికి ప్రయత్నం చేస్తున్నాం.

రెండవ విషయం జాయింట్ వెంచర్ ట్యూనా క్యాచింగ్‌కి, ట్యూనా ప్రాసెసింగ్‌కి యూనిట్ బట్టి చేయాలనుకొంటున్నాం. దీని వల్ల కూడా ఎక్స్‌పోర్ట్స్ పెరిగే దానికి అవకాశర ఉంది. అన్నిటి కంటే ముఖ్యంగా Government is establishing fish retail markets in all Mandal Head quarters. అంటే ఎక్కడైతే ఫిష్ అందుబాటులో ఉంటుందో సముద్రం గానీ, నదులు గానీ ట్యాంకులు గానీ ఆ మండల హెడ్ క్వార్టర్‌లో ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేస్తాం. అంటే 1125 మండలాలు ఉన్నాయి కాబట్టి వాటన్నిటిలో ఫిష్ మార్కెట్లు పెట్టడం కాదు, ఫిష్ అందుబాటులో ఉన్న మండలాలలో మాత్రమే మార్కెట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. నర్సింహయ్య గారు చెప్పింది ఏవరేజ్‌గా 5 సంవత్సరాలు లెక్క తీసుకొని పదిశాతం enhancement on average amount, ఏది ఏమైనా మరొకసారి కూడా దీనివల్ల పెద్దగా ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం లేదు. మీరు రిపీటెడ్‌గా ఫిషర్‌మెన్ అడుగుతున్నారు అని చెప్పారు కాబట్టి I loss the Government to look into it. తరువాత వాటర్ లేని చోట చెరువుల్లో నీరు లేకపోతే వారి దగ్గర నుంచి ఈ రుసుము వసూలు చేయడం సబబు కాదనే మాటను నేను అంగీకరిస్తున్నాను. వాటర్ ఉన్న సందర్భంలో అయితే ఫుల్‌గా ఉందా, హాఫ్‌గా ఉందా అది వేరే విషయం. వాటర్ ఉన్నప్పుడు తీసుకొని వాటర్ లేని సందర్భంలో తీసుకోకూడదు అనే మాట అంగీకరిస్తూ కావలసిన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

మరొక్కమాట రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రస్తుత చర్చ జనరల్ డిస్కషన్‌గా మారిపోయింది. ఏమైనా ఈ స్టేట్‌మెంట్‌లో ఉన్న విషయం చూసి మిత్రులు ఒక మంచి మాట అంటారు అనుకొన్నాను. మంచి మాట చాలా మంది అన్నారు మరియు సలహాలు కూడా చెప్పారు. ఏమైనా వారందరికీ ధన్యవాదాలు. నిన్న అనుకొన్న రీతిలో అవినీతి మీద చర్చ పెట్టుకోవాలి అనుకొన్నప్పుడు దాని మీద చర్చ ఎప్పుడు పెట్టుకొంటారు లేదా మిగిలిన అంశాలు ఏమన్నా తీసుకొంటారా? అనేది సభ నిర్ణయించాలి. మా వైపు నుంచి మేము స్పష్టంగా నిన్నే చెప్పాం, ఇవాళ కూడా చెబుతున్నాం.

శ్రీ కె.అచ్చన్నాయుడు : మీరు షార్ట్ డిస్కషన్ అన్నారు సార్.

శ్రీ కె.రోశయ్య : పొరపాటుగా కూడా అనలేదు. అచ్చన్నాయుడు గారూ మీరు ఏవి అడిగినా ఛైర్‌ను అడుగుతారు. నన్ను కాదు. ఛైర్ ఏది నిర్ణయిస్తే దాని మీద చర్చ జరుగుతుంది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రాములు గారూ, మాట్లాడండి.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, మంత్రి గారు చెరువులు వర్షాల వల్ల ఈ మధ్య నిండుతున్నాయి. కానీ ఇంతకు ముందు నిండకుండా ఉన్నాయి. చెరువుల మీద ప్రతి సంవత్సరం 10 శాతం ట్యాక్స్ అదనంగా వేస్తున్నారు. చెరువులు టాక్స్ అంటారు, సేల్ ప్రొసీడ్స్ అంటారు దాన్ని మాఫీ చేయమని మనవి చేస్తున్నాను. చెరువుల మీద పెద్దగా ఆదాయం కూడా రావడం లేదు. అవినీతి పెరిగి పోతున్నది. దయచేసి చిన్న, చిన్న కుంటలు, చిన్న, చిన్న చెరువులకు సంబంధించి 5 లేక 10 మంది ఫిషర్‌మెన్ ఉంటారు. దయచేసి మాఫీ చేయమని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, దేనికైనా ఒక పద్ధతి ఉంటుంది. ఒక సొసైటీ ఉండి ఆ సొసైటీకి ఏదో నామినల్‌గా అమౌంట్ తీసుకుంటే ఒక రకంగా ఉంటుంది. ఫ్రీ అంటే సొసైటీ తో సంబంధం లేదు. ఊరిలో వారందరూ వెళతారు, ఎవరికి చేతనైంది వారు తీసుకు వెళ్లిపోతారు. అదీ కాక నామినల్‌గా పెట్టారు. పెద్ద భారం కాదు. చాలా నామినల్. దాన్ని కూడా ఎగ్జామిన్ చేయమని చెప్పాను. నీళ్లు లేనప్పుడు వసూలు చేయకూడదని చెప్పాను. ఇంకా తగ్గించడానికి వీలేమన్నా ఉందా పరిశీలన చేయమని చెబుతాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, నేను రెండు సార్లు క్లారిఫికేషన్ అడిగాను. మంత్రి గారు మరచిపోయినట్లున్నారు. నాకు సమాధానం రాలేదు. మత్స్యకార సహకార సంఘాల ఫెడరేషన్ ద్వారా 1982 లో తీసుకొన్న అప్పులన్నీ రద్దు చేశారు. అయితే సహకార బ్యాంకులలో, వాణిజ్య బ్యాంకులలో తీసుకొన్న అప్పులను రద్దు చేస్తారా? లేదా? దాని పైన పరిశీలన చేస్తారా, లేదా అని అడుగుతున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీరు రాతపూర్వక మైన క్లారిఫికేషన్ రాయండి, మరలా రాతపూర్వకంగా జవాబు తెప్పిస్తాం.

శ్రీ కె.రోశయ్య : వెంకటరెడ్డి గారూ క్షమించండి. ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం సొసైటీలకు ఉన్న బకాయిలను రద్దు చేయడానికి ఇది 1982 నుంచి ఇంతవరకూ తీసుకోలేని నిర్ణయం. ఇవాళ తీసుకోగలిగాం. ఇదే కాకుండా షెడ్యూల్డ్ బ్యాంకుల్లో తీసుకొన్న లోన్లు కానివ్వండి, మరి కొందరు ప్రో నోట్ మీద హ్యాండ్ లోన్లు తీసుకొన్నాం అవి కూడా రద్దు కావాలని అంటున్నారు. ఇప్పుడు తీసుకొన్న నిర్ణయం ఇంతవరకూ సొసైటీలకు సంబంధించినంత వరకు, మిగిలిన వాటిని గురించి నిర్ణయం తీసుకోలేదు. అది బహుశా వెంటనే ఆలోచించడం కష్టం. ఇది అమలు అయిన తరువాత వచ్చే సంవత్సరంలో గానీ ఒకటి, రెండు సంవత్సరాలు అయిన తరువాత వాటిని కూడా ఆలోచిద్దాం.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రోశయ్య గారు ఖజానాకు సంబంధించిన మంత్రి కాబట్టి, బ్యాంకుల్లో తీసుకొన్న లోన్లు మాఫీ చేస్తే ప్రభుత్వమే బ్యాంకులకు కట్టాల్సి వస్తుంది ఇంక అవి ఎందుకులే అనుకొంటున్నారు. రోశయ్య గారు చేపలు తిన నోచుకోలేదని అన్నారు. చేపలు శాఖాహారం సార్, బెంగాల్‌లో పప్పులో కూడా వేసుకొంటారు. చేపలు ఆరోగ్యానికి మంచిది. మీ ఆరోగ్య రీత్యా కూడా చేపలకు సంబంధించిన ఆలోచన చేస్తే మంచిది. రెండో విషయం మీరు చేపలను శాఖాహారంగా ట్రీట్ చేసి చెప్పారు. ఒకసారి మీరు చేసిన మీకు సంబంధించిన అధికారులతోటి మత్స్య శాఖకు సంబంధించిన సంఘాలు ఉన్నాయి. వాళ్లతో మాట్లాడి ఇంకా కొన్ని లొసుగులు ఉన్నాయి కాబట్టి ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తే మీరు చేస్తున్న ప్రయత్నం, మీరు

ఎందుకోసం ప్రయత్నం చేస్తున్నారో అందరికీ తెలుసు. జగమెరుగని సత్యం. ఆ ప్రయత్నానికి కొంత లాభం చేకూరుతుంది. అది ఏర్పాటు చేస్తే మంచిది.

శ్రీ కె.రోశయ్య : నర్సింహయ్య గారు చెప్పిన సూచనను ఆ సొసైటీలను పిలిచి మాట్లాడితే మంచిదని సంబంధిత శాఖా మంత్రిగారికి చెబుతాను. ఇది ప్రశ్నోత్తరాల సమయం కాదు. మనం అనుకొన్న విషయం డీవియేట్ అవుతున్నది. ఇది ఒక స్టేట్‌మెంట్ మీద ఒకటి, రెండూ క్లారిఫికేషన్లు అడిగితే అంతటితో సరిపోతుంది. దయచేసి దీని మీద ఇంక చర్చ వద్దు. మిగిలిన ఎజెండాను టేకప్ చేయండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : మేడమ్, రోశయ్య గారు నా గురించి మాట్లాడుతూ వారు పొగాకు రైతుల గురించి చెప్పారు. ఈ మత్స్య కార్మికులు సుమారు 20 లక్షల మంది ఉన్నారని రు.2600 కోట్లు రాష్ట్రానికి ఆదాయం వస్తున్నది, దానిలో 50 శాతం వారికి ఖర్చు పెట్టండి, విద్య, వైద్యం అందుబాటులో లేని వారని నేనంటే, మెడకు పెడితే కాళ్లకు పెడతా, కాళ్లకు పెడితే మెడకు పెడతానన్నట్లు, మధ్యలో పొగాకు రైతుకి ఇస్తున్నామా అంటున్నారు. అంతేకాదు, నేనైతే కొత్త వాణ్ణి ఈ సభకు కొత్తగా వచ్చాను. వారు అనేక సంవత్సరాల క్రింద వచ్చారు. వారి రాజకీయ జీవితంలో సగం వయస్సు కూడా నాకు లేదు. వారు అనేక మందిని చూశారు. ప్రతిపక్షంలో కూర్చున్న వాళ్లు నువ్వు అధికారంలోకి వచ్చేదుందా? నువ్వు సూచనలు రాసుకొని మాట్లాడటం గొప్పా? ఇదా మాట్లాడేది ఒక పెద్ద పాత తరం వ్యక్తి, గాంధీ గారి తరం నుంచి ఉన్న వ్యక్తి, ఈ రకంగా ఒక శాసన సభ్యుణ్ణి పట్టుకొని నువ్వు రాసుకొని చదువుతున్నావు, నీవు చూసేదుందా, నీవు చేసేదుందా అంటున్నారు. ఈ సభలో అనేక మంది గొప్ప నాయకులు ఉన్నారు. వాళ్లందరూ దీని కోసమే మాట్లాడారా? ప్రతిపక్ష పార్టీలు హర్ట్ అయ్యేలా మాట్లాడుతున్నారు. మేము చేయగలిగితేనే మాట్లాడాలా? లేకపోతే చెప్పండి, రాసి పెట్టండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : కిషన్‌రెడ్డి గారూ, ఒక్క నిముషం మంత్రి గారు మాట్లాడతారు.
మ. 12.50

డా. కె.రోశయ్య : ప్లీజ్ ఎక్స్‌క్యూజ్‌మి. నేను చాలా lighter wayలో స్నేహితుడుగా భావించి అన్నానే తప్ప మిమ్మల్ని హర్ట్ చెయ్యడం మా అభిమతం కాదు. శాసన సభలో ప్రతి సభ్యుడికి సమానమైన హక్కు ఉంది. నేను అన్నదేమంటే డిమాండ్స్ అన్నీ 1,2,3,4 అని చెప్పారు ఎటు తిరిగీ మేము అమలు చెయ్యాలి మాకు కష్టం. మీరు ఇక్కడకు వచ్చి అమలు చేసే పరిస్థితి ఉంటే ఇబ్బందిగా ఉండేది అని చాలా lighter way, humorous way గా స్నేహితుడుగా భావించి అన్నానేగానీ మిమ్మల్ని హర్ట్ చేస్తే ఎక్స్‌క్యూజ్‌మి, ఎక్స్‌క్యూజ్‌మి, ఎక్స్‌క్యూజ్‌మి. దయచేసి నేను ఎవరినీ హర్ట్ చెయ్యాలని అనలేదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : స్టేట్‌మెంట్ గురించి నేను రెండు,మూడు విషయాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే వాటికి సమాధానం రాలేదు. ఎవరైతే మత్స్యకారులు కనిపించకుండా పోతున్నారో వారికి ముందు పదివేల రూపాయలు ఇస్తామన్నారు సంవత్సరం తరువాత మిగిలినది ఇస్తామన్నారు. అదికూడా ఏదో జి.వో ప్రకారం , దాని నిబంధనల ప్రకారం వీలైతే ఇస్తామని స్టేట్‌మెంట్‌లో ఇచ్చారు. అలా కాకుండా మీరు ఇచ్చే లక్ష రూపాయలు ఒక్కసారే ఇస్తే బాగుంటుంది. దాని పరిశీలించమని కోరాను. దానిపై మంత్రిగారు స్పందించాలి.

రెండవది –మత్స్యకారులు మనమిచ్చే రు. 25 వేల రూపాయలతో ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. దానిని కనీసం అరవై నుండి అరవై అయిదువేల రూపాయలు చేస్తే కనీసం వాళ్లు ఇళ్లు కట్టుకోగలుగుతారు. ఈ విషయాన్ని పరిశీలించమని అడిగాము. అందుకు సమాధానం రాలేదు.

మూడవది –విశాఖపట్టణం నుండి పారాదీప్ వరకు సుమారు మూడు వందల కిలోమీటర్ల మధ్యలో శ్రీకాకుళం లో కూడా హార్బరు లేదు. మాకున్నది ఒకే ఒక్క హార్బరు భావనపాడు. అది కూడా మేమడగలేదు. స్వయంగా ముఖ్యమంత్రిగారే వచ్చి నేను అధికారంలో వచ్చిన తరువాత మూడు మాసాలలో ఈ హార్బరును పునరుద్ధరించి జిల్లా మత్స్యకారులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇవాళ ముఖ్యమంత్రిగారినడిగితే దాని ప్రస్తావనే తేలేదు. కనీసం రోశయ్యగారైనా సరే ఈ మూడు విషయాల మీద స్పందించమని కోరుతున్నాను.

డా.కె.రోశయ్య : మిత్రులు అచ్చన్నాయుడు గారు చెప్పినటువంటి విషయాలన్నింటినీ పరిశీలిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎస్సీలుగా మార్చడానికి మనకు అధికారంలేదు కమీషన్ ద్వారా చెయ్యాలి. ఏమైనా మీరు చెప్పినటువంటి మంచి సలహాలు తప్పకుండా నోట్ చేసుకుంటున్నారు. వాటిని ఎగ్జామిన్ చేస్తారు. నేను ఆ శాఖను ప్రత్యేకించి చూచేవాడిని కూడా కాదు. కాకపోతే రెండు మాటలు మాట్లాడి వాళ్లవద్దనుండి సమాచారం తెలుసుకుని చెప్పేవాడిని. కనుక ఈ విషయాన్ని ఇంతటితో ముగిద్దాం. ఏమైనా సలహాలు ఉంటే వ్రాసి పంపండి. మీరు చెప్పినటువంటి మాటలను అధికారులు నోట్ చేసుకున్నారు. They will take appropriate action.

## ప్రకటన

## మార్చ్ 26వ తేదీ సాయంకాలపు సమావేశంలో చేపట్టు బిల్లుల వివరములు

MADAM DEPUTY SPEAKER :

"I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on Wednesday, the 26th March, 2008 and the amendments to the Bills will be received upto 5.00 P.M. on 25th March, 2008:

1. The industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2008 (L.A.Bill NO.12 of 2008).
2. The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2008 (L.A. Bill No.13 of 2008).
3. The Andhra Pradesh Paym ent of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2008 (L.A. Bill NO.14 of 2008).
4. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2008 (L.A. Bill No. 15 of 2008).
5. The Hyderabad Metropolitan Development Authority Bill, 2008 (L.A. Bill No.16 of 2008).
6. The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2008 (L.A. Bill NO.17 of 2008).
7. The commissioner for Development of Backward Areas of Andhra Pradesh Bill, 2008 (L.A. Bill NO.18 of 2008).
8. The Andhra Pradesh Tax on Professions, Trades, callings and Employes (Amendment) Bill, 2008 (L.A. Bill No.19 of 2008).

9. The Andhra Pradesh Universities (Amendment) Bill, 2008 (L.A.Bill No.20 of 2008)."

Now the House is adjourned for 10 mts for Tea break.

(Then the House adjourned at 12.55 P.M.)

( టీ విరామం తరువాత సభ తిరిగి 1.10 నిముషాలకు మొదలు అయినది)
( గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము
## (రూలు 344 క్రింది చర్చించాల్సిన అంశాన్ని గురించి)

మేడం డిప్యూటీ స్పీకర్: రూలు 344క్రింద మాట్లాడండి యనమల రామకృష్ణుడుగారు,

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, మాట్లాడేది వేరే వాళ్లు మాట్లాడుతారండి, మేము మొదలుగా రూలు 344 క్రింద నోటీసు కూడా ఇవ్వలేదు. లోపల స్పీకర్‌గారి చాంబర్‌లో కాని బయట కాని మేము చెప్పింది షార్టు డిసకషన్ తీసుకోండని మేము చెప్పడం జరిగింది. షార్టు డిస్‌కషన్ అయితే మేము లెటరు పంపిస్తామన్నాము. ఆ విధంగానే స్పీకర్‌గారి దగ్గర నుంచి వాళ్ల పి.ఎస్. ఎవరో మాకు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. షార్టు డిస్‌కషన్ ఎలా చేస్తున్నాము పంపించండి అంటే మేము పంపించాము. అదే విధంగా దీనిని రూలు 344 క్రింద కన్‌వర్టు చేశారు. రూలు 344 క్రింద కన్‌వర్టు చేసిన తరువాత తప్పకుండా ప్రభుత్వం నోట్ ఇవ్వాలి . నోట్ ఇస్తే ఆ నోట్ మీద డిస్‌కషన్ జరగవలసిన అవసరం వుంది. షార్టు డిస్‌కషన్ మీద అయినా నోట్ ఇవ్వవలసిన అవసరం వున్నది. ప్రభుత్వం ఈ యొక్క 344రూలు క్రింద నోట్ ఇవ్వలేదు, నోట్ ఇవ్వకుండా ఏమి ఇవ్వకుండా డిస్‌కషన్ చేయమంటే దేని మీద డిస్‌కషన్ చేస్తాము. మేము స్పెసిఫిక్‌గా ఇస్యూస్ చెప్పాము. ఆ ఇస్యూస్‌కు సంబంధించినంతవరకైనా నోట్ ఇచ్చి ఉండాలి, అది కూడా ఇవ్వలేదు. జనరల్ ఇన్‌ఫర్మేషన్ కాకుండా ఇస్యూస్ కూడా మెన్షన్ చేశాము ఎక్స్‌ట్రా, ఎక్స్‌ట్రా అని చెప్పాము. చెప్పిన తరువాత దాని మీద నోట్ గవర్నమెంటు ఇవ్వడానికి ఎందుకు వెనుకాడుతున్నారు. ఆ నోటు ఇవ్వాలి ఆ నోటు ఇచ్చిన తరువాత దాని మీద అందరం డిస్‌కషన్ చేద్దాము, నోట్ ఇ వ్వకుండా డిస్‌కషన్ చేయమంటే it cannot be done under the rules.

మేడం డిప్యూటీ స్పీకర్: తరువాత మళ్లీ డిసిషన్ తీసుకుంటారు, డిమాండ్ మీద, ఇప్పుడు సబ్జెక్టు ఉండదు లేండి,

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నిన్న తమరు లేరు, స్పీకర్‌గారి సమక్షంలో అందరం కూర్చొని చాలా సేపు మాట్లాడినాము. కరప్షన్ మీద నిన్నే చర్చ కావాలని పట్టుపట్టారు. దాదాపు 1, 2 పార్టీలు మినహా అన్ని పార్టీలు అడ్జర్నమెంటు మోషన్ ఇచ్చారు. అడ్జెర్నమెంటు మోషన్ మీద అబ్‌రప్టుగా మొదలుపెడితే కాదు మీరు ప్రాపర్ ఫార్మ్‌లో రండి, స్పీకర్‌గారు పరిశీలించి టైమ్ ఫిక్స్ చేస్తే ఆ ప్రకారం ప్రభుత్వం చర్చకు సిద్దంగా వుంది. రెండో మాట అసలు శాసన సభ సమావేశాలు ప్రారంభం కాబోయే ముందు బయట ఇట్లాగే మాట్లాడుతూ వుంటే ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. శాసన సభ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి అసెంబ్లీ వేదికగా చేసుకొని కరప్షన్ మీద చర్చిద్దాము ప్రభుత్వం తయారుగా వుంది అనే మాట. నెల 10 రోజులు అయిన తరువాత ఒ.కె. ఎన్నో వచ్చాయి, అప్పుడు తీసుకోలేదు, ఎందుకని నేను అనడంలేదు. అడ్జెర్నమెంటు మోషన్ ద్వారా నిన్న ప్రస్తావన చేశారు. ఆ సమస్య అడ్జెర్నమెంటు మోషన్ ద్వారా కాదని సభను అడ్జర్న్‌చేసి మళ్లీ అర్డర్లోకి తెచ్చేదానికి ప్రయత్నం చేసి లోపలకి పిల్చి మాట్లాడినప్పుడు మేము చెప్పాము. దీని మీద నోట్ ఇవ్వడానికి సాధ్యం కాదు ఎందుకని అంటే మీరు స్పెసిఫిక్‌గా ఒక ఇస్యూ చెబితే దాని మీద నోట్ ఇవ్వడం వేరు, నెంబరు ఆఫ్

చార్జెస్ పెడుతున్నప్పుడు మెంబర్ ఆఫ్ మినిష్టర్సు జవాబు చెప్పవలసిన అవసరం వున్నది. వైడర్ డిస్‌కషన్ పెట్టుకొనేటప్పుడు మేము రెఫ్యూజ్ చేయడానికి తయారుగా లేము. మేము కూడా జవాబు చెబుతాము కాని నోట్ ఇవ్వడం సాధ్యంకాదు అనేది ఒకటికి నాలుగు సార్లు చెప్పాము. నర్సింహయ్యగారు ఉన్నారు, వెంకటరెడ్డిగారు ఉన్నారు, కిషన్‌రెడ్డిగారు ఉన్నారు, రాములు గారు ఉన్నారు. స్పీకర్‌గారు అందరి అభిప్రాయలు తెలుసుకున్నారు. అందరిని అడిగి చూశారు. నేను చెప్పాను రూలు 344 క్రింద ఇవ్వడం, ఇందులో కొందరు 344 క్రింద అంగీకరించారు, కొందరు అంగీకరించలే, అల్టిమేట్‌గా వారు ఏ ఫార్మ్‌లో ఇచ్చినా క్వొశ్చన్ ఇచ్చినా, షార్టు నోటీస్ క్వొశ్చన్ ఇచ్చినా, అడ్జర్నమెంటు మోషన్ ఇచ్చినా, కాలింగ్ అటెన్షన్ నోటీసు ఇచ్చినా, అడ్మిట్ చేయడం అనేది స్పీకర్‌గారి పరిధిలో ఉంటుంది. స్పీకర్‌గారు ఈరోజున అజండాలో రూల్ 344 క్రింద వేసి సర్క్యులేషన్ చేశారు. మేము దానికి తయారుగా ఉన్నామని చెబుతున్నాము. రామకృష్ణుడుగారు రూలు 344 క్రింద మేము నోటీసు ఇవ్వలేదు, కనుక మాకు అంగీకారం కాదు, అది వారి, వారి ఇష్టం, మేము కాదనడంలేదు. వారు ఇంకో సమయంలో పెట్టుకుందామని వుంటే వారి కారణాలు వారికి వుండవచ్చు.మేము ఏమి కాదనడంలేదు. మన సభ ముందు ఉన్న అజండా రూలు 344 క్రింద డిస్‌కషన్, ఈ డిస్‌కషన్ గురించి నేను రెండు సార్లు గుర్తు చేశాను. ఇవాళ ప్రశోత్తరాలు అయిపోగానే ఇది మొదలు పెడదామని అన్నాను. ఆ విషయాలు తీసుకోకుండా కాని జరిగిన దానికి కూడా ఎవర్ని తప్పుపట్టడంలేదు. ఇప్పటికైనా మొదలు పెడదామని చెప్పాను, ఒ.కె. అయిపోయింది, ఇప్పుడైనా మొదలు పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు. నిన్న చెప్పిన మాట చెబుతున్నాను. ఇది గవర్నమెంటు స్టేట్‌మెంటు నోట్ ఇచ్చే సమస్య కాదు, ఎందుకని అంటే ఒక సమస్య అయితే మీరు చెప్పండి, ఒక ఇస్యూ మీద మేము మాట్లాడుతాము మిగతావి మాట్లాడం అని అంటే స్పీకర్‌గారు అనుమతి ఇస్తే దానికి మేము నోట్ ఇవ్వడానికి తయారుగా ఉన్నాము. అంతేకాని అనేకమైన సమస్యలు 4,5 గురు మంత్రులకు సంబంధించిన సమస్యలు మాట్లాడేటప్పుడు నోట్ ఇవ్వడం ఎలా సాధ్యం అవుతుంది? అందువల్ల సాధ్యం కాదు, కాకపోయినా గవర్నమెంటు వాలంటరీగా ముందే చెప్పాము. ఇవాళ మీరు అడుగుతూవుంటే చెబుతున్నాము. We are prepared for discussion. మీరు క్లియర్‌గా చేయండి, మీరు చేప్పేవి చెప్పండి, గవర్నమెంటు వైపు నుంచి మంత్రులకు సంబంధించినంతవరకు వాళ్లు జవాబు చెబుతారు. అంతేకాని ఈసమస్యని మీరు ఏదో లేవనెత్తడానికి ప్రయత్నించినట్లు గవర్నమెంటు బ్యాకౌట్ అయిందని ఆ ఇంప్రెషన్ ఇచ్చేదానికి దయచేసి ఎవరు ప్రయత్నం చేయబాకండి . గవర్నమెంటు ముందుకు వస్తుంది. మేము డిమాండ్ చేశాము. శాసన సభ పెట్టబోయేటప్పుడు ముందే చెప్పామ. నేను కూడా రిపీటెడ్‌గా మీరు రూలు 344 క్రింద నోటీసు ఇవ్వండి అయినా కూడా ఏ ఫార్మ్‌లో అడ్మిట్ చేస్తారు అనేది స్పీకర్‌గారి పరిధి నేను కాదు డిసైడ్ చేసేది అని కూడా చెప్పాను. నేను నిన్న చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నాను. వారు ఇంకో రోజు పెట్టుకుందామని అంటే వారి, వారి ఇష్టం కాని మాకు సంబంధించినంతవరకు పోస్టుపోనుమెంటు కాని వాయిదా మాకు అక్కరలేదు. చైర్ రూలింగ్ ఇవ్వండి ఫలానా అంశం మీద డిస్‌కషన్ మొదలు పెడదామని మేము రెడిగా ఉన్నాము. డిమాండ్స్ మీద పెడతారా అంటారా రెడీ లేదా దీని మీద నిన్న అనుకున్నట్లుగానే డిస్‌కషన్‌కు అంగీకరిస్తారా మేము తయారుగా వుంటాము.

మేడం డిప్యూటీ స్పీకర్: ఏదో ఒకటి చెబుతున్నారు వినండి, మళ్లీ కావాలసి వుంటే అడగండి అంటే చెప్పేది చెప్పవద్దు అనా మీ ఉద్దేశ్యం ? మీరు అడిగారు రూలు 344 క్రింద ఇచ్చారని చెబుతున్నారు. మాకు అది వద్దు అంటే డిమాండ్స్‌కు పోదాము. అట్లా ఏదన్నా వుంటే స్పీకర్‌గారిని అడిగి మేము చెబుతాము. ఇప్పుడు మీరు డిస్‌కషన్ మొదలు పెడితే మంచిది లేదా అంటే డిమాండ్సు మీద చర్చకు పోదాము.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫైర్సు మంత్రిగారు చాలా చక్కగా చెబుతున్నారు. మాకు బాగా డిస్కషన్ చేయాలనే ఆత్రుత, తాపత్రయం వుందనే రీతిలో చెబుతున్నారు. నిజంగా ఇవాళ డిస్కషన్ చేయాలని వుండి వుంటే కొశ్చన్ అవర్ చాలా పెందరాడే అయింది. ఈ రోజు మధ్యలో స్టేట్మెంటు తీసుకొనివచ్చి, స్టేటుమెంటుకి దాదాపు గంటన్నరచేసి ఎప్పుడైనా చరిత్రలో ఒంటిగంటకు టీ బ్రేక్ వచ్చిందా?

మేడం డిప్యూటీ స్పీకర్: లేడీ మెంబర్సు టి. బ్రేక్ ఇవ్వండని నాకు చీటీలు రాసి పంపించినారు. మీ ప్రక్కన వున్న లేడీ మెంబుర్సును చీటీ రాసి పంపించారా లేదా అడగండి.

శ్రీ యనమల రామకృష్ణుడు: అద్యక్షా, జనరల్గా క్వొశ్చన్ అవర్ అయిన తరువాత 10.30 లేదా 11 గంటలకు టీ బ్రేక్ వుంటుంది.

మేడం డిప్యూటీ స్పీకర్: టీనే కాదు ఏదైనా త్రాగవచ్చు. నేను లేడీ మెంబర్సు రిక్వెస్టు మీద ఇచ్చాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఏదైనా త్రాగవచ్చు అంటే మళ్లీ ప్రాబ్లమ్ వస్తుంది. గవర్నమెంటుకు ఇది బాగానే అలవాటు అయిపోయింది. ఇవాళ అవినీతి మీద షార్టు డిస్కషన్ అడిగాము అందుచేత డిస్కషన్ రాబోతుందని షార్టుడిస్కషన్ ముందు ఒక స్టేట్ మెంటు పెట్టుకొని దాదాపు గంటన్నర జరిగింది. వారు దీనిని ఎవాయిడ్ చేయడానికి చేస్తున్నారు, ప్రజలందరు చూస్తున్నారు. O.K., let me tell.
మ. 1.20

డిప్యూటీ స్పీకర్: 344 రూల్ క్రింద యనమల రామకృష్ణుడు గారు మాట్లాడండి.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, మేము 344 క్రింద నోటీస్ ఇవ్వలేదు. We want to make it very clear. మేము స్పీకర్ గారి ఛాంబర్లో గాని, బయట గాని మేము చెప్పింది అవినీతి మీద షార్టు డిస్కషన్ తీసుకొండి. పెద్దలు రోశయ్య గారు చెప్పారు. స్పీకర్ గారి ఛాంబర్లో జరిగిన మీటింగ్లో ఏదో అగ్రిమెంట్ అయిందని. Point No.1 is that we are not a party to that agreement. ఎందుచేతనంటే మేము వెళ్లలేదు. మేము చాలా clearగా categoricalగా మేము చెప్పాము, షార్టు డిస్కషన్ కావాలని, కాని, నేను ఇప్పుడు నోముల నర్సింహయ్య గారితో మాట్లాడాను. అక్కడ నోట్ ఎవరికీ అక్కర లేదనే అభిప్రాయం వెళ్లబుచ్చినట్లుగా నాకు అయితే సమాచారం లేదు. కాని మనకు వున్నటువంటి రూల్స్ ప్రకారంగా, ఎందుచేతంటే స్పెసిఫిక్గా మీరు 344 తీసుకున్నప్పుడు కూడా స్పెసిఫిక్గా ఇష్యూస్పై కాగ్ రిపోర్టు వుంది. దాని మీద నోటీస్ ఇవ్వడానికి అభ్యంతరము ఏమిటి? ఎందుకు నోట్ ఇవ్వ లేరు? నోట్ ఇవ్వనప్పుడు, 344 క్రింద ఎట్లా జరుగుతుంది? వాస్తవాలు ఎట్లా బయటకు వస్తాయి? ఈ రోజున ఈ యొక్క డిస్కషన్ టేకప్ చేయవలసిన అవసరం వుంది. డిస్కషన్ చేస్తున్నప్పుడు ముఖ్య మంత్రి గారు వుండవలసిన అవసరం వుంది. ముఖ్య మంత్రి గారి మీద మేము అలిగేషన్స్ పెట్టాలనే ఉద్దేశముతో మేము నోటీస్ కూడా ఇస్తున్నాము. Under rule 281 subject to correction-- ఆ రూల్ కూడా నోటీస్ ఇస్తున్నాము. అందుచేత మేము దీని మీద particularగా మాట్లాడేటప్పుడు, దీనికి సంబంధించి ఎవరికైతే మేము అలిగేషన్స్ పెట్టుతున్నామో, ఆ అలిగేషన్స్కు సంబంధించినటువంటి వ్యక్తి ఇక్కడ వున్నట్లైతే సమాధానం చెప్పుకోవడానికి బాగుంటుంది. అదే

విధంగా ముఖ్య మంత్రి గారికి సంబంధించిన మేజర్ ఇష్యూస్, అందుచేత ముఖ్య మంత్రి గారు వుండాలనేది another point. మేము అలీగేషన్స్ చేస్తామని నోటీస్ కూడా ఇస్తున్నాము. ఈ సభలో ముఖ్య మంత్రి గారు లేరు. స్పీకర్ గారి ఛాంబర్‌లో జరిగిన దానికి మేము బాధ్యులము కాము. అందుచేత 344 క్రింద తప్పకుండా నోట్ ఇవ్వాలి. ఆ నోట్ మీద మేము చదువుకోవాలి. ఆ నోట్ మీద చర్చ జరుగవలసిన అవసరం వుంటుంది. మేము ఎప్పుడు కూడా ఇది షార్టు డిస్కషన్ పెట్టండని, మేము కావాలని కోరాము. మేము వాయిదా తీర్మానము ఇచ్చాం. అదే విధంగా మిగతా పార్టీల వారు కూడా ఇచ్చారు. మేము నిన్ననే కోరాము. తప్పకుండా దీనిని చర్చకి పెట్టండని అన్నాము. వాళ్లు వెనుకకు పోయారు. నోటీస్ అన్నారు. మొత్తానికి 344 తీసుకొని వచ్చారు. మీకు నిజంగా భయము లేకుంటే, ఎందుకు 344 తీసుకొచ్చారు. రెండు రోజులు షార్టు డిస్కషన్ చేద్దాం. షార్టు డిస్కషన్ పెట్టండి. 344 ఎందుకు? మీరు నోట్ ఇవ్వలేనప్పుడు షార్టు డిస్కషన్ పెట్టండి, మాట్లాడుదాము.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): మేడమ్ డిప్యూటీ స్పీకర్, ముఖ్య మంత్రి గారు 20 నిమిషాలు మాత్రమే స్టేట్‌మెంట్ చేశారు. 52 నిమిషాలు వీరు క్లారిఫికేషన్ అడిగారు. స్టేట్‌మెంట్‌కు క్లారిఫికేషన్ ఇవ్వాలసిన అవసరం లేదు. కాని, వారు అడిగారు. కాబట్టి మీరు పర్మిట్ చేశారు. గనుక అట్ల జరిగింది. స్పీకర్ గారి దగ్గర స్పష్టంగా ఆర్థిక మంత్రి గారు, లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టర్స్ స్పష్టంగా wide range of topics చెబుతున్నారు. దాని పైన నోట్ ఇవ్వడానికి కుదరదు. షార్టు డిస్కషన్‌కు మేము ఒప్పుకోవడం లేదు. వారు పార్టీ తరుపున 344 క్రింద ఇస్తే, అన్ని పార్టీలు కూడా వారికి సంబంధించిన నోటీస్ ఇచ్చిన తర్వాత తీసుకుంటామని స్పష్టంగా చెప్పారు. స్పీకర్ గారి ముందర అందరూ కూడా వున్నారు. ప్రభుత్వం ఏమి చెప్పాలో స్పష్టంగా చెప్పింది. అది విన్న తర్వాతనే వారు వెళ్లారు. అక్కడ ఏవరూ కూడా నోట్ కావాలని కాని, నోట్ వద్దని కాని వారు డిస్కషన్ పెట్టలేదు. విని పోయారు కాబట్టి, accept చేశారని, మేము అనుకున్నాము. వారు ఇచ్చిన 344 వేరే, మేము ఇచ్చిన 344 వేరే అన్ని క్లబ్ చేశారు. అన్నింటికి నోట్ ఇవ్వాలంటే, నాకు తెలియదు నోట్ ఇవ్వగలుగుతారనేది, నేను స్పష్టంగా ఈ అంశంపైనే డిస్కషన్ టేక్ ఆప్ చేయాలి. ఇప్పుడు ఈ సబ్జెక్టుపైన మేము వెనుకకు పోవడం లేదు. కాని, వారే వెనుకకుపోతున్నారు. Irregularitiesగాని, procedure గురించి గాని, లేక corruption గురించి గాని ప్రభుత్వంలో ఎటువంటి అవకతవకలు చేయలేదనే నమ్ముతున్నాము. కాబట్టే షార్టు డిస్కషన్ అవసరం లేదు. 344 తీసుకోమని స్పష్టంగా కోరడం జరిగింది.

శ్రీ కె. రోశయ్య: మేడమ్ డిప్యూటీ స్పీకర్, గౌరవ సభ్యుడు రామకృష్ణుడు గారు ఒక మాట అన్నారు. మేము ముఖ్య మంత్రి గారి మీద అలీగేషన్ పెట్టాలని, మేము నోటీస్ కూడా ఇచ్చాము. వారు లేనందు వలన ఇప్పుడు మేము డిస్కషన్ చేయలేమన్నారు. దానికి పేచీయే లేదు. ముఖ్య మంత్రి గారు వున్నప్పుడే డిస్కషన్ చేస్తామంటే దానికి పేచేయే లేదు. కాని, ఇందాక నుంచి ఆర్గ్యుమెంట్ ఏమి చేస్తున్నారంటే, మేము షార్టు నోటీసు ఇచ్చాము. నోట్ లేకుండా, ఎట్లా కుదురుతుంది? నోట్ వుండి తీరాలి. 'We were not a party yesterday' మేము ఏమి మాట్లాడ లేమంటే, నేను ఏమి మాట్లాడలేను. నేను ఒకన్ని కాదు. స్పీకర్ గారి నిర్ణయం పైననే అని నేను నిన్ననే చెప్పాను. నేను ఒక షార్టు నోటీసు క్వొశ్చన్ ఇచ్చాను. స్పీకర్ గారు అనుమతి ఇస్తే ఎడ్మిట్ చేస్తారు. లేకపోతే, షార్టు క్వొశ్చన్‌గా మార్చ వచ్చు. అన్‌స్టార్డ్ క్వొశ్చన్‌గా మార్చ వచ్చు. స్పీకర్ రూలును నీవు ఎందుకు మార్చావని అడగడానికి హక్కు లేదు. అది కాకుండా అనేక మంది దీనిలో వున్నారు. మొత్తం దాదాపుగా 20 మంది పైచీలుకు వున్నారు. ఇష్యూ చూడండమ్మా, "Corruption in sale of lands"

రామకృష్ణుడు గారు మీరు కాగ్ ఒకటే ఇచ్చామ న్నారే, ఇంకా ఏమి ఇవ్వలేదు కదా, అందువల్ల నోట్ ఇవ్వవచ్చువనని అన్నారు. అచ్చన్నాయుడు గారు ఒకసారి దీనిని చదువండీ. "Corruption in sale of lands, leasing out land to private Companies, comments and observations in C.A.G. Report on the execution of irrigation projects in the State." ఇది కూడా అసలు ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏ సంవత్సరమని కూడా లేదు. కాగ్ రిపోర్టు గురించి కామెంట్ కూడా లేదు. ఇంత అస్పష్టంగా వుంటే, దీని మీద నోట్ ఇవ్వాలని రామకృష్ణుడు గారు అడగడం సబబు కాదు. నిన్న మేము చెప్పాము. ఇన్ని ఇస్యూస్ మీద number of issues club చేసినప్పుడు నోట్ ఇవ్వడం సాధ్యం కాదు. మీరు డస్కషన్ చేసే సందర్భంలో మీరు నోట్ చేసుకొని, ఎవరి మీద, ఏ డిపార్టుమెంట్ మీద చార్జ్‌స్ వస్తాయో ఆ డిపార్టుమెంట్ మినిస్టర్ గారు సమాధానం చెబుతారు. అంతేగాని, నోట్ ఇవ్వడం కుదరదు. ముఖ్య మంత్రి గారు వున్నప్పుడే డిస్కషన్ చేస్తామంటే, మాకు ఏమి అభ్యంతరము లేదు. మా వరకు మేము ఈ రోజు ఉదయమే మొదలు పెట్టాలని అనుకున్నాము. స్టేట్‌మెంట్ చేస్తే, 5 నిమిషాలు క్లారిఫికేషన్ వస్తుందని అనుకున్నాం. దానిని జనరల్ డిమాండ్‌గా మార్చి ఉపన్యాసాలు ఎవరు చేశారు, చెప్పండి. మీరు అందరము కూడా మాట్లాడుతే, నేను కూడా జవాబు చెప్పాల్సి వచ్చింది. lengthyగా మాట్లాడితే, lengthyగా జవాబు చెప్పాల్సి వచ్చింది. అందువల్ల సమయం లేటు కావడానికి మేము కారణమని రామకృష్ణుడు గారు అంటే, ఏ మాత్రం న్యాయం కాదు. సబబు కాదు. ప్రజలు చూస్తున్నారు. దయచేసి గుర్తుపెట్టుకొండి, మేము ఇచ్చిన 344 క్రింద, మా వారు ఇచ్చింది చెబుతున్నాను. 'Regarding rampant corruption and various irregularities committed in the allotment of prime land to IMG Bharat, in payment of compensation to land acquired for Eleru project, excess payment made by the A.P. Beverages Corporation Limited for the IMFL supply and other corrupt activities." దీని మీద ఏమి నోట్ ఇవ్వమంటారు? ఇవన్నియూ కూడా క్లబ్ చేస్తే, ఏమిటి మీద నోట్ ఇవ్వమంటారు? అందువల్లే wide ranging scope వున్నటువంటి ఇస్యూ. ఇది నాకు తెలిసినంత వరకు శాసన సభలో ఇలాగు జనరల్‌గా, అస్పష్టంగా అవినీతి మీద డిస్కషన్ చేయడానికి ఎవరూ కూడా అంగీకరించ లేదు. అందువల్ల మేము అంగీకరించాము. ఇప్పుడు కూడా మీరు ముఖ్య మంత్రి గారు వున్నప్పుడు మాట్లాడుతామంటే, మాకు ఏమి అభ్యంతరము లేదు. మిగిలిన 5 నిమిషాలలో, 10 నిమిషాలలో ఇంకా ఏదైనా ఎజెండా టేక్ ఆప్ చేయండి. ముఖ్య మంత్రి గారు వచ్చిన తర్వాతనే మాట్లాడండి. మాకు ఏమి అభ్యంతరము లేదు.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు చెప్పినట్లు, నేను స్పెసిఫిక్‌గా వాయిదా తీర్మానం ఇచ్చాను. 2007వ సంవత్సరం మార్చి నెలలో ఇచ్చినటువంటి కాగ్ రిపోర్టులో ప్రాజెక్టులకు సంబంధించి అవకతవకలు కోట్లాదిగా ఎక్సెస్ చెల్లింపు, ఇతర అంశాలు వున్నాయి. ఈ అవకతవకలే అవినీతిగా మారింది. ఇది స్పెసిఫిక్‌గా మీరు ఇవ్వండీ. దీనికి in addition to that మీరు ల్యాండ్స్ గాని, మైన్స్ గాని ఇవి అన్ని దానికి చేర్చండీ. షార్టు డిస్కషన్ కాదు. 344 అన్నారు. కరెక్టే, 344 అన్నప్పుడు నేను స్పీకర్ గారిని, అక్కడే కోరాను. సార్, మీరు ఒక పార్టీ వారికే ఇస్తారు కదా అని అన్నాను. అన్ని పార్టీలకు ఇస్తామని, రూల్స్ అక్కడ చేప్పేదని వారే కిరణ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. నేను అనేది ఈ రోజే డిమాండ్స్ కంప్లీట్ చేయాలి. ఈ రోజు సభ సజావుగా జరిగింది. సజావుగా జరిగిన తర్వాత ఒక మంచి స్టేట్‌మెంట్ పెట్టారు. మేము సమర్థించినాము. మేడమ్ ఇక్కడ ఎవరికీ చె విలో పువ్వులు లేవు. శాసన సభలో వేల్ఫేర్ డిమాండ్ మొట్ట మొదట జరిగింది. మీరు ఇప్పుడు ఇచ్చింది. వేల్ఫేర్‌కు సంబంధించిన డిమాండే, మేము ఎంత అడిగిన కాని, మీరు దానికి సంబంధించి ఒక మాట కూడ చెప్పడం లేదు. ఎన్నో ఎత్తుగడల ప్రకారంగా మీరు శాసన సభను నడుపుతున్నారు. మేము ఇంత మంది సభ్యులము వేల్ఫేర్ గురించి డిస్కషన్ చేస్తే, ఈ రోజు గౌరెల

పెంపకందార్లు, నేత కార్మికులు అల్లాడుతున్నారని చెబుతే, అది వదలి వేసి, ఈ రకమైన స్టేట్‌మెంట్ అంటే మేము వద్దు అని అన్నామా? నిన్న మేము ఎందుకు వాకౌట్ చేశాము?

మ.1.30

మేము నిన్న మూడు గంటల వరకు సభను జరిపించమని కోరాం. ముఖ్యమంత్రిగారిని పూర్తి విషయాలు చెప్పమన్నాం. మంత్రిగారు ఈ రోజు స్టేట్‌మెంట్ చేయదలచినప్పుడు, మాకు కనీసం నిన్న అయినా సమాచారం తెలపాలి. ఈ ప్రభుత్వం రూల్స్‌కు విరుద్ధంగా, సభలో సభానాయకునితో స్టేట్‌మెంట్ ఇప్పించారు. ఐఎమ్‌జీ భరత్ భూములకు సంబంధించి నాలుగు సంవత్సరాల నుండి మీరు గోళ్లు గిల్లుకుంటున్నారా? మీ ప్రభుత్వం ఏమి చేస్తోంది? వెంటబడి ఎందుకు వారిని ప్రాసిక్యూట్ చేయలేదు? మీరు తోడుదొంగలుగా ఉండటానికి వీలు లేదు. ప్రభుత్వంలో ఉన్న అవకతవకలన్నీ ఖచ్చితంగా బయటకు తీసుకురావాలి. కనీసం ఒక్క అంశం మీద అయినా స్టేట్‌మెంట్ ఇచ్చి, మిగతా అంశాల మీద జనరల్‌గా సమాధానం చెప్పండి. కానీ, మీరు సమాధానం చెప్పకుండా దాటవేస్తు న్నారు. సీపీ ఐ (ఎమ్) పార్టీ తరపున మా నిరసన వ్యక్తపరుస్తున్నాం.

శ్రీ కొణిజేటి రోశయ్య: నోముల నర్సింహయ్య గారూ, గవర్నమెంట్ తరపున ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ చేయాలనుకున్నప్పుడు స్పీకర్ గారి పర్మిషన్ తీసుకొని స్టేట్‌మెంట్ చేయడం అనుచితమా? రూల్స్‌కి విరుద్ధమా? మీరు దీనిని రూల్స్‌కి విరుద్ధమంటారా?

శ్రీ కె.అచ్చన్నాయుడు: ఈ రోజే స్టేట్‌మెంట్ ఎందుకు ఇవ్వాలి?

శ్రీ కొణిజేటి రోశయ్య: అచ్చన్నాయుడూ, నీ కన్వీనియన్స్ తెలుసుకోవలసిన అవసరం మాకు లేదు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: రామకృష్ణుడు గారూ, సభలో మీ పార్టీ సభ్యులు ఇలా ప్రవర్తించడం బాగుందా? మీకు మాట్లాడడానికి అవకాశం కావాలంటే అడగండి. ఒక సీరియస్ అంశం మీద చర్చ జరుగుతున్నప్పుడు ఇటువంటి కామెంట్స్ ఎందుకు చేస్తున్నారు? మీరు ఎన్ని సార్లు అడిగినా మాట్లాడడానికి అవకాశం ఇస్తున్నాం కదా.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలూ ప్రజలను, పరిపాలననూ ఎగతాళిగా తీసుకున్నారు కాబట్టే వారిని ప్రజలు అక్కడ కూర్చోపెట్టారు. అక్కడ కూర్చోపెట్టినా బుద్ధి రాకుండా, ఒక పెద్దమనిషి ఇలా మాట్లాడటం పద్ధతేనా? నాగం జనార్దన రెడ్డిగారూ, అచ్చన్నాయుడుగారూ కావాలని ఈ రకంగా మాట్లాడటం పద్ధతేనా? రామకృష్ణుడు గారు స్పీకర్‌గా చేశారు కదా, తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడిన తీరు మంచిదో, కాదో వారిని చెప్పమనండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి, కన్నా లక్ష్మీనారాయణ గారిని ఉద్దేశించి, మీరు ఏమి మాట్లాడుతున్నారు? ఆ విధంగా మాట్లాడడానికి మీకు బుద్ధి ఉందా అని అరవ సాగారు. తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కొణిజేటి రోశయ్యః  అధక్షా, సభలో ఎవరు మాట్లాడినా కొన్ని పరిధులలో మాట్లాడాలి. పరిధి తప్పినప్పుడు ఎక్కడ మాట్లాడినా ఒకటే. కేశవ్ గారూ, మీరు చదువుకున్న వ్యక్తి. మీకు అన్నింటి గురించి తెలుసు. అచ్చన్నాయుడు గారు స్టేట్‌మెంట్ ఇప్పుడెందుకు పెట్టారని అడిగారు. అంటే, స్టేట్‌మెంట్ వారిని అడిగి పెడతామా? చట్టసభలలోని ప్రొసీజర్లలలో ఈ పద్ధతి ఉందా? ప్రభుత్వానికి **ఇన్‌హెరెంట్** అధికారం ఉంది. నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ వారు నాలుగు సంవత్సరాల నుండి అడిగినా స్టేట్‌మెంట్ ఇవ్వలేదని కామెంట్ చేశారు. వారు మాట్లాడిన దానికి నేను కామెంట్ చేయదలచుకోలేదు. మేము స్టేట్‌మెంట్ ఇవ్వలేమని నిన్న స్పష్టంగా చెప్పాం. ముఖ్యమంత్రి గారు ఉన్నప్పుడే మీరు చర్చించాలనుకుంటే, అపోజిషన్ పార్టీలు అన్నీ కలిసి చర్చకు ఒక అంశం వ్రాసి ఇస్తే మేము నోట్ ఇస్తాము. అలా కాకుండా పది మంది, పది అంశాలను మొదలు పెడితే అది పద్ధతి కాదు. అందుకు మీరు సిద్ధంగా ఉన్నారా? నేను మిమ్మల్నందరినీ కట్టడి చేయడం లేదు. అవినీతి ఆరోపణలు, ఒక మహాసముద్రం లాంటివి. అవినీతి ఆరోపణలు విస్తృతంగా ఉన్నాయి కాబట్టి మీరు చర్చించండి. సంబంధిత మంత్రులు సమాధానం చెపుతారు.

ప్రభుత్వం తరపునుండి మేము సమాధానం చెప్పడానికి జంకుతున్నామనే ప్రచారం మాత్రం మీరు చేయకండి . ఇప్పటికైనా మీరందరూ కలిసి ఒక అంశం మీద చర్చిస్తామంటే మేము సిద్ధంగా ఉన్నాం. మీరు మాట్లాడటానికి అవకాశం ఉండాలనుకుంటే మర్యాదపూర్వకంగా మీరు మాట్లాడితే మేము సమాధానం చెపుతాం. అచ్చన్నాయుడు గారూ, మీరు మాట్లాడకుండా ఉండే సభ సవ్యంగా జరుగుతుంది. దేవేందర్ గౌడ్ గారూ, మీరు బాధ్యత కలిగిన సభ్యులు. ప్రతిపక్షనాయకులు లేరు కాబట్టి, వారి తరపున ఉపనాయకులుగా మీరు ఉన్నారు కాబట్టి మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తు న్నాను. ఒకే అంశం మీద మీరు చర్చిస్తామనుకుంటే, ఆ అంశాన్ని మీరు వ్రాసి ఇవ్వండి. దాని మీద నోట్ ఇచ్చే బాధ్యత మాది. మనం ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చి చర్చించుకుందాం. ఒకే అంశం మీద చర్చించడానికి, సమాధానం చెప్పడానికి మేము తయారుగా ఉన్నాం. ప్రభుత్వ నిజాయితీని సభ ద్వారా ప్రజలకు తెలియజేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం.

మ.1.40

శ్రీ చాడా వెంకట రెడ్డి : మేడమ్ డిప్యూటీ స్పీకర్‌గారూ, నిన్న గౌ.స్పీకర్‌గారి సమక్షంలో ఫ్లోర్ లీడర్స్ అందరూ కూడా సమావేశమయ్యాము. అక్కడ చర్చ జరిగింది. సమస్య ఏమిటంటే, కరప్షన్‌కు సంబంధించిన ఛార్జెస్ మీద ప్రధానంగా ఒక్కొక్కరం ఒక్కొక్క పద్ధతిలో అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాము. దాంతో స్పీకర్‌గారు మమ్మల్ని పిలిచారు. ఆ సందర్భంగా చెప్పాము--సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీలకు సంబంధించి సేల్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్స్ మీద, మైనింగ్ మీద, నీటిపారుదల శాఖకు సంబంధించి ప్రాజక్టుల నిర్మాణంలో తప్పులు ఎత్తి చూపుతూ కాగ్ ఇచ్చిన నివేదిక మీద మేము అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాము. ఆ సందర్భంగా స్పీకర్‌గారు చెప్పారు 344 కింద వస్తే అందరూ మాట్లడటానికి అవకాశం కల్పిస్తానని. అదొక భాగము. తరువాత స్టేట్‌మెంట్ గురించి కూడా చర్చ జరిగింది. నోటు ఇవ్వలేమని గవర్నమెంట్ చెప్పిన మాట వాస్తవం. అయితే మేమేమన్నామంటే, ప్రధానంగా ఈ అంశాలపైన మా అభిప్రాయాలు కూడా వ్యక్తం చేయాలని, ఏయే డిపార్టుమెంట్లో ఏమేమి జరుగుతున్నదో చెప్పుతామని చెప్పాము. షార్ట్ డిస్కషన్ కావాలని తెలుగుదేశం పార్టీ పట్టుబట్టిన మాట వాస్తవం. మేము చెప్పిందేమిటంటే, 344 లో మేము ఏవయితే అంశాలు లేవనెత్తామో, వాటిపైన చర్చ జరగాలి. ఈరోజే ఈ చర్చ ముగించాలని కూడా అనుకున్నాము. అయితే ఈవేళ ఇంత సమయం పోయిందంటే, దానికి ఎవరు బాధ్యులంటే, మేము కాదంటే మేము కాదనుకుంటున్నారు.

అందరూ బాధ్యులమే. దీనివల్ల ఏమయిపోతున్నదంటే, ప్రజా సమస్యలు సభలో చర్చించబడకుండానే సభా సమయం అంతా వృధా అయిపోతున్నది. ఇప్పుడే లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు ఏమి చెపుతున్నారు --ఈ సబ్జక్టు నుండి డీవియేట్ కాకుండా చర్చ జరుగుతుందా అని. సబ్జెక్టు నుండి డీవియేట్ కాకుండా ఎప్పుడైనా సభ జరిగిందా అధ్యక్షా? అది ఎప్పుడూ జరిగేదే. కాబట్టి నేను మీ ద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, మనం స్పీకర్‌గారి సమక్షంలో ఏమనుకున్నామో, ఆ అంశాలపైన తప్పనిసరిగా చర్చకు అనుమతించండి. అదే సందర్భంగా ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉండవలసిన అవసరం ఉంది. ఇప్పుడు కూడా స్పెసిఫిక్‌గా చెపుతున్నాము. ప్రాజక్టులకు సంబంధించి కాగ్ ఇచ్చిన రిపోర్టు గురించి, తర్వాత మైన్స్ లీజు గురించి, భూ విక్రయాల గురించి -ఈ మూడింటిపైన తప్పనిసరిగా చర్చ జరిగితే, ప్రభుత్వం కూడా తన పారదర్శకతను, నిజాయితీని నిరూపించుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ రకమైన చర్చ చేపట్టాలని, ఇక సభా సమయం వృధా కాకుండా చేయడం మంచిదని తెలియచేస్తున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రామకృష్ణుడుగారూ మాట్లాడండి..

శ్రీ పి. కేశవ్ : మేడమ్ నాకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీరు మాట్లాడుతారా? అయితే రామకృష్ణుడుగారు కూర్చోండి. వారు మాట్లాడుతారంట. ఇక మీకు ఇవ్వను.

శ్రీ పి. కేశవ్ :అట్లా కాదమ్మా!

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అయితే ఇద్దరిలో ఎవరో తేల్చుకోండి.

(ఈ దశలో శ్రీ వై. రామకృష్ణుడు కూడా మాట్లాడేందుకు లేచి నిలబడి ఉన్నారు)

సరే, కేశవ్‌గారు కూర్చోండి. రామకృష్ణుడుగారు మాట్లాడండి.

శ్రీ పి. కేశవ్ : మంత్రిగారు మా పార్టీ వాళ్లను తిడితే కూర్చోవాలా మేడమ్? బుద్ధి లేదని అన్నారు. ఎవరికి లేదో తెలియాలి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రామకృష్ణుడుగారూ మీరు మాట్లాడుతారా, లేకపోతే కేశవ్‌గారు మాట్లాడుతారా? లేకపోతే అడ్జర్న్ చేయమంటారా?

శ్రీ పి. కేశవ్ : రామకృష్ణుడుగారు మాట్లాడుతారు, నేను కూడా మాట్లాడుతాను మేడమ్.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అయితే రామకృష్ణుడుగారు మాట్లాడండి.

(శ్రీ పి. కేశవ్ నుండి అంతరాయం)

మీరు ఎవర్ని అంటున్నారు? మీరు మాట్లాడాలంటే, నేను పర్మిషన్ ఇవ్వాలి కదా ! నేను ఇవ్వలేదు కదా ! రామకృష్ణుడుగారికి ఇచ్చాను. రామకృష్ణుడుగారూ మీరు మాట్లాడండి సబ్జెక్టు మీద.

శ్రీ వై. రామకృష్ణుడు : మేడమ్ డిప్యూటీ స్పీకర్, నిన్న స్పీకర్‌గారి ఛాంబర్‌లో ఏమి జరిగిందో మిగతా ఫ్లోర్ లీడర్స్ కూడా చెప్పారు. నోట్ అనేది కంపల్సరీ అని సిపిఐ, సిపిఐ(ఎం) ఇద్దరూ కూడా స్ట్రెస్ చేశారు. ...

శ్రీ కె. రోశయ్య : వెంకటరెడ్డిగారూ మీ పక్కనే ఉన్నారు. నోటు ఇవ్వలేమని అంటే వారు ఏమన్నారు? వారు ఒప్పుకున్నారా లేదా? మీ పక్కన కూర్చోబెట్టుకుని సిపిఐ కూడా ఒప్పుకోలేదంటున్నారు. ఇదెక్కడి న్యాయమండీ? ఎట్లాగండీ ఇది? వారు అనని మాటను వారి నోట్లో పెట్టడం రామకృష్ణుడుగారూ ఇది ధర్మం కాదండీ! మీలాంటి న్యాయవాదికి, మీలాంటి అనుభవజ్ఞులకు ధర్మం కాదండీ! పక్కన కూర్చొన్న అతన్ని, అతను అనని మాటను వారు అన్నట్లుగా చెప్పడం ధర్మం కాదు. ఇక నర్సింహయ్యగారైతే కాసేపు అట్లా అన్నాడు, కాసేపు ఇట్లా అన్నాడు. ఆయనది ఏది తేలకుండా వెళ్లింది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రామకృష్ణుడుగారూ....

శ్రీ వై. రామకృష్ణుడు : మేడమ్ స్పీకర్, రోశయ్యగారు టేబుల్ మీద ఉన్న కండువాను ఇలా తన భుజం మీద వేస్తే, వాయిదా వేసి వెళ్లిపోతున్నట్లు అర్థమవుతుంది. ఇది చాలా డేంజర్ అధ్యక్షా. ఇప్పుడు వరకు వాదించారు మేము డిస్కషన్‌కు రెడీ అన్నారు. అటువంటప్పుడు కండువాను భుజం మీద వేయడం ఎందుకు అధ్యక్షా? ఇక్కడ మాట్లాడుదాం. మేము చాలా క్లియర్‌గా చెప్పాం అధ్యక్షా. స్పీకర్‌గారి ఛాంబర్‌లో జరిగింది ......మేము నోట్ ఇవ్వాలని చెప్పాం, నోముల నర్సింహయ్యగారు చెప్పారు. ఇంకా ఎవరు చెప్పారో అది డిఫరెంట్ ఇష్యూ. మేము కూడా చెప్పాం నోట్ ఇవ్వాలని. కాకపోతే, షార్ట్ డిస్కషన్ కింద కంప్లల్సరీగా ఇవ్వాలని చెప్పాము. స్పీకర్‌గారు కూడా మాకు మెసేజ్ పంపించింది -- షార్ట్ డిస్కషన్ కింద అలౌ చేస్తాను, మీరు పంపించండి అంటే మేము పంపించాము. అప్పటి వరకు మేము పంపించలేదు. I want to make it very clear. అంచేత ఆ అగ్రిమెంట్‌లో మేము పార్టీ కాదన్నాము. రెండవది వచ్చేటప్పటికి, సి. ఎం.గారు లేకపోతే మీరు డిస్కస్ చేయరు, మీకు వద్దంటే మీరు వెళ్లిపోండి అనే రీతిలో మాట్లాడారంటే, మేము ఈ ఇష్యూలో సి.ఎం.గారు ఉండాలన్నదే మా ఆలోచన. అంతేగాని, సి.ఎం.గారు లేకపోతే మేము డిస్కస్ చేయమని కాదు. ఎందుకంటే, the entire issue is related to the Chief Minister and the Government. The Government head is the Chief Minister. అంచేత గవర్నమెంట్ హెడ్ అయిన సి.ఎం.గారు ఉండాలి. సి.ఎం.గారు ఉన్నప్పుడు డిస్కషన్ జరిగితే సహజంగా ఉంటుంది. అదే విధంగా మేము నోటీసు ఇస్తున్నాము సి. ఎం. మీద అలిగేషన్స్ చేస్తామని. కాబట్టి ఎవరికైతే నోటీసు ఇచ్చామో, వారే సమాధానం చెప్పాలన్న రీతిలో చెప్పాం అధ్యక్షా. అదీ కాకుండా, గవర్నమెంట్ తనకు అనుకూలమైన పద్ధతిని అవలంభిస్తోంది. మొన్న స్టేట్‌మెంట్ ఇచ్చిన రోజున మాకెవరికీ క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వలేదు. అర్ధాంతరంగా సభ వాయిదా వేసుకుని వెళ్లిపోయారు. కాని ఈ రోజు మాత్రం ఈ యొక్క ఇష్యూ వస్తుందనేసరికి, అది రాకుండా డిలే చేయడానికి ఎవరు కారకులు అనేది అందరికీ స్పష్టంగా తెలుస్తునే ఉంది. అందుకనే ఈరోజు కన్వినియంట్‌గా స్టేట్‌మెంట్ తీసుకుని వచ్చారు. స్టేట్‌మెంట్ తీసుకుని రావడం తప్పు కాదు. You have got every right to bring the Statement before the House. ఆ విధంగా మీకు కన్వియంట్ అనుకున్నప్పుడు మాకు

క్లారిఫికేషన్స్ ఇస్తున్నారు. మీకు కన్వియంట్ లేకపోతే క్లారిఫికేషన్స్ ఇవ్వకుండా సభను వాయిదా వేసుకుని వెళ్లిపోతున్నారు. ఈ విధంగా తతంగం జరుగుతున్న దాని గురించి చెప్పవలసిన అవసరం ఉంది.

అదే విధంగా రోశయ్యగారు మాట్లాడుతూ సింగిల్ ఇష్యూ మీద రావాలన్నారు. దీంట్లో ఏమున్నాయి అధ్యక్షా? మూడు ఇష్యూస్ ఉన్నాయి. గవర్నమెంట్ ల్యాండ్ అంటే గవర్నమెంట్ ల్యాండ్ ఒక్కటే ఉంటుంది. కాబట్టి ఎవరెవరికి గవర్నమెంట్ ల్యాండ్స్ ఇచ్చారు అనే దాని మీద ఒక లిస్టు కావాలి. అదే విధంగా మిగతా ఇష్యూలకు సంబంధించి లిస్టులు ఇవ్వవలసిన అవసరం ఉంది. కాబట్టి నోట్ లేకుండా ఎట్లా డిస్కస్ చేస్తాము? ఒకవేళ రోశయ్యగారు సింగిల్ ఇష్యూ అని అంటే, మేము మా సింగిల్ ఇష్యూ ఒక్కటే చెపుతున్నాము అధ్యక్షా. ఈ ప్రభుత్వం యొక్క అవినీతి గురించి చర్చించాలన్నదే మా సింగిల్ ఇష్యూ. ఆ సింగిల్ ఇష్యూకి మీరు రెడీ అయితే, మీరు డిస్కస్ చేయడానికి ఒప్పుకోండి. అయితే డిస్కస్ చేసేటప్పుడు ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉండాలి. ఇంత ప్రధానమైన ఇష్యూ డిస్కషన్‌కు వచ్చేటప్పుడు ఎందుకు బయటకు వెళ్లిపోవాలి అధ్యక్షా? వేరే పనులు ఉంటే ఉండొచ్చు. ఎందుకంటే, ముఖ్యమంత్రిగారు చెప్పవలసింది ఇంకొకరు చెప్పడానికి ఇక్కడ వీల్లేదు కరప్షన్ ఇష్యూలో. నోటీసు ఇస్తున్నాము. కాబట్టి మా నోటీసుకు ముఖ్యమంత్రిగారే సమాధానం చెప్పాలి తప్ప, వారికి బదులు రోశయ్యగారు చెప్పడానికి వీల్లేదు. ఎంచేతంటే, రోశయ్యగారికి మేము నోటీసు ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారికే మేం నోటీసు ఇచ్చాం కాబట్టి వారి నుండే సమాధానం రావాలి తప్ప, రోశయ్యగారో, కిరణ్‌కుమార్ రెడ్డిగారో చెప్పడానికి నిబంధనలు ఒప్పుకోవు. ఈ ఇష్యూ ఈరోజు డిస్కషన్‌కు వస్తుందని తెలిసి ఉండీ నోట్ ఇవ్వలేదు. నోట్ ఇవ్వకుండా ఏ విధంగా డిస్కషన్ జరుగుతుంది? రెండవది, ముఖ్యమంత్రి సభలో లేరు. మూడవది, మేము షార్ట్ డిస్కషన్ కావాలన్నాము. అవేవి fulfill చేయకుండా, మేమేదో చేస్తామనే పద్ధతిలో రోశయ్యగారు చెపుతున్నారు. నేనేమి మాట్లాడకుండా, ముందే రోశయ్యగారు అంటున్నారు--మీకు ఇష్టం లేదేమో, మేము వెనక్కి వెళ్లిపోతున్నామనే అనుమానం మీకు ఉందా అని అంటే, మీకు అనుమానం ఉందేమో నాకేమి తెలుసు అధ్యక్షా. మీకు వెళ్లిపోవాలనే ఆలోచన ఉందేమో. అది కాదు. రూల్స్ ప్రకారం కంప్లల్సరీగా నోట్ ఇచ్చి తీరాలి. మీరు ఇవ్వనంటున్నారు. లోపల ఇవ్వమన్నారు, ఇప్పుడూ ఇవ్వమంటున్నారు. That's not correct. మీరు నోట్ ఇవ్వండి. ఒకవేళ సింగిల్ ఇష్యూ అంటే, Corruption in the Government అనే దాని మీద నోట్ ఇవ్వండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : నోటు ఇస్తామని స్పీకర్‌గారి దగ్గర ఒప్పుకోలేదు, మీ ఆలోచనలన్నీ స్పీకర్‌గారు తీసుకుని 344 కింద అంగీకరించి అజెండా ఇచ్చారు. అది స్పీకర్‌గారి డెసిషన్. అందువల్ల నోట్ ఇవ్వండని మీరు అంటే, మంత్రిగారు మార్గాలు చెప్పారు. ఆ మార్గాలు ప్రకారం మీరు మళ్లీ మీ అభిప్రాయాలు గాని, నోటు గాని ఇవ్వండి. వారు ఇస్తారు. The House is adjourned to meet on 26.03.2008 at 8.30 A.M.

(The House then adjourned at 1:50 PM to meet again at 8.30 A.M. on Wednesday the 26th March, 2008.)